
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-9-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 224 పేజీలు : 10+4 వెల : 6.50



అయ్యప్ప దీక్ష తీసుకున్న కేరళ చర్చి ఫాదర్ 5లో

బిర్యానీ కోసం వెళ్తే కొట్టిచంపేశారు.. 6లో




సోమవారం న్యూఢిల్లీలో ఒప్పంద పత్రాలు మార్చుకొంటున్న సౌదీ యువరాజు, ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్, ప్రధాని మోడీ

2లో

## భారత్, సౌదీ మధ్య వ్యూహాత్మక బంధం

ప్రధాని మోడీతో సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ భేటీ

జి-20 సక్సెస్‌తో గొప్ప భవిష్యత్తులోకి: సల్మాన్



# మళ్లీ నీటి 'కొట్లాట'లు!

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రగులుతున్న జగడాలు

కోటామించి ఎపి నీరు తాగేస్తోందని తెలంగాణ ఫిర్యాదు

ఎండిపోతున్న కృష్ణా పరీవాహక ప్రాజెక్టులు

శ్రీశైలంలో 90 టిఎంసిలకు పడిపోయిన నీటిమట్టం

డెడ్‌స్టోరేజిలో నాగార్జున సాగర్ రిజర్వాయర్

గోదావరిబేసిన్‌లో గైక్వాడ్ ప్రాజెక్టు సగం ఖాళీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త :** శ్రీశైలం నాగార్జున సాగర్‌లో నీటి కొరత తెలుగురాష్ట్రాల మధ్య కొట్లాటకు దారి తీస్తున్నది. ఆంధ్రప్రదేశ్ నీళ్లు అధికంగా వాడుకోకుండా నిలిపివేయాలని కృష్ణా నది యాజమాన్య బోర్డుకు తెలంగాణ లేఖ రాసింది. ఈ యేడాది కోటాకంటే అదనంగా 15.6 టిఎంసిల నీరు ఉపయోగించుకున్నదని తెలంగాణ ఆరోపిస్తున్నది. కృష్ణా నది కర్నాటకలో జలకల సంతరించుకొంది తెలుగు నేలపై నీరు ప్రవహించక కృష్ణాపరివాహక పరిధిలోని శ్రీశైలం,నాగార్జున సాగర్ ఎండిపోతున్నది. మరోవైపు గోదావరి నదికి తెలుగునేలపై జలకళ సంతరించుకుంటే ఎగువన మహారాష్ట్రాలో నీరు లేక గైక్వార్డ్ ప్రాజెక్టుతో సహా పలు ప్రాజెక్టులు సగానికిపైగా ఖాళీగా వున్న విచిత్ర పరిస్థితి నెలకొంది.తెలంగాణ ఎస్సారెస్పీ నుంచి గోదావరి డెల్టావరకు 1983.96 టిఎంసి వరద నీరు ఈ ఏడాది వదిలి వేయబడింది. కర్నాటక లోని లాల్ బహదూర్ శాస్త్రీ డ్యామ్ (ఆలమట్టి)లోకి ఈ సంవత్సరం 205.78 టిఎంసిల నీరు ఈ నైరుతి సీజన్‌లో దానికి క్యాచ్‌మెంట్ ఏరీయా నుంచి వచ్చి చేరింది. ఈ ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిలువ సామర్థ్యం 129.72 కాగా ఆదివారం సాయంత్ర వరకు 119.82 టిఎంసిల ≫2



గద్వాల ఎమ్మెల్యే 'బండ్ల'కు

## 'సుప్రీం'లో ఊరట

హైకోర్టు తీర్పుపై స్టే

2 వారాల్లో కౌంటర్ అఫిడవిట్ సమర్పించాలని నోటీసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** తన ఎన్నికల అఫిడవిట్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి భారీ ఊరట లభించింది. ఆగస్టు 24వ తేదీన తెలంగాణ హైకోర్టు వెలవరించిన తీర్పుపై సుప్రీ కోర్టు స్టే విధించింది. ఈమేరకు కేంద్రం ఎన్నికల సంఘానికి, ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసింది. అయితే రెండు వారాల్లో కౌంటర్ అఫిడవిట్ రూపంలో అభ్యంతరాలను సుప్రీం కోర్టుకు సమర్పించాలని తెలిపింది. కేసు విచారణకు సంబంధించి నాలుగు వారాల తర్వాత ఉంటుందని జస్టిస్ సూర్య కాంతం,జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పేర్కొంది. సోమవారం సుప్రీం కోర్టులో కేసు విచారణకు రాగా బండ్ల తరపు న్యాయవాది సుందరం వాదిస్తూ మాజీ ఎమ్మెల్యే డీకే అరుణ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నిక చెల్లదంటూ పలు ≫2



సంగారెడ్డి అంబేద్కర్ మైదానంలో జరిగిన విజయ సంకల్ప సభలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, పురుషోత్తం రూపాల, ఎమ్మెల్యేలు ఈటల, రఘునందన్ తదితరులు

## పోరు తెలంగాణను రుణగ్రస్తం చేశారు..

'విజయ సంకల్ప సభ'లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కెసిఆర్ సర్కార్‌కు ప్రజలు దిమ్మతిరిగే తీర్పు ఇస్తారు: ఈటల

**సంగారెడ్డి బ్యూరో సెప్టెంబరు 11,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వానికి దిమ్మతిరిగే తీర్పు ఇవ్వడానికి రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని బిజెపి ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమీటి చైర్మేన్,హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు.సంగారెడ్డిజిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు పులిమామిడిరాజు బిఆర్ఎస్‌కు రాజీనామచేసి,బిజెపిలో చేరుతున్న సందర్భంలో విజయ సంకల్ప బహిరంగసభను సోమవారం సంగారెడ్డి అంబేద్కర్ మైదానంలో ఏర్పాటు చేశారు. ఈసభకు కేంద్రమంత్రి మత్యశాఖ మంత్రి పురుషోత్తం రుపాల,కేంద్రమంత్రి,బిజెపిరాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి,బిజెపి ఎలక్షన్ మేనేజ్ మెంట్ కమీటి చైర్మేన్,హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ≫2

చంద్రబాబు 'గృహఖైదు'పై

## తీర్పు నేడు


ఎసిబి కోర్టు న్యాయమూర్తి వెల్లడి

పిటిషన్‌పై పోటాపోటీగా సుదీర్ఘవాదనలు

చంద్రబాబు న్యాయవాదికి కౌంటరిచ్చిన సిఐడి

జైలులో చంద్రబాబుకు ప్రమాదముందన్న లాయర్లు

ఒక కేసు విచారణ జరుగుతుండగానే ఇన్ని పిటిషన్లు ఏమిటి?: జడ్జి అసహనం



రాజమండ్రి జైలులో చంద్రబాబు

**విజయవాడ.సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రిమాండ్ పిటిషన్ తీర్పు మంగళవారానికి వాయిదాపడింది.సుదీర్ఘవాదనల అనంతరం రిమాండ్ పిటిషన్‌పై తీర్పును రేపు వెల్లడిస్తామని న్యాయమూర్తి తెలిపారు.చంద్రబాబుకు గృహఖైదు(హౌస్‌రిమాండ్) అంశంపై విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది.దీనిపై న్యాయమూర్తి హిమబింధు విచారణ నిర్వహించారు.ఈ విచారణ వాడివేడిగాను,సుదీర్ఘకాలం పాటు జరిగింది.ఈ విచారణ సందర్భంలో ఒక అంశంపై విచారణ జరుగుతుంటే చంద్రబాబు న్యాయవాదులు సీఐడీ చంద్రబాబుపై చూపిన నేరాభియోగాలుపై ఆధారాలు,డాక్యుమెంట్లు కావాలంటూ వరుస 207 సీఆర్పీ సెక్షన్ ఉటంకిస్తూ పిటిషన్‌లు వేసారు.దీంతో న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఇదేనా మీకుతెలిసిన న్యాయపరిజ్ఞానం, ఒక పిటిషన్‌పై విచారణ జరుగుతుంటే ఇలా చేస్తారా? పిటిషన్లు 12 లోపువేయాలని,నిబంధనలు పాటించారా అంటూ వారిని ప్రశ్నించారు.దాంతో ఆమెకు చంద్రబాబు తరపున వాధిస్తున్నసుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్దాలూథ్రా ఆమెకు నచ్చచేప్పే ప్రయత్నం చేసారు.ఇది సరికాదని న్యాయమూర్తి ఆయనకు తీవ్రంగా బదులిచ్చారు.ఇక చంద్రబాబును హౌస్ రిమాండ్ చేసే అంశంలె సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.చంద్రబాబుకు ఇంట్లో కన్నా జైలులో సెక్యూరిటీ ఉంటుందని కోర్టుకు వివరించారు.ఆయన ఆరోగ్యం బాగానే ఉందని, జైలులో పూర్తి స్దాయి భద్రత కల్పించామని తెలిపారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోను పోలీస భద్రత ఉన్నట్లు న్యాయస్దానం దృష్టికి తీసుకుని వెళ్లారు.అక్కడి జైలులో 24గంటలు పోలీసులు విధుల్లోనే ఉంటున్నారన్నారు.అత్యవసరపరిస్దితులు ఎదురైతే వైద్య సదుపాయం కుడా ఏర్పాటు చేసామన్నారు.రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అదనపు ఏజీకి కోర్టుకు తెలిపారు.ఆర్దిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల చంద్రబాబు హౌస్ రిమాండ్ తప్పని సరన్నారు. చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్దార్ లూథ్రా వాదనలు విన్పించారు.చంద్రబాబుకు జైలులో ప్రమాదం ఉందన్నారు,గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సందర్భంలో అలిపిరి దగ్గర మావోయిస్టులు హత్యాయత్నం చేసారన్నారు.ఇప్పటికి తీవ్రవాదుల నుంచి ప్రమాదం పొంచి ఉందన్నారు.అటువంటి శక్తులు రాజమహేంద్రవరం జైలులో ఉన్నందున పరిస్దితులు చంద్రబాబుకు ప్రతికూల రీతిలో ఉండవచ్చునన్నారు.ఆయుధాలు వాడిన కరుడుగట్టిన నేరస్థులు ≫2

17న సమైక్యతా దినోత్సవానికి

## ఘనంగా ఏర్పాట్లు

సిఎం, మంత్రులు పతాకావిష్కరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్11:** హైదరాబాద్ స్టేట్ భారత యూనియన్‌లో కలిసిన సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణజాతీయ సమైక్యతా దినంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించే వేడుకల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. జిల్లా కేంద్రాల్లో కూడా అదే రోజు ఉదయం 9 గంటలకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు,ప్రభుత్వ చీఫ్ విప్‌లు,విప్‌లు జాతీయ జెండాలను ఎగురవేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏ జిల్లాలో... ఎవరంటే... ఆదిలాబాద్-ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, భద్రాద్రి కొత్తగూడెం-ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జగిత్యాల-మంత్రి కొప్పుల ఈశ్వర్, భూపాలపల్లి-ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జనగామ-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జోగులాంబ గద్వాల-డిప్యూటీ స్పీకర్ పద్మారావు, కామారెడ్డి-స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం-మంత్రి పువ్వాడ అజయ్, ≫2

## మెడికల్ సీట్లలో స్థానిక కోటా సబబే..

తెలంగాణ విద్యార్థుల రిజర్వేషన్‌ను సమర్థించిన హైకోర్టు

ఎపి విద్యార్థుల పిటిషన్ కొట్టివేత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్11:** మెడికల్ కాలేజీలో తెలంగాణ స్థానిక విద్యార్థులకు రిజర్వేషన్‌పై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కాంపిటెంట్ అథారిటీ కోటా సీట్లన్నీ రాష్ట్ర విద్యార్థులకేనని ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా... వాటిని ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. ఆల్ ఇండియా కోటాలో15శాతం పోగా... మిగిలినవన్నీ తెలంగాణ వారికేనని ప్రభుత్వం ఇటీవల జీవో 72ను జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రం ఆవిర్భావం తర్వాత మంజూరైన వైద్య ఏపీకి చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేయగా... వాటిపై సోమవారంనాడు విచారణ జరిపిన న్యాయస్థానం ఆ పిటీషన్లను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. తెలంగాణలో 2014 జూన్ తర్వాత కాంపిటీటివ్ అథారిటీ కోటాలోని 100శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే కేటాయిస్తున్నట్లు జూలై 5న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మెడికల్,డెంటల్ కాలేజీల అడ్మిషన్ నిబంధనలు 2017ను సవరిస్తూ ఆ శాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేసి, నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆర్టికల్ 371-డి నిబంధనల ప్రకారం ప్రవేశ నిబంధనలను సవరించినట్లు వివరించారు. ఇది వరకు ఉన్న నిబంధనల ప్రకారం మెడికల్ ≫2



సోమవారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్. చిత్రంలో ఠాక్రే తదితరులు

## 'పాలమూరు'కు 'ముందస్తు' ప్రారంభోత్సవమా!

ఆగని వలసలు, కానని అభివృద్ధి

అంతా కమీషన్ల దోపిడి: పిసిసి చీఫ్ రేవంత్

మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్‌రెడ్డి ప్రభృతులు చేరిక

**హైదరాబాద్,సెప్టెంబర్11,ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తికాకుండానే ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గొప్పలకు పోయి ప్రారంభోత్సవం చేస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి,ఆమె కుమారులు కొత్తకోట సిదార్ధరెడ్డి, కార్తిక్‌రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో ఆమె అనుచరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, డిసిసి అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు ప్రజలు వలస వెళ్ళడం ఆగలేదని కృష్ణాజలాలు రాలేదని పాలమూరుకు కెసిఆర్ చేసిన అభివృద్ధి ఏందని ఆయన ప్రశ్నించారు. సీతాదయకర్‌రెడ్డి జడ్పీచైర్మన్‌గా, దేవరకద్ర ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి ≫2

## సూపర్‌ఫోర్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం

228 పరుగులకే కుప్పకూలిన పాకిస్థాన్

356 పరుగుల భారీ స్కోరు చేసిన భారత్

విరాట్, కెఎల్ రాహుల్, కుల్‌దీప్ యాదవ్ కీలక పాత్ర




2లో

## నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలో అగ్ని ప్రమాదం

పిసి పిల్లలతో బయటకు పరుగులు తీసిన బాలింతలు, గర్భిణులు

ఘటనాస్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

3లో



సోమవారం న్యూఢిల్లీలో సౌదీ యువరాజు, ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్‌కు స్వాగతం పలుకుతున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

# భారత్, సౌదీ మధ్య వ్యూహాత్మక బంధం

## ప్రధాని మోడీతో సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ భేటీ

### జి-20 సక్సెస్‌తో గొప్ప భవిష్యత్తులోకి: సల్మాన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ప్రాంతీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థిరత్వం సంక్షేమంలో భారత్ సౌదీ అరేబియాలమధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఎంతోకీలకమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. సౌదీ యువరాజు ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ సందర్భంగా మాట్లాడిన మోడీ భారత్‌కు అత్యంత వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా ఒకటని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరుదేశాలు కొత్త అంశాలతో తమ సంబంధాలను మరింత బలోపేతంచేసుకుంటున్నాయన్నారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలోమోడీ, మహ్మద్ బిన్ సల్మాన్‌లు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై విశ్లేషణ జరిపారు. ఈ సందర్భంగాప్రధానిమోడీ మాట్లాడుతూ ఇరుదేశాల సన్నిహిత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతంచేసేందుకు అనేక మార్గాలను అన్వేషించామన్నారు. ఇక సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ మాట్లాడుతూ భారత్‌లో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. జి20 సదస్సును నిర్వహించినందుకుగాను భారత్‌ను అభినందిస్తున్నానని, ఈసదస్సు వల్ల యావత్‌ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందుతుందనిఆశాభావం వ్యక్తంచేసారు. ఇరుదేశాల గొప్ప భవిష్యత్తుకోసం రెండుదేశాలు కలిసి పనిచేస్తాయనిఅన్నారు. కాగా భారత్‌లో మహ్మద్ బిన్ పర్యటించడం ఇది రెండోసారి. భారత్‌కు వ్యూహాత్మక భాగస్వాముల్లోసౌదీ అరేబియా కీలకదేశంగా ఉంది. కొన్నేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో ఇరుదేశాల సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా రక్షణ భద్రతను బలోపేతంచేసేందుకు రెండుదేశాలు కృషిచేస్తున్నాయి. ఈక్రమంలోనే భారత్ సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలిని 2019లోప్రకటించారు. 2020 డిసెంబరులో అప్పటి భారత చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ జనరల్ ఎంఎ నరవణె కూడా సౌదీ అరేబియాలో తొలిసారి పర్యటించారు. అనంతరం ఇరుదేశాల సైనిక ఉన్నతాధికారులమధ్య రాకపోకలు సాగుతున్నాయి.

## గద్వాల ఎమ్మెల్యే 'బండ్ల'కు 'సుప్రీం'లో ఊరట

≫ అంశాలను హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేస్తూ వాటికి సంబంధించిన ఆధారాలను కోర్టుకు సమర్పించారు. బ్యాంక్ అకౌంట్ వివరాలను బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తన అఫిడవిట్‌లో పొందుపర్చలేదని, అయితే అవవి సేవింగ్స్ అని డిపాజిట్లు కావని అందుకే వివరాలు వెల్లడించలేదని వివరించారు. అవి కూడా ఆయనభార్య పేరున ఉన్నాయన్నారు. కృష్ణమోహన్ భూముల క్రయవిక్రయాలు చేపట్టారని అరుణ ఫిర్యాదులో పేర్కొన్నారని, అయితే వాటిని గతంలోనే అమ్మేసినట్లు సేల్ డీడ్ పత్రాలను కోర్టుకు సమర్పించారు.

# సూపర్‌ఫోర్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం

## 228 పరుగులలకే కుప్పకూలిన పాకిస్థాన్



**కొలంబో:** ఆసియాకప్ 2023 సూపర్‌ఫోర్ మ్యాచ్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. భారీ తేడాతో ఈసారి పాక్‌పై భారత్‌జట్టు విజయకేతనం ఎగురవేసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన భారత్ టీమ్ రెండు వికెట్లనష్టానికి 356 పరుగులుచేసింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్థాన్ జట్టు పేలవంగా తేలిపోయింది. 128 పరుగులకే ఆలౌట్ అయింది. కేవలం 32.50 ఓవర్లలోనే మొత్తం జట్టుసభ్యులు పెవిలియన్‌కు చేరుకున్నారు. దీనితో 228 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ టీమ్‌లో విరాట్‌కోహ్లీ 122, కెఎల్‌రాహుల్ 111 పరుగులుచేసి ఇద్దరూ శతకాలు సాధించిఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. మూడో వికెట్‌కు ఆసియాకప్‌లోనే అత్యధికంగా 233 పరుగులుజోడించారు. దీనితో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 356 పరుగులుచేసింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 56, శుభ్‌మన్‌గిల్‌లు58 పరుగులచేసి అర్థశతకాలుకూడాసాధించారు. పాకిస్తాన్ జట్టుపై భారత్‌కు ఇది అత్యుత్తమ భారీ స్కోరు కావడం విశేషం. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన పాక్‌జట్టును బౌలర్లు ఆడుకున్నారు. కుల్దీప్ యాదవ్ ఏకంగా ఐదు వికెట్లు కూల్చాడు. చివరిగా వచ్చిన బ్యాటర్లు నసీమ్‌షా, హారిస్ రవూఫ్‌లు గాయాలతో బ్యాటింగ్‌కు దిగలేదు. దీనితో పాక్‌ను ఆలౌట్‌గా పరిగణించడంతో భారత్ గెలుపును ప్రకటించారు. లక్ష్యఛేదనలో పాకిస్తాన్‌ను భారత బౌలర్లు వణికించారు. జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లు పాకిస్థాన్ ఓపెనర్లను హడలెత్తించారు. ఏడాదిన్నర తర్వాత తొలిసారి వన్డే మ్యాచ్ బౌలింగ్‌చేసిన బుమ్రా బంతిని స్వింగ్‌చేస్తూ పాకిస్తాన్ ఓపెనర్లను ఒక ఆట ఆడుకున్నాడు. పాక్‌బౌలర్లను ఉతికారేసిన పిచ్‌పై భారత్ బౌలర్లతో బాబర్‌సేన ఆడలేకపోయింది. ఇమాముల్‌హక్ తొమ్మిది, బాబర్ ఆజమ్ 10, రిజ్వాన్ రెండు, షాదాబ్‌ఖాన్ ఆరు పరుగులతో ఇలా వచ్చి ఆలా వెళ్లిపోయారు. ఫకర్‌జమాన్ టెస్టుబ్యాటింగ్ డాడాఉ. సల్మాన్ 23, ఇఫ్తికర్ అహ్మద్ 23 కాసేపు వికెట్లను అడ్డుకోగలిగారు. అయితే కుల్దీప్ యాదవ్ ఎంట్రీతో పాకిస్తాన్ పేకమేడలా కూలింది.

## స్థానిక కోటా సబబే..

≫ కాలేజీల్లోని మొత్తం సీట్లలో 85శాతం కాంపిటీటివ్ అథారిటీ కోటా కాగా... మిగతా 15శాతం అన్ రిజర్వుడ్ విభాగానికి చెందుతాయి. పునర్విభజన చట్టం నేపథ్యంలో ఈ సీట్లకు తెలంగాణతో పాటు ఎపి విద్యార్థులూ పోటీ పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో జూన్ 2, 2014 తర్వాత ఏర్పాటైన 36 మెడికల్ కాలేజీల్లో కాంపిటీటివ్ అథారిటీ కోటా సీట్లన్నింటిని 100శాతం తెలంగాణ విద్యార్థులకే కేటాయించామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్ర విద్యార్థులకు 520 ఎంబిబిఎస్ సీట్లు అదనంగా లభించనున్నాయి. రాష్ట్రం ఆవిర్భావానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ,ప్రైవేటు కలిపి మొత్తం 20 కాలేజీలు ఉండగా..వాటిలో 2850 ఎంబిబిఎస్ సీట్లు ఉండేవి. అందులో కాంపిటీటివ్ కోటా కింద ఉన్న 1895 సీట్లలో 15శాతం(280 సీట్లు) ఉమ్మడి కోటా కింద అంటే తెలంగాణ, ఎపి విద్యార్థులు పోటీ పడేవారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో మెడికల్ కాలేజీల సంఖ్య 56కు చేరుకోగా... సీట్లు 8440 పెరిగాయి. పాత విధానమే కొనసాగితే కొత్తగా నిర్మించిన 36 మెడికల్ కాలేజీల్లోనూ 15శాతం ఉమ్మడి కోటా అమలు చేయాలి. దీనివల్ల రాష్ట్ర విద్యార్థులు నష్టపోతారని గుర్తించిన ప్రభుత్వం... ఉమ్మడి కోటాను పాత 20 కాలేజీలకే పరిమితం చేస్తూ నిబంధనలను సవరించింది.

## చంద్రబాబు 'గృహఖైదు'పై తీర్పు నేడు

≫ అదే జైల్లో ఉన్నారన్నారు.చంద్రబాబుకు ముప్పు ఉన్న నేపథ్యంలోనే ఎస్ఎస్.ఈ భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు తెలిపారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. హౌస్‌రిమాండ్‌కి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లూ థ్రా వివరించారు.ఇందుకు గౌతంనవలాఖ కేసును ఉదహరించారు,వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు ఇచ్చేందుకు చంద్రబాబు న్యాయవాదులు మరో పిటిషన్ ఇచ్చేందుకు ప్రయత్నించడంతో తీర్పుకు సిద్ధమవుతున్న సమయంలో ఇది సరికాదని ఆగ్రహించారు. పిటిషన్లపై ఎప్పుడు విచారించాల్సి ఉంటుందని వెల్లడిస్తామని తెల్చిచెప్పారు తీర్పు వెల్లడి కొద్ది సమయంలోనే ప్రకటిస్తామని ఆమె తెలిపారు.అయితే ఆమె నిర్ణయం ప్రకటించడంలో జాప్యం కావడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే కొంత విరామం తరువాత ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తీర్పు వెల్లడించపోతుండగా చంద్రబాబు న్యాయవాది లూ థ్రా మళ్ళీవాదనలు విన్పించారు.సీఐడీ న్యాయవాదులు అందుకు గట్టిగానే కౌంటర్ ఇచ్చారు.సీఆర్పీసీలో హౌజ్ అరెస్ట్ అనేదే లేదన్నారు.మరో రెండు కేసుల్లోను నిందితుడిగా ఉన్నారు.ఇక కోర్టులో చంద్రబాబు న్యాయవాదుల ప్రవర్తన పట్ల న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఈ క్రమంలో కోర్టు సాధారణ నిర్దేశిత గడువు ముగియడంతో తీర్పు అంశాన్ని రేపటికి వాయిదా వేసినట్లు న్యాయమూర్తి ప్రకటించి,తన క్యాబిన్‌లోకి వెళ్ళిపోయారు.

## 'పాలమూరు'కు 'ముందస్తు' ప్రారంభోత్సవమా!

≫మాత్రమే కనపడుతుందని ఇపుడు కాంట్రాక్టులు కమీషన్లు మినహా అభివృద్ధి జరగడంలేదని దుయ్యబట్టారు. దేవరకద్ర అభివృద్ధి కూడా సీతాదయాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎంతవరకైతే చేశారో అక్కడి వరకే వుందని రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీతాదయకర్‌రెడ్డి ప్రజాబలం వున్న నాయకురాలని గతంలో నన్ను ఎమ్మెల్సీగా గెలిపించేందుకు అండగా నిలబడ్డారని నా ప్రతి రాజకీయ ఎదుగుదలకు సీతాదయకర్‌రెడ్డి ప్రత్యక్షంగా సహకరించారని ఆయన చెప్పారు. 2009లో కెసిఆర్‌ను మహబూబ్‌నగర్ ఎంపిగా టిడిపి పొత్తులో భాగంగా సీతాదయకర్‌రెడ్డి గెలిపించారని రేవంత్ గుర్తుచేశారు. పాలమూరుకు మాత్రం ఆయన ఏంచేయలేదని ఇపుడు 31 పంపులతో లిఫ్టచేయాల్సిన నీటిని కేవలం ఒక పంపు బిగించి దానితో నీటిని లిఫ్టచేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కట్టినామని ప్రజలను భ్రమపెట్టడానికి పూనుకున్నాడని కెసిఆర్‌ను రేవంత్ విమర్శించారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆరోపించారు.పాలమూరు జిల్లాలో నియోజకవర్గంలో 14కు 14 కాంగ్రెస్ గెలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు.17న తుక్కుగూడలో జరిగే విజయభేరికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## పోరు తెలంగాణను రుణగ్రస్తం చేశారు..

≫ ఈసందర్బంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రజల ఆక్రోషం ముందు, బిఆర్ఎస్‌పార్టీ కాలగర్బంలో కలిసిపోనుందని అరోపించారు.బిసిలను కెసిఆర్ చులకనగా చుస్తారని అన్నారు. బిఆర్ఎస్‌లో బిసిలు ముఖ్యమంత్రి , పార్టీ అధ్యక్షుడు అయ్యో అస్కారం ఉందా అని ప్రశ్నించారు.పక్కరాష్ట్రం మహారాష్ట్రలో పార్టీ అధ్యక్షుణ్ని కూడ తమ అన్న కోడుకుని రాష్ట్ర అధ్యక్షునిగా నియమించుకున్నాడని గుర్తుచేశారు.బిసిల ఓట్లతో గెలిచి,బిసిలకు సరైన గుర్తింపు ఇవ్వని కెసిఆర్‌కు పాలించే హక్కులేదని అన్నారు.బిజెపి పార్టీ కార్యకర్తలను,అధికారపార్టీ నాయకులు వేదింపులకు పాల్పడితే సహించేదిలేదని ఈటెల హెచ్చరించారు. కేంద్రమంత్రి పురుషోత్తం రుపాల మాట్లాడుతూ రాష్ట్రబిజెపిలోని ఈటెల రాజేందర్‌రాకతో బిఆర్ఎస్‌లో దడమొదలైందని అన్నారు.ప్రపంచదేశాల జి 20 సదస్సుకు ప్రధాన మంత్రి మోడి అధ్యక్షత వహించడం,దేశప్రజలకు గర్వకారణమని అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పోరాటాలు,త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంను కెసిఆర్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని ఆరోపించారు..సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు,పార్టీజిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి,బిజెపి నాయకులు నందీశ్వర్‌గౌడ్,సంగప్ప, విజయ్‌పాల్‌రెడ్డి,కొండాపురం జగన్,విష్ణువర్ధన్‌రెడ్డి,పోచారం రాములు,రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే తదితరులు పాల్గొన్నారు.



నాగాలాండ్‌లో సోమవారం కురిసిన భారీ వర్షాలకు జలమయమైన దిమాపుర్‌లోని వీధులు

## వారం - వర్జ్యం

12-9-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
త్రయోదశి: రా.2.21; ఆశ్లేష రా.11.01
వర్జ్యం: ఉ.10.25-12.13
దుర్ముహూర్తం: ఉ.8.23-9.12
మరల రా.10.53-11.40
శుభ సమయం: ఉ.6.00-6.50
రాహుకాలం: మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** బ్యాంక్ లావాదేవీల పైన ప్రత్యేక దృష్టి సారిస్తారు. దూర ప్రాంత విషయాలు సానుకూల దిశలో ఉంటాయి.

**వృషభం:** నిందారోపణలకు గురి అవుతారు. సంస్థా పరంగా విస్తరించడానికి నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** వ్యాపారస్తులకు అనుకూలం. ఉద్యోగులు నిపుణతను నిరూపించుకుంటారు.

**కర్కాటకం:** ఆత్మస్థైర్యం కొండంత అండగా నిలుస్తుంది. ఆర్థిక పరమైన లావాదేవీలను పూర్తి స్థాయిలో అందుకుంటారు.

**సింహం:** స్వయంకృతాపరాధాలు చోటు చేసుకుంటాయి. చెల్లించాల్సిన ఇన్‌స్టాల్‌మెంట్లను వాయిదా వేస్తారు.

**కన్య:** మిత్రుల సలహా మేరకు వైద్యుణ్ణి మార్పు చేయాలన్న ప్రయత్నాలు చేస్తారు. కుటుంబ వాతావరణం అనుకూలం.

**తుల:** మీరంటే గిట్టనివారు మిమ్మల్ని ఇరుకున పెడతారు. అయితే ఆ ప్రయత్నాలేవీ ఫలించవు.

**వృశ్చికం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. అన్య భాషలు నేర్చుకోవడానికి ఉత్సాహం చూపిస్తారు.

**ధనుస్సు:** మహోన్నత వ్యక్తులుగా భావించినవారి అసలు స్వరూపం తెలుస్తుంది. కాలయాపన చేయకండి.

**మకరం:** పెట్టుబడులు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. రహస్య ప్రయాణాలు, చర్చలు సాగిస్తారు.

**కుంభం:** కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. అప్పుల నుండి ఆనంద కరమైన సమాచారం తెలుసుకుంటారు.

**మీనం:** కష్టం మీద పనులు సానుకూల పడతాయి. అసమర్థవంతమైన సన్నిహిత వర్గం వల్ల చికాకులు ఎదురవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఘనంగా ఏర్పాట్లు

≫ కరీంనగర్-మంత్రి గంగుల కమలాకర్, ఆసిఫాబాద్-మండలి ప్రభుత్వవిప్ సుంకరి రాజు, మహబూబ్‌నగర్-మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మహబూబాబాద్-మంత్రి సత్యవతి రాథోడ్, మంచిర్యాల-ప్రభుత్వ విప్ బాల్కసుమన్, మెదక్-మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్-మంత్రి మల్లారెడ్డి, ములుగు-ప్రభుత్వ విప్ ప్రభాకర్‌రావు, నాగర్‌కర్నూల్-ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, నల్లగొండ-మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నారాయణపేట-మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, నిర్మల్-ఇంద్రకరణ్‌రెడ్డి, నిర్మల్-మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్-మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, పెద్దపల్లి-ప్రభుత్వ చీఫ్ విప్ భానుప్రసాద్‌రావు, రాజన్నసిరిసిల్ల-మంత్రి కెటిఆర్, రంగారెడ్డి-మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సంగారెడ్డి-మంత్రి మహమూద్‌అలీ, సిద్దిపేట- మంత్రి హరీశ్‌రావు, సూర్యపేట్-మంత్రి జగదీశ్‌రెడ్డి, వికారాబాద్-మంత్రి మహేందర్‌రెడ్డి, వనపర్తి-మంత్రినిరంజన్‌రెడ్డి, హనుమకొండ- చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, వరంగల్-శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, యాదాద్రి భువనగిరి-ప్రభుత్వ విప్ సునీతా మహేందర్‌రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరిస్తారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 984570
2nd Prize Rs.7000/- 68531
3rd Prize Rs.3500/-
04601 07084 12924 26754 39890
51484 59332 78365 82033 91514
4th Prize Rs.200/-
0293 1403 2328 4434 4846 5997 8712
8924 9345 9588
5th Prize Rs.100/-
0960 1886 3177 3380 4332 4672 6898
7899 7992 9125
6th Prize Rs.50/-
0464 1841 3311 5168 6874 7839 9284
0582 2000 3328 5206 6900 7853 9297
0629 2035 3349 5301 6943 7965 9353
0643 2096 3416 5332 6967 7968 9509
0775 2161 3457 5385 7008 8002 9550
0788 2171 3566 5538 7072 8126 9596
0948 2181 3595 6176 7262 8130 9826
1005 2389 3607 6201 7264 8198 9931
1067 2435 3776 6304 7291 8245 9933
1107 2574 3811 6354 7295 8273 9955
1189 2612 3907 6412 7327 8332
1369 2833 4189 6417 7381 8532
1584 3055 4525 6608 7386 8757
1648 3206 5018 6663 7475 9012
1753 3228 5023 6793 7722 9188

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 766400
2nd Prize Rs.7000/- 80079
3rd Prize Rs.3500/-
37244 42649 48445 49498 52212
52896 60433 61165 61383 79919
4th Prize Rs.200/-
2405 4860 5151 5155 5880 6420 6917
7738 8459 8681
5th Prize Rs.100/-
1469 2080 2344 2562 3995 4827 7856
8529 8820 9000
6th Prize Rs.50/-
0065 1751 3093 4621 6427 7323 8849
0096 1794 3109 4652 6461 7335 8924
0174 1805 3294 4895 6667 7418 9012
0175 1980 3378 4982 6682 7444 9181
0300 2032 3411 5137 6772 7680 9299
0934 2105 3420 5296 6814 7868 9567
0973 2262 3486 5467 7063 7897 9609
1060 2329 3694 5613 7084 7913 9624
1075 2449 3800 5667 7098 7962 9653
1375 2453 3841 5706 7136 7965 9771
1464 2561 3869 5828 7209 7972
1472 2769 3905 6007 7232 8190
1535 2846 4087 6190 7266 8301
1540 2891 4318 6358 7284 8398
1571 2930 4450 6423 7293 8795

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 417251
2nd Prize Rs.7000/- 43457
3rd Prize Rs.3500/-
01331 06967 14869 33477 41032
53136 63949 73904 86002 87077
4th Prize Rs.200/-
0065 1910 2438 2649 3510 5401 7289
7969 9231 9669
5th Prize Rs.100/-
0572 0633 1970 2710 4711 5605 5995
6226 8293 8783
6th Prize Rs.50/-
0336 2291 3406 4291 5599 7874 9111
0466 2316 3409 4326 5858 7881 9157
0580 2372 3511 4346 5882 7955 9247
0675 2394 3655 4512 6309 8021 9290
0893 2430 3664 4560 6497 8171 9375
0938 2490 3667 4569 6509 8182 9385
1102 2522 3709 4581 6712 8223 9487
1132 2596 3766 4600 7003 8311 9511
1346 2756 3793 4987 7092 8559 9583
1760 2879 4024 5130 7210 8645 9850
1865 2901 4025 5179 7508 8656
2054 3008 4101 5182 7618 8774
2107 3090 4162 5192 7715 8785
2132 3171 4204 5453 7761 8955
2256 3235 4258 5506 7765 9089

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 158714
2nd Prize Rs.7000/- 70888
3rd Prize Rs.3500/-
08446 11813 20970 21043 33131
42543 78361 83966 84401 90968
4th Prize Rs.200/-
1078 2073 2494 2805 3051 5716 6003
8276 9867 9924
5th Prize Rs.100/-
0271 0814 1170 2743 4998 7469 8088
8435 8566 9623
6th Prize Rs.50/-
0027 1310 3074 4452 6536 7812 9010
0068 1512 3118 4606 6697 7945 9116
0074 1612 3129 4637 6781 8046 9322
0116 1637 3163 4661 6901 8056 9503
0191 1999 3235 4865 6915 8105 9522
0400 2051 3279 4895 6963 8163 9582
0439 2241 3316 4935 6991 8249 9676
0457 2459 3530 5054 7412 8441 9777
0527 2489 3590 5101 7444 8486 9918
0773 2516 3669 5115 7588 8505 9994
0805 2523 3673 5155 7654 8648
0891 2531 3794 5433 7697 8777
0894 2707 3824 5614 7731 8861
0974 2878 4079 5685 7742 8939
1155 2997 4260 6185 7765 8964

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 665300
2nd Prize Rs.7000/- 42508
3rd Prize Rs.3500/-
10524 15223 46782 51569 61876
69168 70612 73683 81332 92437
4th Prize Rs.200/-
1243 1630 4730 5171 6344 7079 8093
8853 8894 9946
5th Prize Rs.100/-
1279 1813 2765 4806 5646 7126 9182
9442 9556 9722
6th Prize Rs.50/-
0004 1638 2873 4352 5821 7521 8885
0054 1672 2901 4451 5965 7620 8942
0093 1843 3125 4465 5989 7871 8989
0177 1927 3161 4474 6074 7886 9176
0383 1945 3206 4562 6173 7907 9532
0479 1993 3650 4638 6225 8032 9582
0680 2192 3830 4677 6387 8204 9618
0719 2200 3966 4861 6623 8264 9674
0815 2204 4067 5017 6625 8305 9723
0887 2374 4158 5098 6861 8400 9961
0896 2426 4290 5287 6903 8486
0920 2517 4295 5348 7004 8570
0927 2523 4303 5357 7021 8681
0979 2677 4308 5369 7179 8700
1400 2786 4326 5667 7310 8761

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 532399
2nd Prize Rs.7000/- 31953
3rd Prize Rs.3500/-
01550 02327 19842 21750 28143
52312 54652 57598 68287 97182
4th Prize Rs.200/-
0523 0847 2031 2033 2540 2855 6145
6167 7064 8588
5th Prize Rs.100/-
0071 0115 0410 1512 4401 4583 6257
7206 8701 9863
6th Prize Rs.50/-
0094 1702 3476 5091 6314 7469 9352
0133 1730 3480 5181 6332 7506 9462
0185 1914 3582 5207 6362 7623 9512
0195 1951 3835 5277 6401 7802 9538
0593 2107 3858 5295 6567 7837 9643
0664 2181 3874 5318 6580 7853 9690
0750 2293 3889 5343 6726 8029 9740
1039 2301 4236 5370 6751 8151 9786
1050 2471 4262 5440 6843 8247 9881
1229 2619 4264 5882 6928 8318 9909
1297 2739 4335 6010 7069 8443
1342 3267 4627 6018 7116 8628
1462 3281 4739 6058 7277 8657
1497 3349 4868 6060 7396 8813
1603 3375 4911 6125 7455 9159

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 157333
2nd Prize Rs.7000/- 47548
3rd Prize Rs.3500/-
12605 16288 18427 30679 44635
44828 56324 75768 92980 98426
4th Prize Rs.200/-
0474 0565 0896 1177 1477 3718 4392
6347 7502 9376
5th Prize Rs.100/-
0188 1116 3314 3622 4395 5179 6815
7977 8979 9154
6th Prize Rs.50/-
0008 1642 2899 4999 6670 7793 9204
0047 1683 2934 5048 6688 7804 9234
0076 1741 2963 5106 6785 7989 9322
0143 1837 3100 5201 6983 8171 9427
0390 1928 3293 5484 6999 8243 9598
0472 1959 3384 5638 7050 8250 9636
0510 2064 3606 5725 7379 8414 9888
0606 2067 3867 5974 7391 8707 9893
0900 2073 4132 6197 7400 8736 9908
0940 2075 4350 6202 7543 8749 9952
1274 2200 4438 6205 7615 8858
1426 2225 4469 6307 7679 8912
1493 2309 4601 6404 7681 9006
1623 2402 4892 6424 7684 9060
1625 2818 4930 6526 7764 9147

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 657763
2nd Prize Rs.7000/- 70241
3rd Prize Rs.3500/-
00805 21812 66925 67740 75908
83128 84518 86879 90867 99130
4th Prize Rs.200/-
0081 0242 0506 0799 1362 2898 4254
7907 8605 9888
5th Prize Rs.100/-
0207 3366 6515 7107 7442 7790 7840
7948 8327 9219
6th Prize Rs.50/-
0005 1740 2625 3850 6076 7825 8946
0155 1755 2629 3866 6118 7836 9391
0329 1947 2654 3881 6160 7857 9473
0467 1961 2730 4097 6257 8070 9561
0824 2036 2734 4149 6497 8177 9636
0859 2088 2742 4386 6568 8195 9707
1157 2115 2758 4554 6887 8200 9778
1296 2204 2992 4729 6893 8253 9872
1388 2213 3105 5160 7186 8347 9889
1485 2246 3115 5419 7190 8491 9899
1556 2311 3438 5452 7387 8516
1569 2425 3530 5556 7471 8606
1582 2435 3549 5691 7761 8609
1639 2609 3652 5808 7767 8858
1723 2620 3783 5964 7791 8879

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 329138
2nd Prize Rs.7000/- 25964
3rd Prize Rs.3500/-
00397 12359 23068 51364 52579
63072 64752 76754 86572 94072
4th Prize Rs.200/-
3846 5241 8610 8663 8747 9055 9106
9477 9502 9702
5th Prize Rs.100/-
0970 1603 2254 3835 6453 7707 7740
8398 8916 9132
6th Prize Rs.50/-
0008 1061 2789 4933 6236 7802 8961
0095 1234 3055 4987 6282 7888 9031
0154 1487 3099 5060 6351 7907 9167
0168 1548 3200 5106 6405 7935 9565
0224 1724 3333 5174 6497 7982 9602
0312 1894 3399 5222 6656 8025 9657
0319 2106 3444 5424 6701 8088 9773
0349 2141 3544 5625 6745 8515 9811
0373 2214 3633 5712 6779 8538 9966
0384 2250 3909 5733 6951 8553 9997
0416 2258 4062 5799 7207 8613
0490 2342 4189 5802 7480 8641
0555 2408 4335 5910 7695 8756
0630 2612 4478 5965 7701 8797
0745 2691 4600 5974 7702 8947

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 167602
2nd Prize Rs.7000/- 54142
3rd Prize Rs.3500/-
10397 19849 20613 21794 22998
30253 44356 58458 71013 80569
4th Prize Rs.200/-
0867 3923 4986 6249 6271 6520 7723
7993 9318 9348
5th Prize Rs.100/-
1575 1622 1715 2362 3129 4266 5576
7798 8543 8975
6th Prize Rs.50/-
0005 1196 2948 4151 5897 7151 8404
0118 1252 3096 4334 6181 7254 8718
0129 1395 3157 4438 6313 7257 8876
0211 1668 3289 4648 6393 7302 9063
0236 1713 3290 4669 6407 7408 9440
0491 2065 3369 4915 6468 7608 9524
0530 2306 3484 4929 6555 7609 9684
0761 2320 3503 5032 6640 7635 9759
0821 2380 3505 5182 6697 7680 9764
0863 2393 3519 5294 6742 7701 9874
0892 2519 3566 5367 6744 7955
1019 2697 3788 5481 6845 7998
1037 2780 3837 5692 6863 8072
1043 2786 3954 5710 6964 8344
1115 2891 4117 5888 7063 8399

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/09/23

DAY - SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 468181
2nd Prize Rs.7000/- 35713
3rd Prize Rs.3500/-
13133 24201 35449 46740 57316
68611 79531 81419 81804 92912
4th Prize Rs.200/-
0246 0471 1363 1931 3339 3371 5878
6606 9357 9761
5th Prize Rs.100/-
1620 2096 4025 4128 4193 4432 5056
7119 7786 8069
6th Prize Rs.50/-
0020 1162 2990 4980 6941 8070 9319
0207 1246 3037 5480 6979 8205 9392
0216 1264 3205 5494 7004 8243 9432
0295 1391 3284 5571 7045 8257 9459
0319 1586 3305 5617 7294 8299 9574
0503 1587 3500 5813 7337 8325 9631
0550 1664 3549 5855 7362 8573 9675
0569 1671 3833 5864 7427 8639 9729
0603 1898 3928 5987 7469 8742 9919
0633 1989 3952 6046 7597 8765 9988
0843 2032 4171 6466 7712 8979
0881 2076 4468 6475 7757 9239
0893 2498 4637 6589 7857 9283
1118 2598 4677 6595 7870 9290
1122 2670 4913 6731 8000 9309

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 745725
2nd Prize Rs.7000/- 56301
3rd Prize Rs.3500/-
12237 12898 23625 34829 45384
56867 67714 78416 89711 91375
4th Prize Rs.200/-
1340 4255 4702 5250 6213 6246 6382
6428 8347 9498
5th Prize Rs.100/-
0735 1614 2013 3702 4433 6782 7244
7864 9137 9649
6th Prize Rs.50/-
0422 2311 3755 4997 5895 7970 8882
0442 2386 3761 5084 5925 8023 9134
0630 2506 3882 5167 6167 8041 9302
0721 2516 3961 5200 6539 8092 9433
0771 2662 4261 5206 6571 8235 9475
1014 2702 4263 5213 6737 8248 9536
1238 2772 4307 5218 6780 8359 9666
1415 2856 4314 5307 6794 8398 9903
1458 2899 4539 5376 6988 8434 9978
1789 3005 4577 5428 7622 8559 9988
1975 3083 4597 5551 7658 8560
2033 3092 4674 5616 7659 8629
2188 3099 4769 5730 7728 8656
2260 3123 4777 5766 7766 8689
2283 3402 4859 5872 7870 8702

# నీటి 'కొట్లాట'లు!

≫ నీరు ప్రాజెక్టులో నిలిచి వుంది. ఆలమట్టి నుంచి జలవిద్యుత్ తయారీకి,తాగునీరు, వ్యవవసాయం కోసం 13171 క్యూసెక్కుల నీరు ప్రతి రోజు వదులు తున్నారు. కృష్ణానదిలోకి మాత్రం నీరు వదలివేయడం లేదు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌కు నీటి వరద రావడం కష్టతరంగా మారింది. శ్రీశైలంలో గత ఏడాది 214 టిఎంసిల నీరు సెప్టెంబర్ 10 తేదిన నిల్వవుండేది. ఈ యేడు 90.35 టిఎంసిల నీరు మాత్రమే ప్రాజెక్టులో వుండటంతో ఎండాకాలం కంటే దారణంగా బోసిపోయి ఎడారిలా ఈ ప్రాజెక్టు కళావిహీనంగా కనపడుతోన్నది. ఈ నైరుతి ఋతుపవన వర్షాకాలంలో ఇప్పటి వరకు జూరాలకు 117.47 టిఎంసిల నీరు వరద రాగా అక్కడి నుంచి శ్రీశైలంలోకి 113.40 టిఎంసిల నీరు వదిలినారు. శ్రీశైలంపై ఆదారపడిన పోతిరెడ్డిపాడు, గాలేరునగరి, తెలుగగంగా హంద్రీనీవా ప్రాజెక్టులకు నీటిని తరలించడం ఏపి ఎడాపెడా నీటిని జలవిద్యుత్ తయారీకి వాడటంతో సుమారు 67.351 టిఎంసిల నీటిని ఇప్పటికే ఖాళీ చేశార తెలంగాణ ఇఎన్‌సి మురళీధరన్ కెఆర్ఎంబి చైర్మన్ శివానంద్‌కు లేఖ రాశారు . దీనితో నాగార్జునసాగర్‌కు నీటి చుక్క పోలేదు. ఆంధ్రప్రదేశ్ జూన్ 1 నుంచి సెప్టెంబర్ 2 నాటికి 14.41 టిఎంసిల నీరు పోతిరెడిపాడు, 2.404 టిఎంసిలు హంద్రీనివా సుజల స్రవంతి నుంచినీరు పొందినది. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 30 వరకు 19.29 టిఎంసిల నీరు తీసుకోవాలని ఎపి లక్ష్యంగా పెట్టుకొని అభ్యర్థిస్తున్నది. ఇక నాగార్జునసాగర్ పరిస్థితి మరీదారుణంగా వుంది. గత ఏడాది 306.89 టిఎంసిల నీరుతో కళకళలాడిన ప్రాజెక్టు ఇపుడు వెలవెలపోతున్నది. 312.05 గరిష్ట నీటి మట్టంతో కలిగిన ఈ ప్రాజెక్టులో ఇపుడు 157.42 టిఎంసిల నీరు మాత్రమే నిలిచి వుంది. వర్షాకాలంలో కూడా డెడ్‌స్టోరేజిలో ఈ ప్రాజెక్టు వుంది. జూరాల ప్రాజెక్టు నారాయణపూర్ ప్రాజెక్టు కర్నాటక ఎగువ నుంచి వచ్చిన నీటిని నిలుపుకోవడంతో కొంత మేరకు స్థానిక అవసరాలను తీర్చుకునేందుకు వీలుగా నీటి నిల్వలు ప్రస్తుతానికి వున్నాయి. నారాయణపూర్ రిజర్వాయర్‌లో 37.64 టిఎంసిల గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యంకుగాను 29.92 టిఎంసిల నీరు ఆదివారం సాయంత్ర వరకు నిలిచి వుంది. జూరాలో గరిష్టనీటి నిల్వ సామర్థ్యం 9.66 టిఎంసిలు కాగా 9.05 టిఎంసిలు మాత్రమే నిలిచి వుంది. తుంగభద్రలో 105.79 టిఎంసిల గరిష్టనీటి నిల్వ సామర్థ్యంకుగాను 69.81 టిఎంసిల నీరు నిలిచి వుంది. పులిచింతల గరిష్ట నీటి నిల్వ 45.77 టిఎంసిలకు గాను 25.94 టిఎంసిల నీరు వుంది.గత ఏడాది సెప్టెంబర్ 10న పులిచింతల ప్రాజెక్టులో 35 టిఎంసిల నీరు నిల్వవుండినది.

**గోదావరి మహారాష్ట్రాలో వెలవెల తెలంగాణలో జలకళ**

గోదావరి నది మహారాష్ట్రాలో వెలవెల పోతున్నది. గైక్వార్డు ప్రాజెక్టు సగానికి పైగా ఖాళీగానే వుంది. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని ఎస్సారెస్పీలో జలకళ సంతరించుకుంది. కాళేశ్వరం రివర్స్ పంపింగ్‌తో ఏ ముహుర్తాన నీటిని నింపడం మొదలు పెట్టారో ఆ మరుసటి రెండు రోజుల నుంచి ఎస్సారెస్పీ క్యాచ్‌మెంట్ ఏరియాలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా ఎస్సారెస్పీలో జళకళ వచ్చి చేరింది.శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 90.31 టిఎంసిలు కాగా అందులో పూర్తిస్థాయి నీరు నిలిచి ఉంది. ఈ వర్షాకాలంలో 155 టిఎంసిల వరద నీరు ఎస్సారెస్పీలోకి వచ్చింది.గోదావరి ఉపనది మానేరులో కూడా నీటి ప్రవాహం అధికంగా వుంది. మిడ్‌మానేరు లోకి 25.35 టిఎంసిల వరద నీరు వచ్చింది. మిడ్‌మానేరులో గరిష్ఠ నీటి మట్టం 27.50 టిఎంసిలు కాగా 20 టిఎంసిల నీరు నిలిచి వుంది. లోయర్ మానేరు ప్రాజెక్టులోకి ఈ వర్షాకాలం 43.48 టిఎంసిల వరద నీరు ప్రవహించింది. కరీంనగర్ నగరంలో వున్న ఎల్ఎండిలో ప్రస్తుతం 24.07 గరిష్టనీటి మట్టంకు గాను 22.87 టిఎంసిల నీరు వుంది. కడెం ప్రాజెక్టులోకి సెప్టెంబర్ 10వరకు 53.02 వరద నీరు వచ్చిచేరింది. కడెం గేట్లు మొరాయించి ఈ వర్షాకాలం కూడా జనంను భయపెట్టాయి. కడెంలో గరిష్టంగా 7.60టిఎంసిల నీటి సామర్థ్యం వుండగా 6.78 టిఎంసిల నీరు నిలిచి వుంది. శ్రీపాద ఎల్లంపల్లిలో 18 టిఎంసిల నీరు వుంది. ఈప్రాజెక్టు గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 20.18 టిఎంసిలు అయితే ఈ ప్రాజెక్టులోకి 326.5 1 టిఎంసిల వరద ఇప్పటి వరకు రాగా అందులో 306.51 టిఎంసిల నీటిని గోదావరి నదిలోకి ఇక్కడ నుంచి వదిలివేశారు. తెలంగాణ ప్రాజెక్టులు నీటిని నిలుపుకోగా గోదావరి డెల్టాకు 1983.98టిఎంసిలు నీటిని దిగువకు వదిలి వేశారు.



తుక్కుగూడలో బహిరంగసభ వేదిక వద్ద భూమిపూజ చేస్తున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి తదితరులు

## తుక్కుగూడలో బహిరంగ సభ వేదిక వద్ద భూమిపూజ చేసిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సమాయత్తం కోసం తుక్కుగూడలో కాంగ్రెస్ ఏర్పాటు చేస్తున్న బహిరంగసభ వేదిక వద్ద సోమవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే ,ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ,షబ్బీర్ అలీ భూమి పూజ చేశారు. తుక్కుగూడా రాజీవ్‌గాంధీ ప్రాగణంలో బహిరంగసభ నిర్వహణకు అనుమతి కోరుతూ రాచకొండ కమీషనర్‌కు లేఖను అందజేశారు.టిపిసిసి సీనియర్ నాయకులు మల్లురవి, సంకెపల్లి సుధీర్‌రెడ్డి బండి సుదకర్ పాల్గొని వినతి పత్రం ఇచ్చారు.

## డిగ్రీలో సైబర్ సెక్యూరిటీ కోర్సు

### కోర్సుకు 4 క్రెడిట్స్ కేటాయింపు

### కోర్సు సిలబస్‌ను ప్రారంభించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ కోర్సులో ఈ ఏడాది నుంచి సైబర్ సెక్యూరిటీ కోర్సును ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన సిలబస్‌ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన సిలబస్ విడుదల కార్యక్రమం సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్




సైబర్ సెక్యూరిటీ కోర్సుసిలబస్ విడుదల చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, ప్రొ. ఆర్.లింబాద్రి తదితరులు

వెంకటరమణ, మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వీసీలు పాల్గొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడం, నేరాలను సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా ఉన్నత విద్యలో కొత్త కోర్సు అందుబాటులోకి రానుందని మంత్రి తెలిపారు. సైబర్ సెక్యూరిటీ పేరుతో రూపొందించిన కోర్సు ను ఈ ఏడాది నుంచి డిగ్రీలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఉన్నత విద్యలో సమూలమైన మార్పులను తీసుకురావాలన్న సిఎం కేసీఆర్ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ కోర్సును ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. కళాశాల స్థాయిలో విద్యార్థులను సైబర్ యోధులుగా తయారు చేయడమే లక్ష్యంగా ఈ కోర్సును ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త కోర్సులను ప్రారంభించనున్నట్టు మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. తెలంగాణ విద్యార్థి ప్రపంచంతో పోటీపడేలా తయారు చేయాలన్న సంకల్పంతో ఉన్నత విద్యలో మార్పులు తీసుకొస్తున్నట్టు చెప్పారు. డిగ్రీలో ప్రారంభించే ఈ కోర్సుకు 4 క్రెడిట్స్‌ను ఇస్తున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు.

# నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

### మాతా శిశుసంరక్షణ కేంద్రంలో కెమికల్ రియాక్షన్‌తో చెలరేగిన మంటలు

### పసిపిల్లలతో బయటకు పరుగులు తీసిన బాలింతలు, గర్భిణులు

### కిటికీ అద్దాలను ధ్వంసంచేసి పొగను బయటకు పంపిన ఫైర్ సిబ్బంది

**నల్లగొండటౌన్ సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో వరుస అగ్ని ప్రమాదాలు కలకలం రేపుతున్నాయి. గతంలో నకిరెకల్ ప్రభుత్వ ఆస్పత్రిలోని ఐసియులో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా తాజాగా నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో మాత శిశుసంరక్షణ కేంద్రంలో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం జరిగింది. పసి పిల్లల వార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో బాలింతలు, గర్భిణీలు బయటకు పరుగులు తీశారు. ఉదయం సమయం కావడంతో ఇంకా ఎవరు సరిగా నిద్ర నుంచి తేరుకోనేలేదు. సిలిండర్ ధాటికి పెద్ద శబ్దంతో పొగలు కమ్ముకోవడంతో బాలింతలు, గర్భిణీలు ఇబ్బందులు పడ్డారు. పేషెంట్లు, బంధువులు,కుటుంబ సభ్యులు పసి పిల్లలను చేతులతో మోసుకొని బయటకు వెళ్లారు. కిటికీ అద్దాలను ధ్వంసం చేసి పొగను ఫైర్ సిబ్బందికి బయటకు పంపించారు. ఇదిలా ఉంటే.. నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణపై మొదటి నుంచి విమర్శలు వినిపిస్తుండటం గమనార్హం. సంఘటన స్థలాన్ని టు టౌన్ సిఐ నాగదుర్గ ప్రసాద్, ఎస్‌ఐ నాగరాజు పరిశీలించారు.

**కెమికల్ రియాక్షన్ వల్లనే..**

కాగా జిల్లా కేంద్ర ఆస్పత్రిలో మాతా శిశుసంరక్షణ కేం ద్రంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం కేవలం కెమికల్ రియాక్షన్ వల్లనే జరిగిందని ఫైర్ సిబ్బంది పేర్కొంటున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది జరగలేదని, సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి వచ్చి మంటలను పూర్తిగా ఆపివేసినట్లు తెలిపారు.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రి మాతా శిశు కేం ద్రం సబ్‌స్టోర్ రూంలో సోమ వారం ఉదయం 7.30లకు పొగ వ్యాపించిన సంఘటనపై జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ స్పందించి ఆస్పత్రి సూపరిండెంట్‌తో మాట్లాడి సంఘటన గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిని సందర్శించి మాతా శిశు కేం ద్రం సబ్‌స్టోర్ రూం ను పరిశీలించారు. ఉదయం 7.30 గం.లకు మాతా శిశు కేం ద్రం సబ్‌స్టోర్ రూం నుంచి పొగలు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆస్పత్రి సూపరిండెంట్‌కు వివరించారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రి మాతా శిశు కేం ద్రంలో ఒపిలో పెద్ద ఎత్తున మహిళల క్యూలైన్‌లో ఉండటంతో అదనంగా రెండు, మూడు కౌంటర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆస్పత్రి సూపరిండెంట్‌ను ఆదేశించారు.



**రోగులకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు..**

**ఆస్పత్రి సూపరిండెంట్ లచ్చునాయక్**

ప్రమాదవశాత్తు ఆస్పత్రిలో జరిగిన కెమికల్ రియాక్షన్‌లో రోగులకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఎంసిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని సబ్ స్టోర్ రూంలో ఒక్కసారిగా పొగలు రావడం జరిగిందన్నారు. ముందు జాగ్రత్తగా కిటికి అద్దాలు పగులగొట్టి పొగను బయటకు పంపించామన్నారు. పక్కనే ఉన్న పది బెడ్స్‌లో గర్భిణీలను, పిల్లలను బయటకు తరలించామన్నారు. వారందరు క్షేమంగా ఉన్నారన్నారు. బాత్‌రూం క్లీన్ చేసే సల్ఫ్యూరిక్ ఆసిడ్ 5 ఎంఎం మగ్గులో ఉండగా బ్లీచింగ్ పౌడర్‌తో కలవడంతో మంటలు చెలరేగి పొగ కమ్ముకుందన్నారు. ఆస్పత్రిలో ఎలాంటి షార్ట్ సర్క్యూట్ గానా, సిలిండర్ పేలడం జరగలేదన్నారు.

## భర్తకు విడాకులు.. రెగ్యులర్‌గా గోవా టూర్!

### నైజీరియన్‌తో కలిసి 'లేడీ' డ్రగ్స్ దందా

### గోవాలో తక్కువ ధరకు కొని హైదరాబాద్‌లో అమ్మకం

### నిందితుల నుంచి 52 గ్రాములు కొకైన్, 45 ఎల్‌ఎస్‌డి పిల్స్, 8గ్రాముల హెరాయిన్ పట్టివేత

### లేడీ అనురాధతోపాటు మరో ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** భర్తకు విడాకులు ఇచ్చింది.. మాటిమాటికి గోవా వెళ్తూ చిల్ అవుతూ లగ్జరీ లైఫ్ అనుభవిస్తుంది.. అసలు ఆమెకు ఇంత డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది.. మ్యాటర్ ఏమై ఉంటుందని ఆరా తీస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె గోవాలో పరిచయమైన ఓ నైజీరియన్‌తో కలిసి డ్రగ్స్ దందా నడుపుతున్న బాగోతం బయటపడింది. ఈ మేరకు సోమవారం పక్కాసమాచారంతో రాజేంద్రనగర్ సమీపంలోని మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో సైబరాబాద్ ఎస్‌ఓటి పోలీసులు భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 52గ్రాములు కొకైన్, 45ఎల్‌ఎస్‌డి పిల్స్, 8గ్రాముల హెరాయిన్ సీజ్ చేశారు. మోకీల వద్ద డ్రగ్స్ విక్రయిస్తుండగా పక్కాసమచారంతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనురాధ అనే వ్యక్తితోపాటు మరోఇద్దరిని అరెస్ట్ చేసి ఎన్డీపిఎస్ యాక్ట్‌కింద కేసు నమోదు చేసినట్లు రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ కేసులో కీకలంగా ఉన్న అనురాధ భర్త నుంచి డైవర్స్ తీసుకుందని ..రెగ్యూలర్‌గా గోవా వెళ్తూ ఉంటుందని తెలిపారు. గోవాలో నైజిరియాకు చెందిన జేమ్స్‌తో పరిచయం ఏర్పరచుకుని జేమ్స్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసి ఫ్లైట్, రోడ్డుమార్గంలో నగరానికి తీసుకువస్తుందన్నారు. గోవాలో జేమ్స్ వద్ద గ్రాముకు పదివేలు చొప్పున కొనుగోలు చేసి నగరానికి తెచ్చాక డిమాండ్‌ను బట్టి గ్రాముకు 20నుంచి 40వేలవరకు విక్రయించేదన్నారు. ఈడ్రగ్స్ కేసులో అనురాధకు వరలక్ష్మీ టిఫిన్స్ అధినేత ప్రభాకర్‌రెడ్డి సహకరించినట్లు గుర్తించామన్నారు. ప్రభాకర్‌రెడ్డి ,గుంటూరుకుచెందిన శివ అనే వ్యక్తులు కస్టమర్‌గా ఉంటూ ఫెడ్లర్‌గా మారి అనురాధకు సహకరించారని తెలిపారు. వీరి ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని వీరినుంచి మూడు వెయికిల్స్‌తోపాటు వారి మొబైల్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. వారిఫోన్‌లో ఉన్న కాంటాక్ట్‌ల ఆధారంగా వినియోగదారులు సంబంధించిన వివరాలను ఆరా తీస్తున్నామని వారి నెట్‌వర్క్‌పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామని చెప్పారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.14లక్షల వరకు ఉంటుందని డిసిపి జగదీశ్వర్‌రెడ్డి వెల్లడించారు.




సోమవారం పక్కాసమాచారంతో రాజేంద్రనగర్ సమీపంలోని మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో సైబరాబాద్ ఎస్‌ఓటి పోలీసులు భారీగా స్వాధీనం డ్రగ్స్ ఇన్‌సెట్- నిందితురాలు అనురాధ

## 'దళితబంధు', 'బిసిబంధు' అవినీతిమయం

- సిఎంకు రాసిన బహిరంగలేఖలో

### భువనగిరి ఎంపి వెంకటరెడ్డి ఆరోపణలు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు బిసిబంధు అవినీతి మయంగా మారిందని భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం ఆయన తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకి బహిరంగ లేఖ రాస్తూ కమిషన్లపై నా దగ్గర ఆధారాలు వున్నాయని వాటిని ముఖ్యమంత్రిగారు మీకు పంపిస్తాను అంతేకాదు చట్టపరంగా కూడా పోరాటం చేస్తానని ఆయన హెచ్చరించారు. తిరుమలగిరిలోనే రూ.180 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేస్తే అందులో 60కోట్లు కమీషన్ రూపంలో దళారులపాలైనాయని కొమటిరెడ్డి విమర్శలు చేశారు. అసలైన లబ్దిదారులను కాకుండా బిఆర్‌ఎస్ కార్యకర్తలను ఎంపిక చేశారని దుయ్యబట్టారు. దళితబంధు, బిసి బంధు పథకాల గ్రౌండింగ్‌లో అడ్డు అదుపులేకుండా బిఆర్‌ఎస్ కార్యకర్తలు నాయకులు దోపిడి చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

### వివేకా హత్య కేసు..

## అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ విచారణ వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుకు సంబం ధించి సుప్రీం కోర్టులో సోమవారం జరిగిన విచారణ మూడు వారాలకు వాయిదా పడింది. ఈ కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడం తెలిసిందే. ఈ బెయిల్‌ను రద్దు చేయాలని వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది. ఈ కేసులో సు నీతా రెడ్డి తరపున వాదిస్తున్న సుప్రీం కోర్టు సీనియర్ సిద్దార్థ లూథ్రా ఎపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేసు విషయంలో బిజీగా వుండడంతో తా ను రాలేక పోతున్నట్లు సమాచారం అందించారు. దీంతో ఈ కేసును మూడు వారాల పాటు వాయిదా వేయాల ని సునీతా రెడ్డి సుప్రీం కోర్టును కోరారు. సునీతా రెడ్డి వినతిని పరిగణ లోకి తీసుకున్న సుప్రీం కోర్టు అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు కేసును మూడు వారాల పాటు వాయిదా వేసింది.

**ఉదయ్‌కుమార్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్**

ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వుండి చంచల్‌గూడ జైల్లో వున్న ఉదయ్ కుమార్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై సోమవారం నాడు నాంపల్లి సిబిఐ కోర్టులో వాదనలు ముగిశాయి. దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ తీర్పును ఈ నెల 13వ తేదీన వెలువరిస్తామని సిబిఐ కోర్టు పేర్కొంది. వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డి ఏ 6 నిందితుడుగా వుండడం తెలిసిందే. తన భార్య గర్భవతిగా వుందని, ఆమెను చూసుకునేందు కుగానూ తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని అతను సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా అతని తరపు న్యాయవాది దీనిపై వాదనలు వినిపించారు. అయితే ఉదయ్‌కుమార్‌రెడ్డికి బెయిల్ ఇవ్వ రాదని సిబిఐ తరపున వాదించిన న్యాయవాది కోర్టును కోరారు.

## అగ్నిపథ్‌తో దేశభద్రతకు ముప్పు

### ఎంపి కెప్టెన్ ఉత్తమ్

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకం వల్ల దేశ భద్రతకు పెను ప్రమాదం కలిగి వుంటుందని మాజీ టిపిసిసి అధ్యక్షుడు ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మాజీ సైనికుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ మాజీ సైనికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎపుడూ ముందు వుంటుందని అన్నారు. దేశం కోసం సైనికుడిగా పనిచేసినందుకు గర్వంగా వుందని ఆయన అన్నారు. అగ్నిపథ్ వల్ల సైనిక నియమాకాలకు నిరుద్యోగులు ఉత్సాహం చూపరని అన్నారు.

## లోక్అదాలత్‌లో 2104 ఎఫ్‌ఐఆర్‌లు, 88034 ఇ -పెట్టి కేసుల పరిష్కారం

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 2104 ఎఫ్ఐఆర్ కేసులతో పాటు 88034 ఈ పెట్టి కేసులు, 2491 విపత్తుల నిర్వహణ కేసులు, 4314 రవాణా కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ మేరకు సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. జోన్ల వారిగా పరిశీలిస్తే సెంట్రల్ జోన్‌లో 226 ఎఫ్ఐఆర్‌లు, 7858 ఈ పెట్టి కేసులు, తూర్పు మండలంలో 357 ఎఫ్ఐఆర్‌లు, 16200 ఈ పెట్టి కే సులు, ఉత్తర మండలంలో 188 ఎఫ్ఐఆర్‌లు, 7785 ఈ పెట్టి కేసులు, దక్షిణ మండలంలో 330 ఎఫ్ఐఆర్‌లు, 22988 ఈ పెట్టి కేసులు, పశ్చిమ మండలంలో 401 ఎఫ్ఐఆర్‌లు, 10922 ఈ పెట్టి కేసులు, దక్షిణ, తూర్పు మండలంలో 354 ఎఫ్ఐఆర్‌లు, 11912 ఈ పెట్టి కేసులు, దక్షిణ, పశ్చిమ మండలంలో 214 ఎఫ్ఐఆర్‌లు, 12860 ఈ పెట్టి కేసులు, మహిళా భద్రతా విభాగంలో పది ఎఫ్ఐఆర్‌లు,, సైబర్ క్రైంలో 23 ఎఫ్ఐఆర్‌లు, సిసిఎస్‌లో ఒక ఎఫ్ఐఆర్ పరిష్కారం అయ్యిం ది. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యిందని గజారావు భూపాల్ తెలిపారు.

# సర్వర్‌డౌన్‌తో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

### 3నుంచి 4 వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ రేపటికి వాయిదా

### కెవైసి వెరిఫికేషన్‌కు అడ్డుపడిన సాంకేతిక లోపం

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా కంప్యూటర్ సర్వర్‌లో సాంకేతిక లోపాలు తలెత్తడంతో భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు అంతరాయం కలిగింది. రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన క్రయ విక్రయదారులు తీవ్ర అనిశ్చితికి గురైనారు. కెవైసి రీడింగ్ చేసే సర్వర్ డౌన్ అయింది. ఈ విషయం చాలా సేపటి వరకు అధికారులు గుర్తించలేదు. బయోమెట్రిక్ లాగిన్ సంబందించి సాంకేతిక లోపం తలెత్తింది. రిజిస్ట్రేషన్ అధికారులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఒక దశలో కొంత మంది అసహనం కూడా వ్యక్తం చేశారు. సోమవారం స్లాట్ బుక్ చేసుకున్న సుమారు 3నుంచి నాలుగు వేల డాక్యుమెంటు దారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో మంగళవారం రిజిస్ట్రేషన్ చేయడానికి అధికారులు అనుమతి ఇచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సుమారు 14 సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున బారులు తీరి నిలిచారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 1500డాక్యుమెంట్లు రిజిస్రేషన్ చేయడానికి వీలు లేకుండా పోయిందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సేవలు నిలిచిపోవడానికి సర్వర్ డౌన్ అని అధికారులు చెప్పడంతో స్లాట్ బుక్ చేసుకొని వచ్చిన వారు తీవ్ర ఆందోళన చెందారు. కరీంనగర్ జిల్లాలో రెండు కోట్ల ఆదాయం ఈ రోజు రావాల్సింది ఖజానాకు రాలేదు. రేపు స్లాట్ కొత్తగా మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుందేమోనని వారు అనిశ్చితి చెందరారు. ఉదయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా సర్వర్‌డౌన్‌లోడ్ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు వంద కోట్ల రూపాయల ఆదాయం ఈరోజు పొందలేకపోయింది. కెవైసి సర్వర్ డౌన్‌లోడ్ కావడంతో ఆధార్ రీడింగ్ చేయలేకపోవడంతో రిజిస్ట్రేషన్ జరగలేదని అధికారులు తెలిపారు.ఆదిలాబాద్ నిర్మల్ జగిత్యాల కోరుట్ల సూర్యపేట జిల్లాలో కోదాడ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో భూముల క్రయవిక్రయ సేవలు నిలిచిపోయాయి. సెప్టెంబర్ 11న పొద్దున నుంచి సర్వర్ డౌన్‌తో సేవలు ఆగిపోయాయి. రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో కనీస వసతులు లేకవడంతో మహిళలు ఇబ్బంది పడ్డారు.మంగళవారం రిజిస్ట్రేషన్‌లకు అనుమతి ఇస్తామని అధికారులు తెలపడంతో ఊపిరి తీసుకున్నారు వినియోగదారులు

## ఐ సెట్ కౌన్సెలింగ్‌కు 31,514 మంది దరఖాస్తు

### నేటితో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి


### రేపటి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి సోమవారంతో గడువు ముగిసింది. గడువు ముగిసే సమయానికి 31,514 మంది దరఖాస్తు చేసుకున్నట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించిన అధికారులు నేటి(మంగళవారం) వరకు చేపట్టనున్నారు. వెబ్ ఆప్షన్లకు రేపటి(బుధవారం) వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 17న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 5844 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు.

## ఎంసెట్(బైపిసి) కౌన్సెలింగ్‌లో 97.92 శాతం సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంసెట్(బైపీసీ) కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించి మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీట్లలో 97.92 శాతం సీట్లను కేటాయించినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 91,906 మంది ఎంసెట్‌లో క్వాలిఫై అయ్యారు. వారిలో రాష్ట్ర వ్యాప్తంగా 18,230 మందికి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. బీ ఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎంసెట్(బైపీసీ)-2023 కౌన్సెలింగ్ ద్వారా చేపడుతున్న విషయం తెలిసిందే.

# పబ్‌లో అశ్లీల నృత్యాలు.. టాస్క్‌ఫోర్స్ దాడిలో గుట్టురట్టు



ఎస్ఆర్‌నగర్‌లో అశ్లీల నృత్యాలు సాగుతుండగా టాస్క్‌ఫోర్స్ దాడిలో పట్టుబడిన నిందితులు, డ్యాన్సర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** నగరంలోని ఎస్ఆర్ నగర్‌లో గల ఓ బార్ అండ్ పబ్‌లో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అశ్లీల నృత్యాలు, ఇతర అడ్డగోలు వ్యవహారాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో పాటు అశ్లీల నృత్యాలు చేస్తున్న వారిని కటకటాల్లో నెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు సోమవారం మీడియాకు వెల్లడించారు. ఎస్ఆర్ నగర్‌లోని హంటర్ రెస్ట్రో బార్ అండ్ పబ్‌లో కొంత కా లంగా నిబంధనలకు విరుద్దంగా పది మంది మహిళా డ్యాన్సర్ల చేత నిర్వాహకులు ఒంటిపై చింపిరి దుస్తులతో అశ్లీల నృత్యాలు చేయిస్తూ మద్యం తాగేందుకు వచ్చే వారిని రెచ్చగొట్టే విధంగా వ్యవహరించసాగారు. ఇదే సమయంలో ఇంకొందరు 16 మంది పురుషులు మహిళా డ్యాన్సర్లతో కలిపి తమ శరీరాలను ఇష్టానుసారం అశ్లీల ంగా ప్రదర్శించసాగారు. దీంతో పాటు పబ్‌లో నిబంధనలకు విరుద్దంగా ఎక్కువ ధ్వని వచ్చేలా చేస్తున్నారు. దీనివల్ల చుట్టుపక్కన గల వారికి తీవ్ర ఇబ్బందులు కలు గుతున్నాయి. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం రాత్రి దాడిచేసింది. ఈ సందర్భంగా పబ్ యజమాని కూకట్‌పల్లికి చెందిన కృష్ణారావు (38)తో పాటు ఈవెంట్ ఆర్గనైజర్‌గా వున్న ఖైరతాబాద్ వాసి ఒమర్ బిన్ అబ్దుల్లా (43), క్యాషియర్‌గా వున్న సోమాజిగూడ వాసి సిద్దార్థ (36), డిజె ప్లే బాయ్‌గా వున్న ముషీరాబాద్ వాసి కృష్ణ (25)ను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి ఒక లాప్ టాప్, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. వీరితోపాటు అశ్లీలంగా నృత్యాలు చేసిన వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఎస్ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు.

వార్త


స్వర్గాన్ని నరకంగా, నరకాన్ని స్వర్గంగా మార్చగలది మనసు ఒక్కటే.

-జాన్ మిల్టన్

# కష్టాల కారడవుల్లో గిరిపుత్రులు

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరోపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్ధాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపునిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు రకరకాల వ్యాధుల బారినపడుతున్నారు. అన్నింటికంటే మించి భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాదిమంది ఆదివాసి బాలలు రేచీకటి, గ్లోకోమా, కాటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో క్రమేణా అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. నర్సీపట్నంరీజియన్లో కళ్ల అత్యంత ప్రధానమైనవి. అవే మనుషులను క్రమేణా అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ వారికి కనీస వైద్య సదుపాయాలు లేవనే చెప్పాలి. వీటన్నింటి కంటే మించి రోడ్డు సౌకర్యం లేకపోవడం వారిపాలిట శాపంగా పరిణమిస్తున్నది. ఇప్పటికీ కూడా అత్యవసర పరిస్థితుల్లో డోలి కట్టి మనుషులను రోగులను మోసుకుపోవాల్సిన దుస్థితి నుంచి ఇంకా బయటపడలేదు. గతవారంలో నిండుగర్భిణి అయిన ఒక స్త్రీ ప్రసవసమయం ముందుగా రావడంతో మరోదారిలేక వైద్యసదుపాయం అందే అవకాశంలేక డోలి కట్టి వాగులు, వంకలు దాటుకుంటూ అడవి మార్గంలో తీసుకురావాల్సిన పరిస్థితి. ప్రాణాలకు తెగించి యువకులు ఆ మహిళను మోసుకుంటూవచ్చి సకాలంలో ఆస్పత్రికి చేర్చడంతో వైద్యసదుపాయం అంది గండంనుండిబయటపడింది. వైద్యసదుపాయం అందక ప్రాణాలు కోల్పోయిన వారెందరో ఉన్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడ చూసినా ఆదివాసుల జీవన విధానంలో సారూప్యత కన్పిస్తుంది. భూమి, వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంటుంది. సంప్రదాయం, సంస్కృతి తమ చుట్టూ ఉన్న అడవి, వనరులతోనే వారి జీవనం పెనవేసుకుపోయి ఉంటుంది. 2001 జనాభా లెక్కలప్రకారం మన దేశంలో దాదాపు ఎనిమిదిన్నరశాతంపైగా ఆదివాసి జనాభా ఉంది. మొత్తం ఆ జనాభాలో నలభైఆరు రకాల ఆదివాసి తెగలుండగా ఇందులో 92శాతంపైగా అటవీ ప్రాంతాల్లోనే వ్యవసాయం, అటవీ ఉత్పత్తులపైనే జీవిస్తున్నారు. మిగతా దేశాలతో పోలిస్తే ప్రపంచంలోని ఆదివాసుల జనాభా మనదేశంలోనే ఎక్కువగాఉంది. రాజ్యాంగం పదవ భాగంలోని ఐదు,ఆరు షెడ్యూల్లో ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల సంరక్షణకోసం నిర్దేశించబడ్డాయి. ఐదో షెడ్యూల్లో తెలుగు రాష్ట్రాలతోపాటు బీహార్, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లోనే గిరిజనులు అధికంగా నివసించే ప్రాంతాలు ఉన్నాయి. మేఘాలయ, మిజోరం, త్రిపుర, నాగాలాండ్ ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలు ఆరో షెడ్యూల్‌లో ఉన్నాయి. గిరిజనులు పూర్వంనుంచి ఉన్న సంప్రదాయ హక్కులను భవిష్యత్తులో స్వేచ్ఛగా అనుభవించేలా చూడటానికి షెడ్యూల్డ్ తెగలుగా పరిగణించే ప్రాంతాలను అభివృద్ధిచేసే గిరిజనుల ఆర్థిక,విద్య,సామాజికప్రగతిపై ప్రత్యేక శ్రద్ధచూపడానికి ఈ ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించారు. ప్రత్యేక పాలన వ్యవస్థతో పటిష్టమైన చట్టాలతో ఆదివాసులను దోపిడీనుంచి కాపాడేందుకు ఈ షెడ్యూల్స్ ఉపయోగ పడతాయని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. వాటి ఆధారంగానే దేశంలో ఆదివాసుల సామాజిక అభివృద్ధికిప్రత్యేక చట్టాలను ప్రవేశపెట్టారు. కానీ అవి త్రికరణశుద్ధిగా అమలుకు నోచుకోకుండా పోయాయి.ఇతర విషయాలు ఎలావున్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యంచేయడం మాత్రం క్షమార్హంకాదు. వైద్య,విద్యవిషయాల్లో చివరకు వారికి కేటాయించిన నిధులు అందేలా చూడటంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి గిరిజనులకు కేటాయించిన నిధులు అక్రమార్గం పట్టకుండా ఉండేందుకు 1970లో సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటుచేశారు.ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాకభీమ్‌రావును గిరిజనసంక్షేమమంత్రిగా నియమించారు.ఆయన మంత్రిగా పదవిబాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలన పడివున్న హేమండార్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు.అప్పటికే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలను ఏర్పాటుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏలద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించడం ఆరంభించారు.భవనాలను నిర్మించారు. ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు.డాక్టర్లను, కిందిస్థాయి ఉద్యోగులను నియమిస్తున్నారు. కానీ వారిని అక్కడికి పంపడంలో నేటికీ శ్రద్ధ చూపడం లేదనేచెప్పొచ్చు. ఆదివాసులకు అందుబాటులో ఉంచలేకపోతున్నారు. దీనికితోడు సర్కారు అందిస్తున్న మందులుకూడా నాణ్యతలేనివి కావడంతో రోగాలు తగ్గక,నమ్మకం సన్నగిల్లి గిరిపుత్రులు నాటువైద్యంవైపు మొగ్గు చూపుతున్నారు.పర్యవసానంగా, వేర్లతో వచ్చిరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఇప్పటికే వారికి కేటాయిస్తున్న నిధులు,వివిధ గ్రాంట్లద్వారా వస్తున్న వైద్య కాలు అంతగా అమలుకు నోచుకోవడం లేదు. పాలకులు వెచ్చిస్తున్న వేలాదికోట్ల రూపాయల్లో నాలుగోవంతువారికి చేరినా ఈపరిస్థితి దాపురించే అవకాశాలు లేవు. రాజకీయాలకు అతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా విద్య,వైద్యం వంటి కనీస సదుపాయాలు అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### విస్తరిస్తున్న డెంగ్యూ

హైదరాబాద్ నగరంలో దాదాపు ఒక కోటినలభై లక్షల జనాభా ఉంది. ఇందులో చాలాచోట్ల మూసీనదితీరంలో ఎక్కువ మురికివాడల్లో అతి నిరుపేదలు జీవిస్తున్నారు. ఈ మధ్య అకాల వర్షాల కారణంగా పరిసర ప్రాంతాల్లో వరద నీరు చేరడం, డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు డెంగ్యూవ్యాధి బారినపడుతున్నారు. ఎయిర్‌కూలర్స్, వాష్‌బేసిన్, సింకులు అపరిశుభ్రంగా ఉండటంవలన డెంగ్యూ దోమలకు నిలయమవుతున్నాయి. ప్రతిరోజు ఆస్పత్రుల్లో డెంగ్యూ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది. సహజంగా పగటిపూట కుట్టే దోమలతో డెంగ్యూ వ్యాధివస్తుంది. డెంగ్యూవలన విపరీత జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు, రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గడం జరుగుతుంది. ఒక్కొక్కసారిబిపితగ్గి రక్తస్రావం జరిగేప్రమాదముంది. కావున డెంగ్యూ లక్షణాలుఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. డెంగ్యూ నివారణకు ఇంట్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. చికిత్సకన్నా నివారణమేలు అనే సూత్రాన్ని పాటిస్తూ దోమలు ఇంట్లోకి రాకుండా చూడాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### మట్టి విగ్రహాలను పూజిద్దాం

వినాయక చవితి పండుగకు ఊరూవాడ సిద్ధమవుతోంది. పండుగ సందర్భంగా మట్టిగణపతి విగ్రహాలనే వాడాలని హైకోర్టు వ్యాఖ్యానించినా, పలు స్వచ్ఛంద సంస్థలు ఎంతగా ప్రచారం చేస్తున్నా ఉత్సవ కమిటీ సభ్యులు ఆ దిశగా ఆలోచించడం లేదు. పర్యావరణంతోపాటు నీటి వనరులను కలుషితం చేసే ప్లాస్టర్ ఆఫ్‌పారిస్‌తో తయారీ చేయబడి రసాయన రంగులతో అందంగా కనిపించే గణేష్ విగ్రహాల ఏర్పాటువైపే మొగ్గు చూపుతున్నారు. ఈరకమైన విగ్రహాలను నీటివనరుల్లో నిమజ్జనం చేస్తే జలం కలుషితంకావడం, జలచరాలు మృత్యువాతపడటమే కాక వాటిపై ఆధారపడిన ప్రజలకు రోగాలు వస్తున్నాయి. మట్టిగణపతి విగ్రహాల వాడకం అవశ్యకతపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రచారం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పర్యాటక కేంద్రంగా మార్చాలి

ప్రకాశం జిల్లాలో ఉన్న కంభం చెరువును మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. చెరువులో నీళ్లున్న సమయంలో బోటింగ్ సౌకర్యాన్ని కల్పించాలి. చెరువు ప్రాంతంలో చిన్నపిల్లలు ఆడుకునే వస్తువులను సమకూర్చాలి. మానవ నిర్మిత చెరువు అవశ్యకతను ప్రభుత్వం గుర్తించి ఈ చెరువు మరింత అభివృద్ధి చెందడానికి నిధులు విడుదల చేయాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### డిఎస్సి పోస్టులు పెంచాలి

ఇటీవల తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సి 2023 ప్రకటన నిరుద్యోగులకు తీవ్ర నిరాశను కలిగించింది. ఎంతోకాలం నుండి వేచి చూస్తున్న శిక్షణ పొందిన అభ్యర్థులు ఎన్నోడబ్బులు వెచ్చించి కోచింగ్‌సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. తమకు ఉద్యోగం రాదనే సంఘర్షణలో ఉన్నారు. ఇంతకు ముందు ప్రభుత్వం 13వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తాననిచెప్పింది. ప్రస్తుతం నోటిఫికేషన్లో మాత్రం కేవలం ఆరువేల పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటన ఇచ్చింది. ఇది ముమ్మాటికీ నిరుద్యోగులకు అన్యాయమే. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మొత్తం ఖాళీలతో డిఎస్సి నిర్వహించాలి. అంతేకాకుండా డిఎస్సి పరీక్ష రాబోయే అభ్యర్థులకు ఒక్కొక్కపోస్టుకు రుసుము వెయ్యిరూపాయలుగా నిర్ణయించడం మరీ దారుణం. విద్యాశాఖ వెంటనే స్పందించి రుసుమను తగ్గించాలి. నిరుద్యోగులపట్ల సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలి.

-వై.చంద్రకాంత్‌గౌడ్, సిద్ధిపేట

### 'కారు' వెలుగులు మరోసారి విరజిమ్మేనా?

ఒకప్పుడు అర్థాకలితో పేదరికంతో అలమటించిన తెలంగాణ నేడు ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో రాష్ట్రంలో సంక్షేమ వెలుగులు విరజిమ్ముతున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం రాజ్యం అనగా ప్రభుత్వ శ్రేయోరాజ్య భావనను కలిగి ఉండాలి. ఆ మేరకు పేర్కొన్న సూత్రాలను అక్షరాల అమలు చేస్తోన్న ప్రభుత్వంగా గులాబీ సర్కారు ఉంటోంది. చరిత్రను మలుపు తిప్పడంతోపాటు చరిత్రలో తనకుంటూ కొన్ని పేజీలు లిఖించుకున్న నిండైన మనసు, గుండె ధైర్యం ఉన్న నాయకుడిగా సిఎం కెసిఆర్ ఉంటారు. విద్య,వైద్య, సాగు, తాగు నీటి రంగంలోనే కాదు ప్రతి రంగంలోనూ దాదాపుగా ప్రగతి సాధించారు. ఈ క్రమంలోనే సిఎం కెసిఆర్ రాజకీయంగా సంచలనాలు సృష్టించడంలోనూ ముందుంటారు.

-కె.బాపురావు, హైదరాబాద్

### చట్టం దృష్టిలో అందరూ సమానమే

స్కిల్ కుంభకోణం కేసులో ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు అరెస్టు కావడం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనానికి దారితీసింది. 40ఏళ్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయాలనుశాసించిన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు రూ. 371కోట్ల ప్రజాధనాన్ని నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీలకు తరలించారని కమిషన్లు పోను తిరిగి 241 కోట్లు ఆయనకే చేరాయని, అందుకు స్పష్టమైన ఆధారాలు దొరికినందునే ఆయనను అరెస్టు చేశామని సిబిఐ వారు తేల్చి చెప్పారు.

-బి.మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇండియా- భారత్ పేర్లు ఒక దేశానివే!

*రాజ్యాంగం ప్రకారం ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' వాడుకలో ఉందన్న సంగతి గుర్తించాలి. ఈ వాడుక ఇంటర్నల్, ఇంటర్ నేషనల్ డాక్యుమెంట్ల విషయంలో జరుగుతున్నదనేది వాస్తవం. ఇంగ్లీషులో ప్రచురించే గెజిట్‌ను(గెజిట్ ఆఫ్ ఇండియా -హిందీలో 'భారత్ కా రాజ్‌పత్ర' అని అంటారు. ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' అనే సంప్రదాయాన్ని దేశం ఎందుకు కాదనాలి? ఇది రాజ్యాంగపరంగా తెలివైన నిర్ణయంగా గుర్తించాలి. ఇప్పుడు మార్పుకోరుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విజ్ఞులు ఆలోచించాలి. ప్రధానమంత్రి మోడీ సావధానంగా ఆలోచించి నిర్ణయంతీసుకొనే విషయం సార్వత్రిక ఎన్నికల తర్వాత వచ్చేప్రభుత్వానికి వదిలేయడం సముచితం! మళ్లీ ప్రధానమంత్రిగా మోడీయే రావచ్చు. ఎన్డీయే ఆ విశ్వాసాన్ని ఉంచుకోవాలి.*



రావులపాటి సీతారాంరావు

ఎన్నికలు దగ్గరపడితే రాజకీయ నాయకులకు సమస్యలు ఎక్కడి నుంచో పుట్టుకొస్తాయి. బలాబలాలు తేల్చుకొనే సందర్భం దొరుకుతుంది. ఓటర్లకు చేరువకావడానికి అవకాశాలు ఆ విధంగా లభిస్తాయి అని అనుకుంటారు. హఠాత్తుగా పుట్టిన సమస్య. అందుకే ఎన్నికల తర్వాత చడీచప్పుడు లేకుండా కనుమరుగవుతుంది. ఇండియా పేరు ఉండాలా, భారత్ అని పిలవాలా అన్నది అలాంటి సమస్యగా భావించాల్సిన అవసరం లేదేమో! ఎన్నికల నేపథ్యంలో విశ్లేషకులు ఆ విధంగా వార్తలను పత్రికల ద్వారా, సోషల్ మీడియా ద్వారా వ్యాపింపచేస్తున్నారనే అభాండం ఎప్పటి మాదిరి వారిమీద వేసే అవకాశం లేదు. భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అధికారికంగా ఇండియాను భారత్ అని ప్రభుత్వపరంగా విడుదల చేసే ఆహ్వానాలలో, ప్రకటనలలో, డాక్యుమెంట్లలో వాడాలని నిర్ణయించటంతో ఈ సమస్య కాని సమస్య వెలుగు చూసింది. ఇండియా అన్న పేరుతో విపక్షపార్టీలు తమ కూటమిని పిలవాలని నిర్ణయించిన తర్వాత 'ఇండియా వద్దు భారత్ ముద్దు' అనే విధానంలో త్వరితగతిన అధికారిక కమ్యూనికేషన్లు విడుదల కావడంతో రాజకీయ వేడి ఈ పేర్ల మీద తారాస్థాయికి చేరుకుంది. మా కూటమికి ఆ పేరు పెట్టడంతో ఇండియా పేరును భారత్‌గా జనంలోకి ఎన్నికల వేళ తీసుకొని వెళ్లి, పైచేయి సాధించి మా కూటమి పేరును సోదిలో లేకుండా చేయాలని అధికార పక్షం భావిస్తున్నదని విపక్ష నాయకుల వాదన! అదేంలేదు. భారత దేశాన్ని 'భారత్‌గా పిలవటంతో తప్పేమిటి? ఇండియా దటీజ్ భారత్' అని రాజ్యాంగం మొదట్లోనే ఉందిగా! ఇండియా ఇంగ్లీషు పేరును ధ్వనింప చేస్తున్నది. 'భారత్' స్వచ్ఛమైన హిందూ దేశాన్ని తలపించే విధంగా ఉందని ప్రజల నమ్మకం అని బిజెపి అధికార పక్షంగా భావిస్తున్నది. నిజానికి భారత్ అనే పేరుదేశంలో మారుమూల్లాలోనే కాదు దేదీప్యమానంగా, ఉజ్వలంగా భారతీయుల గుండెల్లో కూడా ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆ సందేహం ఎవరూ పడనవసరం లేదు. రాజ్యాంగం 'ఇండియా దటీజ్ భారత్' అన్న పేరునే నమోదు చేసి సందర్భాన్ని బట్టి ఏది అవసరమనుకుంటే ఆ పేరుతో పిలవడటానికి దేశ ప్రజలు అలవాటు పడ్డారు. ఇండియా-భారత్ రెండూ ఒకే వరలో ఇమడలేవు అన్న తీరును భారతీయ జనతాపార్టీ ఎందుకు భావిస్తున్నదో చాలా మందికి మింగుడు పడటం లేదు. ఇండియా అన్న పేరును విదేశీయులు మన దేశం మీద రుద్దారు కాబట్టి అది భారతీయ సంస్కృతికీ, గౌరవానికీ భంగం కలిగిస్తున్నది. అందువల్ల మన దేశానికి ఆ పేరు సరిపోదు. అదే 'భారత్' అన్న పేరుతో పిలవటం అలవర్చుకుంటే మన ప్రాచీన, సనాతన సంస్కృతికి ముడిపడిన తీరును ఆ పేరు ప్రతిబింబించడంతోపాటు ఆధునిక, భౌగోళిక, ఆధ్యాత్మిక పరిస్థితులకు అద్దంపడ్తుంది అనే వాదనను కొత్తగా తెరమీదకు తెస్తున్నారు. నిజానికి భారత్ అన్నా, ఇండియా అన్నా నిర్మాణం, ఆధునిక ప్రయాణం చేస్తున్న దేశాన్ని గుర్తు తెచ్చేవే! అలాంటి పరిస్థితుల్లో ఇండియాను విడదీసి 'భారత్'ను చూపించడం వల్ల భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబించే మన ప్రజల భవితవ్యానికి అనవసరపు అడ్డంకులు సృష్టించడం అవుతుందా అన్నది కూడా ప్రభుత్వంతోపాటు విపక్షాలు ఆలోచించాల్సిన సందర్భంగా గమనించకతప్పదు. పేరులో పెన్నిధి ఎప్పుడు ఉంటుందంటే దేశం భోగభాగ్యాలతో తులతూగుతూ, పేదరికం రూపుమాపి ప్రతి




వ్యక్తి జీవితం గౌరవప్రద జీవితంతో విరాజిల్లేట్లు చేసినప్పుడే! రాజకీయ పార్టీలు ఆ పనిలో నిమగ్నమవుతే బాగుంటుందేమో! ఇండియా పేరు గౌరవాన్ని తుడిచిపెట్టదు. భారత్ పేరు కొత్తగా కిరీటంతో శోభాయమానంగా వికసింపచేయదు. ఇండియా పేరుకు కిరీటం తీసేసినా భారత్ పేరుకు కొత్తగా కిరీటం పెట్టినా, సామాన్యుని స్థితిగతులు, జీవన సరళిలో మార్పు లేకుండా ఈ పేరు ఉంటే గౌరవ భంగం ఆపేరు వుంటే గౌరవప్రదం అని ఒకరినొకరు కలహాల కాపురం చేస్తే ఏ పేరుకైనా ఏమున్నది గర్వకారణం? చాలా సంవత్సరాల నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 'భారత్' అన్న పేరుతో దేశాన్ని పిలవాలని కోరుతూనే ఉంది. దాన్ని విపక్షాలు ఇండియా పేరు కూటమికి పెట్టి విభేధించడమే పనిగా పెట్టుకోవడంతో బిజెపి భారత్ పేరు విషయంలో తొందరపడుతుందా అన్న భావన కూడా చాలా మంది విజ్ఞులకు కలుగుతున్నది. ప్రభుత్వం పేరు విషయం కాకుండా దేశ ప్రగతి సాధించిన ఆధునిక విజ్ఞానం, పారిశ్రామికంగా ముందు వరుస దేశాల్లో ఉన్నతీరు, చంద్రయాన్- త్రీ లాంటి విషయాల్లో ప్రదర్శించిన సాంకేతికతను ప్రభుత్వపరంగా ముందుకు తెచ్చి విపక్షాల బలహీనతను ప్రజల ముందుకు తీసుకొని వస్తే ప్రభుత్వం హుందాతనం గొప్పగా ఉండేది. ఇండియా పేరు విపక్షాల కూటమి పెట్టుకున్నంత మాత్రాన వారు రాజ్యంలోకి వస్తారనుకోవడం ఊహాజనితమే! ప్రజలు బిజెపి ప్రభుత్వం మీద విముఖత ప్రదర్శిస్తేనే అలాంటి ఊహలకు రెక్కలువచ్చేవి. కేవలం కర్ణాటకలో గెల్చినంత మాత్రాన కాంగ్రెస్ అన్నివిపక్షాలను కూడగట్టి రాజ్యాధికారం దిశగా వెళ్లే స్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు నమ్మటం లేదు. ఒకవేళ సమన్వయం చేసుకొని, విపక్షాలను ఇండియా పేరుతో ఏర్పడిన కూటమికి నాయకత్వం వహించి విజయాన్ని సాధించడానికి అవకాశాలు ఉన్నవనుకోటంలో తప్పులేదు. కాని పూర్తిగా(ఎన్డీయే) బిజెపిని ఓడించే స్థితికి చేరిందని ఎవరూ ప్రస్తుతం విశ్వసించడం లేదు. బిజెపి అందుకే ఈ సమస్యను ముందుకు తీసుకొని వచ్చి బలహీనతను ప్రదర్శించుకోవాల్సిన అవసరం లేనేలేదని దృఢంగా ఉంది. ఈ వ్యవహారం ఇంతవరకుదేశ శ్రేయస్సు దృష్ట్యా బిజెపి పార్టీగా తీసుకొని రాకుండా ఉంటే బాగుండేది. ఒకవేళ పేరును 'భారత్'గా స్థిరపర్చదల్చుకున్నట్లయితే దేశ ప్రజలను మానసికంగా సిద్ధపరిచి ఆ పేరువల్ల రాబోయే ప్రయోజనాలను బలంగా చెప్పిన తర్వాతనే ప్రభుత్వం అలాంటి నిర్ణయానికి ప్రజామోదం పొందినట్లయితే ప్రజాస్వామ్య విలువలకు పేరుమార్పు సమకూర్చే ప్రయోజనానికి హుందాతనం అబ్బేది. భారతదేశం అవతల కూడా భారతీయులు చాలా దేశాల్లో ఉన్నారు. వారు కూడా దేశప్రగతిని మనసా వాచా కోరుతున్నారు.'ఇండియా దటీజ్ భారత్' అనిరాజ్యాంగం స్పష్టంగా నిర్వచించిన తర్వాత రాబోయే ఎలక్షన్లలో కాకపోయినా తర్వాత వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పేర్లమార్పిడే సమస్యగా మారుతుందేమోనని అనవసర సందేహాలు ఏర్పడుతున్నాయి. అవకాశం రాజకీయులు మనసారా కల్పిస్తే ఇండియా-భారత్ రెండు పేర్లూ భారతీయులు ఉంచుకోవడం సమంజసం అని చాలామంది భావిస్తున్నారు. రాజ్యాంగం 58వ సవరణ ప్రకారం హిందీ వెర్షన్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఈ సవరణ 1987లో ప్రవేశపెట్టారు. రాజ్యాంగం ఆర్టికల్ 1 (1) 'ఇండియా దటీజ్ భారత్ షల్ బి ఏ యూనియన్ ఆఫ్ స్టేట్స్' అని చెప్పింది. ఇంగ్లీషు భాషతోపాటు 'భారత్ కా సంవిధాన్' అని హిందీ వెర్షన్ కూడా పొందుపర్చటం జరిగింది. 'భారత్ అర్థార్ ఇండియా రాజ్యోంకా సంఘ్' అర్థార్ అంటే ఇంగ్లీషులో 'ద టీజ్'. హిందీ వర్షన్‌లో 'భారత్'కు ప్రాధాన్యత ఇచ్చారు. దీనివల్ల రాజ్యాంగం ప్రకారం ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' వాడుకలో ఉందన్న సంగతి గుర్తించాలి. ఈ వాడుక ఇంటర్నల్, ఇంటర్ నేషనల్ డాక్యుమెంట్ల విషయంలో జరుగుతున్నదనేది వాస్తవం. ఇంగ్లీషులో ప్రచురించే గెజిట్‌ను(గెజిట్ ఆఫ్ ఇండియా -హిందీలో 'భారత్ కా రాజ్‌పత్ర' అని అంటారు. ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' అనే సంప్రదాయాన్ని దేశం ఎందుకు కాదనాలి?ఇది రాజ్యాంగపరంగా తెలివైన నిర్ణయంగా గుర్తించాలి. ఇప్పుడు మార్పుకోరుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విజ్ఞులు ఆలోచించాలి. ప్రధానమంత్రి మోడీ సావధానంగా ఆలోచించి నిర్ణయంతీసుకొనే విషయం సార్వత్రిక ఎన్నికల తర్వాత వచ్చేప్రభుత్వానికి వదిలేయడం సముచితం! మళ్లీ ప్రధానమంత్రిగా మోడీయే రావచ్చు. ఎన్డీయే ఆ విశ్వాసాన్ని ఉంచుకోవాలి. ●

# సేంద్రియ వ్యవసాయమే సేద్యానికి రక్ష!


గడీల సుధాకర్‌రెడ్డి

పంతొమ్మిదివందల తొంభైకిముందు అధికశాతం వ్యవసాయం దాదాపు నూటికి నూరుశాతం సేంద్రీయ వ్యవసాయమే. అప్పుడు సేద్యకుల ఆత్మహత్యలు అరుదు. దాదాపు లేనేలేవు. గ్రామగ్రామాన ప్రతిరైతు పెరటి తోటలు పెంచడం ఆనవాయితీగా ఉండేది. పెరటి తోటలో ప్రధాన పంట అల్లం, పసుపుతోపాటు అన్నిరకాల తీగజాతి కూరగాయలు ఇతర కూరగాయలు ఆకు కూరలు మొదలగునవి కాకుండా దుంపజాతి కూరగాయలు విరివిగా సేంద్రియ పద్ధతి ప్రకారం పండించేవాళ్లు. అంటే రసాయన ఎరువులు, పురుగుమందులు, కలుపు మందులు లేకుండా నాటు విత్తనాలతో పంటలు పండించేవాళ్లు. సేంద్రియ సేద్యం ద్వారా పండించిన పంటలతో కమ్మని వంటకాల ద్వారా రైతులు, ఇతరులు ఆరోగ్యంగా బతికేవాళ్లు. రైతు కుటుంబాలతోపాటు ఇతర వృత్తి కుటుంబాలలోనూ ఇంటిల్లిపాది ఏదో ఒక శ్రమ చేసేవారు. రోగరహితంగా ఆరోగ్యకర జీవన విధానం వాళ్లది. ఇప్పుడు రసాయన పూరిత వరి పంట, రసాయన పూరిత వాణిజ్యపంట అయిన పత్తి పంట కొండచిలువలుగా మారి అన్ని పంటలను అమాంతం మింగేస్తున్నవి. అప్పుడు మోట బావుల ద్వారా, చెరువుల్లో, కుంటల్లో నీటిని గూడేయడం, ఏతాం ద్వారా పెరటి పంటలకు నీళ్లు అందించేవాళ్లు. ప్రధాన పంట అయిన మొక్కజొన్నలో అంతర్పంటలుగా తెల్లజొన్నలు, పచ్చజొన్నలు, రాగులు సజ్జలు కొర్రలు నువ్వులు లాంటి తృణధాన్యాలు, చిరుధాన్యాలు పండించి నేలసారాన్ని కాపాడుకోవడంతోపాటు ఆయా పంటలను ఆహారంగా తీసుకునేవారు. ఆరోగ్యంగా బలిష్టంగా ఉండేవాళ్లు. ఎలాంటి రోగాలు నొప్పులు ఉండేవి కాదు. శనగలు, అనుములు, పెసర్లు, వేరుశెనగలు అధికశాతం రైతులు పండించేవాళ్లు. తీరొక్కధాన్యం, కూరగాయలూ, ఆకుకూరలు ప్రతిచిన్నసన్నకారురైతుల ద్వారా సమాజానికి చేర్చడం వల్ల సమాజం ఆరోగ్యంగా రోగరహితంగా ఉండేది. తమ పంటబావుల చుట్టూ మొరం గడ్డలు ఉండేవి. మొరం గడ్డల చుట్టూ ఇతర ప్రాంతాల్లో అనేకరకాల పండ్ల చెట్లు ప్రతిరైతు వ్యవసాయ క్షేత్రంలో ఉండేవి. అప్పుడు వ్యవసాయం వ్యాపారీకరణ రియల్ ఎస్టేట్ కోరలకు బలికాలేదు కావున ప్రజలందరికీ మంచి బలవర్ధకమైన ఆహారం లభించేది. కొనుక్కోవడం అరుదు. పండించుకోవడమే జరిగేది. జీవన శైలిలో శ్రమతత్వం అందుకే ఎలాంటి రోగాలులేకుండా అధికశాతం మంది 80 సంవత్సరాలు దాటినా ఒక్కసారి కూడా ఆస్పత్రి పాలైన దాఖలాలు లేవు. బావుల్లో, చెరువుల్లో, కుంటల్లో అనేక రకాల చేపలు పెరిగేవి. వీటికితోడు కల్తీలేని ఈతకల్లు, తాటి కల్లు ఎంత మధురమో. అలాంటి జీవన శైలి మూడు దశాబ్దాల్లోనే మరుగవ్వడం ఈ శతాబ్ది విషాదంగా పేర్కొనవచ్చు. ఇంటింటికి పశువులు ఉండేవి. వాటిని మేపడానికి బంజరు భూములు ఉండేవి. కంచెలు ఉండేవి. అప్పుడు నీటి కాలుష్యం లేకపోవడం వల్ల బావుల నీరే తాగేనీరు. ప్రాసెస్ట్ నీళ్లు అంటే తెలియని కాలం. పొలాల్లో పశువుల, కోళ్ల ఎరువుతోపాటు వివిధ రకాల ఆకులలమలు భూమిలో కుళ్లింప చేసి భూమిని సారవంతం చేసేవారు. చెరువు కుంటల్లోని మట్టిని వేసవికాలంలో ఎడ్లబండ్ల ద్వారా తమ మెట్టభూములకు చేర్చేవారు. అప్పుడంతా సేంద్రీయమే. రైతులంతా సహకారభావంతో ఒకరికి ఒకరు వ్యవసాయ పనుల్లో తోడు ఉండేవారు. చక్కటి మానవ సంబంధాలు ఉండేవి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ ఆర్థిక సరళీకరణ విధానాలు మానవజాతిని అంతా స్వార్థపూరితం గావించడం వలన మానవ సంబంధాలు శకలాలై అంతా వ్యాపార సంబంధాలే. వ్యవసాయాన్ని మెల్లమెల్లగా రసాయనాల అసేంద్రియ వ్యవసాయ పంటలద్వారా మానవజాతిని రోగగ్రస్తులుగా మారుస్తుంది. అప్పుడులేనటువంటి ఆస్పత్రులు, మందుల షాపులు మనిషి శరీర అవయవాలు ఎన్ని ఉన్నవో అందరు స్పెషలిస్టు డాక్టర్లు, ఫార్మా కంపెనీలు ఇప్పుడు చెలరేగిపోతున్నవి. ఏదో ఒక రోగం లేని మనిషినేడు అరుదు. గుండెపోట్లు, రక్తపోటులు సర్వసాధారణమైపోతున్నవి. కేన్సర్, కిడ్నీ, ఫెయిల్యూర్ లాంటి ప్రాణాంతక వ్యాధులుమనిషి మనిషిపై దాడి చేసే గడ్డురోజులు ఇవి. అప్పుడు టాబ్లెట్స్, ఇంజెక్షన్లు తీసుకున్నవారు అరుదు. అప్పుడు అందరు శ్రమించేవారు. వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేయడం నామూషి అనే భావన కలిగిన కుహనా యువత తెలంగాణ గ్రామాల్లో ఉండడంవలన బీహార్ రాష్ట్రానికి చెందినపురుషులు గుంపులుగా ఏర్పడి తెలంగాణ రైతుల వరి పొలాల్లో నాట్లు వేస్తూ లేబర్ షార్టేజిని లేకుండా చేస్తున్నారు. బూకటపు ఫర్టిలైజర్స్ విత్తనాలు, పురుగుమందులపై అధిక పెట్టుబడి పెడుతూ రసాయన వ్యవసాయానికి అలవాటుపడ్డ రైతాంగంఅప్పుల బాధలతో ఆత్మహత్యలకు గురికావడమే కాకుండా జనానికి రోగాలను పంచుతున్నారు. పర్యావరణాన్ని విషపూరితంచేస్తున్నారు. నేలను నిస్సారంగా మారుస్తున్నారు. ఇన్ని అవలక్షణాలు ఉన్న వ్యవసాయానికిస్వస్తిచెప్పి మళ్లీ మన పూర్వీకులలాంటి సేంద్రియ సేద్యానికి నాంది పలికితేనే తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంటల ద్వారా మళ్లీ మానవజాతికి మేలు చేసిన వారవుతారు. ●

# ఉక్రెయిన్, రష్యా దేశాల్లో క్షీణిస్తున్న ఆర్థిక వృద్ధి!

బి.లలితానందప్రసాద్

దాదాపు ఒకటిన్నర సంవత్సరాలపైగా జరుగుతున్నఉక్రెయిన్, రష్యా దాడి ముగియలేదు. పశ్చిమ దేశాల మీడియా ఆశించినట్లు ఏమీ జరగడం లేదు. వసంతంలో ఉక్రెయిన్ కోల్పోయిన భూభాగాన్ని తిరిగి పొందగలదని ఆశించారు. కానీ పరిస్థితులలో ఆశించిన మార్పులు ఏవి లేవు. ఉక్రెయిన్ తన పోరాటంలో తిరిగి పొందిన ప్రాంతాలు అంత క్రియాశీలకమైనవి కావు. అక్టోబరులో వర్షాలు ముమ్మరం అయ్యేలోపు ఏమైనా జరగాలి. యుద్ధానికి కారణాలు ఏమైనా, ఎన్నైనా, ఎవరైనా అవస్థలు మాత్రం ఇరుదేశాల పౌరులతోపాటు ప్రపంచమంతా ఏదో రూపంలో అనుభవిస్తున్నారు అనేది కఠిన వాస్తవం. దీనికి ఎంత త్వరగా ముగింపు జరిగితే అంత మంచిది. రష్యా సేనలు ఉక్రెయిన్ దళాలని నిలువరించగలిగాయి. ఉక్రెయిన్, రష్యా మోహరించిన శక్తిమంత యుద్ధ దళాలను తొలగించి చొచ్చుకుపోలేకొన్నది. రష్యాతో పోలిస్తే ఉక్రెయిన్ సైన్యం పరిమితం. వారిని కోల్పోతే పరిస్థితి మరింత అధ్వానం అవుతుంది. అందువలన ఆచితూచి వ్యవహరిస్తోంది. లేకుంటే అధిక ప్రాణహాని ఉంటుంది. ఇంతలా పరిస్థితి ఉన్నప్పటికీ పశ్చిమ దేశాల రిపోర్టులు మాత్రం ఆశావహంతో రష్యాన్ని హెచ్చరిస్తూనే ఉన్నాయి. ఈపాక్షిక వ్యవహారశైలి ఒక యుద్ధానికే పరిమితం కాదు. ఇదే రీతిలో రష్యా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతుందని అక్కడ మేధావులు అంచనాలు వేశారు. ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై పశ్చిమ దేశాలు ఆర్థిక ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షల కారణంగా రష్యా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఖజానా ఖాళీఅవుతుంది. పుతిన్ ఎందుకు దాడి చేశానా అని పశ్చాత్తాప పడతాడని భావించారు. అక్కడ వారి నిపుణుల అంచనాల్లో రష్యా జిడిపి 2022లో 15 శాతం పడిపోతుంది అన్నారు. అలాగే ఈ తరుగుదల 11 శాతం అని ప్రపంచ బ్యాంకు 8.5 శాతం అని అంతర్జాతీయ ద్రవ్య సంస్థ వెల్లడించాయనీ పశ్చిమ దేశాల మీడియా ప్రకటించింది. కానీ వాస్తవానికి జరిగింది అందుకు పూర్తిగా భిన్నం. రష్యా జిడిపి తగ్గింది. 2022లో 2.2శాతం మాత్రమే. అనంతరం 2023 తొలి త్రైమాసికంలో 1.9 శాతం. నిజానికి రెండో త్రైమాసికంలో 4.9 శాతం పెరిగింది. కఠిన ఆంక్షల నేపథ్య కారణంగా రష్యా విదేశీమారక నిల్వలు స్తంభించిపోయాయి. స్విఫ్ట్ నుండి ఎలాంటి నగదు బదలీ చేయకుండా వారి ఆంక్షలతో బహిష్కరించారు. పశ్చిమ దేశాల పెట్టుబడులు అక్కడ నిలిచిపోయాయి. దాదాపు



3,600పైగా రష్యాసంస్థలు అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్నాయి. అలాగే 1800పైగా సంస్థలు యూరోపియన్ ఆంక్షలు ఎదుర్కొంటున్నాయి. అయినా రష్యా స్థిరంగా ఉండగలిగింది. అమెరికా, ఆస్ట్రేలియాలు రష్యా ఇంధన దిగుమతులు నిషేధించాయి. యూరోపియన్ యూనియన్ దేశాలు అధికంగా రష్యా చమురు గ్యాస్లపై దీర్ఘకాలంగా ఆధారపడి ఉన్నాయి. అవి కొనుగోళ్లు సాగించక తప్పని పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి. ఇండియా ఇతర తృతీయశ్రేణి దేశాలకు పెరిగిన పెట్రోల్ ధరలు శరాఘాతమయ్యాయి. అయితే వారికి రష్యా చౌక ఇంధనం అంది వచ్చిన అవకాశంగా తక్కువ ధరలతో లభ్యమవుతుంది. అదే రీతిలో చైనాకు, ఇతరులకు, రష్యా విదేశీ వాణిజ్యం మిగులుతో సాగుతుంది. ఆర్థిక ఆంక్షలతో తొలినాళ్లలో పతనమైన రూబుల్ క్రమేపీ యథాస్థితికి వచ్చింది. ఇంత జరుగుతున్నా పశ్చిమ మీడియా రష్యా ఆర్థిక కష్టాల గురించి వార్తలు వంటివార్చి వడ్డిస్తూనే ఉంది. ఈసంవత్సరం తొలినాళ్ల నుండి యూరోపియన్ యూనియన్‌రష్యా నుండి పైప్లైన్ల ద్వారా వచ్చే గ్యాస్‌ను ఆపేసింది. కానీ వారికి ఇది ఏమంత సమస్య కాలేదు. కారణం ఏమంటే రికార్డుస్థాయిలో రష్యా లిక్విడ్ ఫైడ్ నాచురల్ గ్యాస్‌ను రికార్డుస్థాయిలో దిగుమతి చేసుకుంటున్నాయి. కాకుంటే పైప్‌లైన్ల బదులు కంటైనర్ నౌకల ద్వారా కానీ పశ్చిమ మీడియాలో చెప్పేది రష్యన్ల డేటాను, సామర్థ్యాలను ఎక్కువచేసి అతిశయంగా చెప్తుంటారు అని. బ్యాంక్ ఆఫ్ రష్యా ప్రకారం 2023లో జిడిపి పతనం అంచనా 1.1 శాతం ప్రపంచ బ్యాంకు మోర్గాన్ స్టాన్లీలు అత్యంత సాధారణ తగ్గుదలను సూచించాయి. నిజానికి అంతర్జాతీయ ద్రవ్య సంస్థ రష్యా సానుకూల వృద్ధిరేటు 0.7 శాతంగా రివైజ్డ్ అంచనా వేసింది. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ 2023లో రష్యావృద్ధిరేటు యూరోపియన్ యూనియన్ అగ్రదేశాల కన్నా మించి ఉంటుందని అంచనా వేస్తుంది. దాని అంచనా ప్రకారం ఇదే సంవత్సరంలో జర్మన్ జిడిపి 0.1 శాతం, బ్రిటన్ జిడిపిలో 0.3శాతం తగ్గుతుంది. అదే సమయంలో రష్యావృద్ధి 0.8శాతం తక్కువ బేస్ ఉన్నప్పటికీ ఇక్కడ వైరుధ్యం ఎన్నెన్నో అమెరికా, ఐరోపా ఆంక్షల శిక్షల నడుమ కూడా రష్యా ఈవిధంగా అనేక ఆర్థికసమస్యలను ఎదుర్కొనివృద్ధి సాధించడం, ఇతర ఐరోపాదేశాల అధ్వానస్థితి కన్నా మిన్నగా ఉండటం గమనార్హం. రాబోవు సంవత్సరంలో కూడా గోల్డ్‌మెన్‌సాసెచ్, జెపి మోర్గాన్ అంచనాలప్రకారం రష్యా జిడిపి 1.8 శాతం పెరుగుతుంది. నిజానికి ఇది రష్యా అంచనా 1.5 శాతం కన్నా కూడా ఎక్కువ. అయినా పశ్చిమ దేశాల్లోని మీడియా కథనాలు అల్లుతూనే ఉంది. వారి ఆర్థిక అవస్థలను ఏకరువు పెడుతూనే ఉంది. ఈ యుద్ధం కారణంగా అక్కడ విషమ సమస్యలు లేకపోలేదు. వాటి ప్రభావం వృద్ధిపై ఏదోరూపంలో పడకుండాపోవడం లేదు. అయినా అక్కడ ప్రజలత్యాగాలు, పోరాట పటిమతో వీటిని అధిగమించగలరని నిరూపిస్తూనే ఉన్నారు. ●

# భారత్‌లో చొరబడేందుకు 200 మంది ఉగ్రవాదులు

## ఉత్తరకమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



**లేహ్(లడక్), సెప్టెంబరు 11:** సరిహద్దుల్లో ఎలాంటి సంక్లిష్టపరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సైన్యం సిద్ధంగా ఉందని ఉత్తరకమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వ్యాఖ్యానించారు. జమ్ము ఐఐటిలో నిర్వహించిన నార్త్ టెక్నో సింపోజియం 2023లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్వివేది మాట్లాడుతూ పాకిస్థాన్, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఏస్థాయిలో తలెత్తినా ఎదుర్కొనడానికి మనసైన్యం సపిద్ధంగా ఉందన్నారు. అక్రమంగా చొరబాటుకు యత్నిస్తున్న ఉగ్రమూకలను సమర్థవంతంగా తిప్పికొడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం లడక్‌లో సాధారణపరిస్థితి కొనసాగుతోందని అంతా సక్రమంగానే ఉందన్నారు. ఉత్తరకమాండ్ చీఫ్‌గా దేశ రక్షణ బాధ్యతలునిర్వహిస్తున్న తాను ఏ ఒక్కరినీ అక్రమంగా భారత్‌లోకి అడుగుపెట్టనిచ్చే ప్రసక్తేలేదన్నారు. రాష్ట్రీయ రైఫిల్ దళాలు ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాయన్నారు. భారత్‌లో చొరబాటుకోసం పాక్‌వైపునుంచి 200 మంది ఉగ్రవాదులు వేచిచూస్తున్నారని ద్వివేది ఆరోపించారు. భారత భద్రతా దళాల అప్రమత్తత కారణంగా వారి ఆటలు సాగడంలేదన్నారు. గత 9 నెలల్లో 46 మంది ఉగ్రవాదులను హతమార్చామన్నారు. వీరిలో 37 మంది విదేశీయులుకాగా, తొమ్మిది మంది స్థానికులని గుర్తించామన్నారు. ఆర్థికసంక్షోభం, ఇతర సమస్యలతో సతమతం అవుతున్న పాక్ భారత్‌లో శాంతికి విఘాతం కలిగించేందుకు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. సరిహద్దుల్లోని రాజౌరి, పూంఛ్ జిల్లాల్లో ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని ఆయన ధ్వజమెత్తారు. విద్రోహశక్తులు డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు కౌంటర్‌డ్రోన్ టెక్నాలజీతో ఆకార్యకలాపాలకు చెక్‌పెడుతున్నామని వివరించారు. మరోవైపు లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ బిడి మిశ్రా మాట్లాడుతూ భారత భూమిలో ఒక్కఅ ంగుళం కూడా చైనా ఆక్రమించలేదనే అంశం వాస్తవమన్నారు. కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ లడక్‌లో తొమ్మిదిరోజులు పర్యటించారు. లడక్‌లో చైనా ఆక్రమణలు కొనసాగుతున్నా ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉందని ఆరోపించారు. ఈనేపథ్యంలో ఎల్జీ చేసిన వ్యాఖ్యలుప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాహుల్ వ్యాఖ్యలపై తాను మాట్లాడటంలేదని చెప్పిన మిశ్రా క్షేత్రస్థాయి పరిస్థితులను చూసిన తర్వాతనే ఈ వ్యాఖ్యలు చేసానన్నారు.

# మేం పెట్టిన పేరు చిరాకు పుట్టిస్తోందేమో?

## కేంద్రానికి రాహుల్ కౌంటర్



**పారిస్, సెప్టెంబరు 11:** కేంద్రం 'ఇండియా' పేరును మారుస్తుందంటూ వస్తోన్న ఊహాగానాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రతిపక్షాల కూటమికి ఇండియా' పేరు పెట్టడం వల్ల ప్రభుత్వం చిరాకుపడి ఉండొచ్చని వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐరోపా పర్యటనలో ఉన్న ఆయన ఫ్రాన్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. రాజ్యాంగం రెండు పేర్లను వాడు తోంది. అందులో ఇండియా, భారత్ అని ఉంటుంది. ఈ పేర్ల విషయంలో ఎలాంటి సమస్యా లేదు. ఆ రెండు పేర్లు ఆమోదయోగ్యమైనవి. అయితే మా కూటమికి ఇండియా పేరు పెట్టి, మేం ప్రభుత్వాన్ని చిరాకుకు గురిచేసి ఉండొచ్చు. అదే పేరు మార్చాలనే వారి నిర్ణయానికి దారి తీసి ఉండొచ్చు' అంటూ రాహుల్ చిరునవ్వు చిందించారు. శని, ఆదివారాలు భారత్ జి20 శిఖరాగ్ర సదస్సుకు అధ్యక్షత వహించింది. దానితో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శనివారం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. అతిథులకు పంపిన ఆహ్వానంపై ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ముద్రిం చడంతో ఈ పేరు మార్పు అంశంపై చర్చ మొదలైంది. అలాగే జి20 సదస్సులోనూ కేంద్రం భారత్‌పేరునే ఉపయోగించింది. ఈ సమావేశంలో మోడీ కూర్చున్న స్థానం వద్ద నామ ఫలకంపై మన దేశం పేరును 'భారత్'గానే పేర్కొ న్నారు. అంతేకాకుండా సదస్సును ప్రారంభిస్తూ, ప్రధాని మోడీ కూడా భారత్ మీకు స్వాగతం పలుకుతోంది అని వ్యాఖ్యానించారు.

# ఇప్పుడు రాహుల్, ఉద్ధవ్ నోరు మెదపరేం!

## కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** సనాతన ధర్మాన్ని అవమానించిన సమయంలో కాంగ్రెస్, శివసేన (యుబిటి) అగ్రనేతలు మౌనం వహించడాన్ని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తప్పుపట్టారు. ఉపనిషత్తులు, భగవద్గీత చదివినట్లు రాహుల్ గాంధీ ఇటీవల ప్రకటించడంతో పాటు ఇతర అంశాలపై కొందరు విలేకర్లు మంత్రి స్పందన కోరారు. దీనిపై అనురాగ్ మాట్లాడుతూ 'సనాతన ధర్మానికి జరిగిన అవమానంపై ప్రతిపక్షాలు మౌనాన్ని వీడాలి. వారు కేవలం సనాతన ధర్మాన్ని అవమానించడానికే పరిమితం అవుతున్నారు. తాజాగా జరిగిన వరుస ఘటనలు కూడా ఈ విషయాన్ని చెబుతున్నాయి. ఇక శివసేన వ్యవస్థాపకులు ఇప్పుడు ఉంటే ఎలా ఆలోచించేవరో చెప్పలేను కానీ, ప్రస్తుతం ఉద్ధవ్ మాత్రం కేవలం అధికార దాహంతో వ్యవహరిస్తున్నారు. సనాతన ధర్మానికి అవమానం జరిగినప్పుడు రాహుల్, ఉద్ధవ్ ఒక్క మాట కూడా మాట్లాడేలేదు' అని కేంద్ర మంత్రి విమర్శించారు. భారత్-ఇండియా వివాదంలో రాహుల్ గాంధీ అబద్ధాలు చెప్పి ప్రజల్లో భయాలను, గందరగోళాన్ని పెంచుతున్నారని ఆరోపించారు. అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గోద్రా వంటి ఘటనలు చోటు చేసుకుంటాయని శివసేన అధినేత ఉద్ధవ్‌ఠాక్రే వ్యాఖ్యానించడాన్ని కూడా అనురాగ్ తప్పు పట్టారు. అధికారదాహంతోనే ఆయన మాట్లాడు తున్నారన్నారు. ఇక శనివారం రాహుల్ గాంధీ పారిస్‌లో ఓ యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. ఈ సందర్భంగా హిందుత్వ జాతీయవాదులపై అడిగిన ఓ ప్రశ్నకుసమాధానం ఇస్తూ, 'నేను భగవద్గీత సహా చాలా ఉపనిషత్తులు చదివాను. వాటిల్లో ఎక్కడా బిజెపి చెబుతున్న హిందుత్వంలేదు. ప్రజలను భయ భ్రాంతులను చేయాలని, తన కన్నా బలహీనులకు కీడు చేయాలని ఏ హిందూ గ్రంథం చెప్పలేదు. వారు హిం దూ జాతీయ వాదులుకాదు. హిందూయిజంతో వారికి ఎలాంటి సంబంధంలేదు. ఎంతటి మూల్యమైనా చెల్లించి అధికారం చేజిక్కించుకోవడానికి వారు ఇక్కడ ఉన్నారు. అందుకోసం ఎంతకైనా తెగిస్తారు' అని రాహుల్ తెలిపారు.

# బిజెపి ఓ 'విష సర్పం'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డిఎంకె నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి తన నోటికి పని చెప్పారు. ఈ సారి ఆయన బిజెపిను విషసర్పంతో పోల్చారు. తమిళనాడులోని నైవేలీలో డిఎంకె ఎమ్మెల్యే సభా రాజేంద్రన్ ఇంట జరిగిన ఓ వివాహా వేడుకలో పాల్గొన్న సమయంలో ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపక్ష అన్నాడిఎంకే పాములకు ఆశ్రయమిచ్చే పార్టీగా మారిందని అభివర్ణించారు. ఇటీవల డిఎంకె నేత మాజీ కేంద్రమంత్రి ఎ.రాజా మాట్లాడుతూ ప్రధాని మోడీని పాముగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో ఉదయనిధి వ్యాఖ్యలు చేయడం విశేసం. 'విష సర్పం మీ ఇంట్లోకి వస్తే, దానిని తీసి బయట పడేస్తే కుదరదు. అది మీ ఇంటి చుట్టుచక్కల చెత్తలో దాక్కొంటుంది. ఆ చెత్తను తీసేసే వరకూ అది మీ ఇంట్లోకి వస్తూనే ఉంటుంది. ఈ సన్నివేశంతో ప్రస్తుత పరిస్థితి పోలిస్తే,



### మరోసారి ఉదయనిధి వివాదాస్పద వ్యాఖ్యలు

తమిళనాడు మన ఇల్లు. బిజెపి ఓ విష సర్పం. అన్నా డిఎంకె మన ఇంటి వద్ద ఉన్న చెత్తలాంటిది. మనం చెత్తను తీసే వరకు విష సర్పం దూరం కాదు. బిజెపి నుంచి విముక్తి పొం దాలంటే, అన్నా డిఎంకెను తొలగించాలి' అని ఉదయ నిధి వ్యాఖ్యానిం చారు. ఇటీవల 'తమిళ నాడు ప్రొగ్రెసివ్ రైటర్స్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' నిర్వహించిన 'సనాతన నిర్మూలన' అనే సదస్సులో ఉదయనిధి మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. సనాతనాన్ని కేవలం వ్యతిరేకించడమే కాదని, పూర్తిగా తొలగించాలని వ్యాఖ్యానించారు. ఇది రాజకీయ దుమారానికి దారితీసింది.

# అట్లాస్ పర్వతాలను వీడుతున్న భూకంప బాధితులు!



**మొరాకో, సెప్టెంబరు 11:** మొరాకో భూకంపంలో శిథిలాల కింద చిక్కుకొన్న బాధితులు సజీవంగా బయటకు వస్తారన్న ఆశలు క్రమంగా కనుమరుగైపోతున్నాయి. ఇప్పటికే భూకంపం వచ్చి 48 గంటలు దాటిపోవడంతో సహాయక బృందాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొండల్లో, మారుమూల గ్రామాల్లో ఇళ్లు కూలిపోవడంతో సహాయక బృందాల కోసం అక్కడి వారు ఇంకా వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. భూకంప కేంద్ర స్థానమైన అట్లాస్ పర్వతాలకు కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న కుగ్రామం తిఖ్త్ మొత్తం నేలమట్టమైపోయింది. ఇక్కడ శిథిలాల వెలికితీత ఇంకా కొనసాగుతోంది. ఇక్కడి ప్రజలు పూర్తిగా కట్టుబట్టలతో మిగిలిపోయారు. భూకంపంలో మృతుల సంఖ్య 2,100ను దాటేసింది. వీరిలో నలుగురు ఫ్రెంచి వాసులున్నారు. మొరాకోలో భూకంప బాధితులకు సాయంచేసేందుకు విదేశీ బృందాలు ఇప్పుడిప్పుడే ఆ దేశానికి చేరుకొంటున్నాయి. ఇప్పటికే ఇక్కడి ప్రభుత్వం యుకె, ఖతర్, యుఎఇ, ఫ్రాన్స్, అమెరికా వంటి దేశాల నుంచి సాయాన్ని అంగీకరించింది. పొరుగున ఉన్న స్పెయిన్‌కు చెందిన రెండు బృందాల్లో 86 మంది నిపుణులు జాగిలాలతో అక్కడికి చేరుకొన్నారు. యుకె నుంచి మరో 60 మంది సిబ్బంది, రెండు సైనిక రవాణా హెలికాప్టర్లు, వైద్య బృందాలు బయల్దేరాయి. సాయం ప్రకటించిన దేశాలకు మొరాకో రాజు మహమ్మద్-6 ధన్యవాదాలు తెలిపారు. అట్లాస్ పర్వ ప్రాంతాలను వీడి చాలా మంది ప్రజలు ఇతర ప్రదేశాలకు వలస పోతున్నారు. 120యేళ్లలో వచ్చిన అతి శక్తిమంతమైన భూకంపంతో ఇక్కడ గ్రామాలకు గ్రామాలు దెబ్బతిన్నాయి. మౌల్యాబ్రహిమ్ అనే గ్రామంలో 25 మంది చనిపోయారు. మరో ముగ్గురి జాడ కనిపించడంలేదు. కఠిన అట్లాస్ పర్వత శ్రేణుల్లోని గ్రామాలకు చేరుకోవడం సహాయక బృందాలకు ఇబ్బందిగా మారింది. ఇక్కడ కనీసం రోడ్లు కూడా లేవు. దీంతో ప్రజలే ఆ గ్రామాలను వీడుతున్నారు.

# బెంగళూరు బంద్ ఉపసంహారణ

## రవాణామంత్రితో సమాఖ్య చర్చలు

## 30 డిమాండ్లలో 27 పరిష్కారం



**బెంగళూరు, సెప్టెంబరు 11:** కర్ణాటక రాష్ట్ర ప్రైవేటు వాహన యజమానుల సంఘం చేస్తున్న రవాణా బంద్‌ను విరమించారు. రాష్ట్ర రవాణా మంత్రి రామలింగారెడ్డి యూనియన్ నాయకులతో ఫ్రీడమ్ పార్కులో సమావేశం అయ్యారు. మొత్తం సంఘం చేస్తున్న 30 డిమాండ్లలో 27వరకూ పరిష్కారం అయ్యాయని మిగిలిన మూడు డిమాండ్ల సాధనకోసం ఒక ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు శక్తిస్కీం వల్ల తమ లాభాలు కరిగిపోతున్నాయని చెపుతున్నారు. కర్ణాటక ప్రైవేటు బస్సు యజమానుల సంఘంలో మొత్తం 32 ప్రైవేటు రవాణా సంఘాలున్నాయి. బంద్‌కారణంగా ఈ ప్రైవేటు వాహనాలన్నీ బంద్ అయ్యాయి. బెంగళూరు ఎయిర్‌పోర్టు అథారిటీ కూడా ప్రయాణీకులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసకుని ఎయిర్‌పోర్టుకు రావాలని కోరారు. ప్రైవేటు యూనియన్లు అన్నీ కూడా ఆదివారం అర్థరాత్రినుంచే అన్నింటినీ నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. బెంగళూరు ట్రాఫిక్‌పోలీసులు ప్రత్యామ్నాయ ట్రాఫిక్ మార్గాలను సూచించారు. బైక్ ట్యాక్సీలను రద్దుచేయాలని, ప్రభుత్వం శక్తి స్కీంను ప్రైవేటుబస్సులకు కూడా వర్తింపచేయాలని వారి డిమాండ్లలో ఒకటిగా పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా మంత్రి రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టుయూనియన్ వెయ్యికోట్ల పరిహారం కోరుతోందని, కొన్ని అంశాలు హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఉన్నాయని, పరిష్కారం తనస్థాయిలో అయ్యేవాటిని తప్పకుండా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య మాట్లాడుతూ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల కొన్ని డిమాండ్‌లు ఆచరణసాధ్యం కానివ న్నారు. రవాణామంత్రి ఇప్పటికే వారితో చర్చించారని, సాధ్యం కాని డిమాండ్లు పెడితే వీలుకాదని ఆయన చెప్పారు. శక్తిస్కీంను ప్రభుత్వ రవాణా బస్సులకు మాత్రమే పరిమితం చేసాయని, ఈస్కీం వల్ల తమకు సమస్యలు వస్తున్నా యన్నారు. మహిళలు ప్రైవేటు బస్సుల్లోకి రావడంలేదని చెపుతున్నారని, అందువల్ల వారు ఈ నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని కోరుతున్నారని, అదెలాసాధ్యమవు తుందన్నారు. ఆచరణసాధ్యంకాని డిమాండ్లుపెడితే పరిష్కరించలేమన్నారు. మహిళల ప్రయోజనాలకోసం ఈస్కీం ప్రవేశపె ట్టామన్నారు. బంద్‌కారణంగా బిఎంటిసి అనేక బస్సు లను రంగంలోకి దించిందన్నారు. స్కూలు విద్యార్థులు, ఉద్యోగులకోసం మరిన్ని బస్సులు నడుపుతున్నామని ఆసుపత్రులకు వెళ్లేవారి కోసం కూడా బస్సులు నడిపా మన్నారు. బిఎంటిసి సుమారు 500కిపైగా అదనపు బస్సులు నడిపినట్లు తెలిపారు. బంద్‌పిలుపుతో ఏడు నుంచి పదిలక్షల వాహనాలు నిలిచి పోయాయి. ఆటోలు, ట్యాక్సీలు, ఎయిర్‌పోర్టు ట్యాక్సీలు, మాక్సీ క్యాబ్‌లు, గూడ్స్ వాహనాలు, స్కూలు బస్సులు, స్టేజ్ క్యారియర్లు, కాంట్రాక్టు క్యారియర్లు, కార్పొరేట్ సంస్థల బస్సులు మొత్తం నిలిచిపోయినట్లు సమాఖ్య అధ్యక్షుడు నటరాజ్ శర్మ తెలిపారు.

# రవాణా బంద్‌తో బిఎంటిసి బస్సులో కుంబ్లే ప్రయాణం



**బెంగళూరు, సెప్టెంబరు 11:** బెంగళూరులో అన్ని రవాణా సంస్థల ఆపరేటర్లు సమ్మెలోకి వెళ్లడంతో ప్రయాణీకుల కష్టాలు పెరిగిపోయాయి. మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే తన అనుభవాన్ని ఎక్స్‌ఖాతాలో ట్వీట్‌చేసారు. 52 ఏళ్ల మాజీ లెగ్‌స్పిన్నర్ తాను ఒక బస్సులో ప్రయాణిస్తున్న ఫోటోను కూడా షేర్‌చేసారు. ఎయిర్‌పోర్టునుంచి తన ఇంటికి వెళ్లేందుకుగాను ఆయన బిఎంటిసి ట్రిప్‌బస్సులో వచ్చారు. కుంబ్లే ఎయిర్‌కండిషన్డ్ వోల్వోబస్‌లో ప్రయాణించారు. పట్టుకోసం ఆయన బస్సులో ఒక హ్యాండిల్‌ను పట్టుకుని నిలుచున్నారు. ఈ ఫోటో షేర్‌చేసిన కొన్ని గంటలకే 13,200 లైకులు వచ్చాయి. ప్రభుత్వ రవాణాను ప్రోత్సహిస్తున్నారని కొందరు నెటిజన్లే ప్రశంసించారు. ఎయిర్‌పోర్టుకువెళ్లాలంటే మంచి ప్రయాణం బిఎంటిసియే మంచిదని ఒక యూజర్ చెప్పాడు. బిఎంటిసి బస్సులు దేశంలోని మంచి బస్సులని ఒక యూజర్ రాసాడు. సమాజంలో ఉన్నతస్థాయి వ్యక్తులు ప్రభుత్వ రవాణాలను వినియోగించడంచూస్తుంటే సమాజానికి ఎంతో మేలుచేసినవారవుతారన్నారు. కుంబ్లే బంగారం లాంటివాడని కొందరు పేర్కొన్నారు. ప్రభుత్వ రవాణాకు ప్రోత్సాహకరంగా తరచూ ఇలాంటి ప్రకటనలు అవసరమని కూడా కొందరుపేర్కొన్నారు. లక్షలాదిప్రైవేటు వాహనాలు, ఆటోలు, ట్యాక్సీలు, మ్యాక్సీ క్యాబ్‌లు, గూడ్స్ వాహనాలు, కార్పొరేట్ బస్సులు సోమవారం బంద్‌పాటించాయి. స్కూలు విద్యార్థులు, ఆఫీసుకువెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. కర్ణాటక రాష్ట్ర ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ బంద్‌కు పిలుపు ఇవ్వడంతో మొత్తం నిలిచిపోయింది. బైక్ ట్యాక్సీలపై నిషేధం విధించాలని సమాఖ్య డిమాండ్ చేస్తోంది. శక్తిస్కీంను పొడిగించాలని, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని ప్రైవేటు బస్సులకు కూడా వర్తింప చేయడాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# హైరైజ్ అపార్ట్‌మెంట్స్‌లో కుప్పకూలిన లిఫ్ట్..

## ఏడుగురు కార్మికుల మృతి..



**ముంబై, సెప్టెంబరు 11:** మహారాష్ట్రలోని థానేలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ హైరైజ్ అపార్ట్‌మెంట్‌లో నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ కూలి ఏడుగురు కూలీలు మృత్యువాతపడ్డారు. టెర్రస్ నుంచి కిందకు వస్తుండగా లిఫ్ట్ ఒక్కసారిగా కుప్పకూలడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ మేరకు థానే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలి పారు. కాగా థానేలోని ఘోడ్‌బందర్ రోడ్‌లో 40 అంతస్థుల భవనం నిర్మాణం లో ఉంది. ఆదివారం బిల్డింగ్ టెర్రస్‌పై వాటర్‌ప్రూఫింగ్ పనులు జరిగాయి. సాయంత్రం పనులు ముగించుకున్న కార్మికులు 5.30 గంటల సమయంలో పై నుంచి కిందకు వస్తుండగా లిఫ్ట్‌లోని సపోర్టింగ్ కేబుల్స్‌లో ఒకటి తెగిపోవ డంతో లిఫ్ట్ అమాంతం కిందకు పడింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసుల కు, అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. సహాయక చర్యలు చేపట్టా రు. లిఫ్ట్ కూలిపోవడానికి గల కారణాలపై అధికా రులు ఆరా తీస్తున్నారు. మృతులను మహేంద్ర చౌపల్ (32), రూపేష్ కుమార్ దాస్ (21), హరున్ షేక్ (47), మిత్లేష్ (35), కారిదాస్ (38)తో సహా మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉంది. ప్రమాదంపై థానే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్ అధికారి యాసిన్ తాడ్వి మాట్లాడుతూఐ, ఇది నిర్మాణ లిఫ్ట్ అని, సాధారణ ఎలివేటర్ కాదని తెలిపారు. 40వ అంతస్తు నుంచి కుప్పకూలి పి3 వద్ద పడిందని పేర్కొన్నారు.

# జి-20 విందుకు ఆమె వెళ్లకపోయుంటే..

## ఆకాశమేమీ ఊడిపడేది కాదుగా:

## అధీర్ రంజన్ చౌధరి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరి పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నిర్వహించిన జీ-20 విందుకు మమతా హాజరుకావడంపై ఆయన అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇండియా కూటమిలో కీలక నేత అయిన ఆమె, ఈ విందుకు హాజరుకావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'జి20 విందుకు ఆమె వెళ్లకపోయుంటే.. ఆకాశమేమీ ఊడి పడేది కాదుగా' అంటూ మమతా బెనర్జీ హాజరు కావడాన్ని ఆయన వ్యతిరేకించారు. ఆమె ఈ విందులో పాల్గొనడానికి ఇంకేమైనా కారణం ఉందా? అని ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. డిన్నర్ టేబుల్ వరుసలో ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర హోం మంత్రి అమిత్ సా పక్కన మమతా బెనర్జీ కుర్చీ ఉండడంపై ఆయన విమర్శలు గుప్పించారు. పలువురు విపక్ష నేతలు, ముఖ్యమంత్రులు ఈ విందు కార్యక్రమంలో పాల్గొనడం మానుకున్నారని, అయితే మమతా బెనర్జీ విందుకు ముందుగానే ఢిల్లీ చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. విందు శనివారం అయితే బెనర్జీ శుక్రవారమే ఢిల్లీకి వచ్చారు. ప్రణాళిక ప్రకారం ఆమె శనివారం ఢిల్లీకి రావాలి. అయితే ఢిల్లీలో విమాన కార్యకలాపాల నిబంధనల కారణంగా ఆమె ప్రయాణించాల్సిన విమానం శుక్రవారం మధ్యాహ్నానికి రీషెడ్యూల్ చేశారని మీడియా తెలిపింది. అధీర్ రంజన్ చౌధరి వ్యాఖ్యలకు టిఎంసి రాజ్యసభ ఎంపి శాంతాను సేన్ స్పందిస్తూ, 'పశ్చిమ బెంగాల్ సిఎం ఎప్పుడు వెళ్లాలనేది మీరు నిర్ణయించరు. ఆమె ఇండియా కూటమిలో ఒకరని అందరికి తెలుసు. ఆమె ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రొటోకాల్‌ను అనుసరించారు. దాని గురించి ఆమెకు ఉపన్యాసం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆమె నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరు' అని అధీర్ రంజన్ చౌధరి వ్యాఖ్యలను సేన్ తిప్పికొట్టారు. ఈ విందు కార్యక్రమానికి బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ హాజరుకాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఒడిశా, ముఖ్యమంత్రులు హాజరుకాలేదు.

# చంద్రబాబు అరెస్టు కక్షసాధింపు చర్యల్లో భాగమే

## పశ్చిమబెంగాల్‌సీఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, సెప్టెంబరు 11:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు కేవలం ప్రతీకార చర్యల్లో భాగంగానే జరిగిందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఐదేళ్ల తర్వాత విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా పలు అంశాలపై దీదీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వతీరుపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఐదేళ్ల తర్వాత విదేశాలకు వెళుతున్నాను. విదేశాలనుంచి గతంలో ఎన్నో ఆహ్వానాలు వచ్చినప్పటికీ ఇక్కడ అనుమతి ఇవ్వలేదు. ఢిల్లీపోలీసులు మాకు శత్రువులు కాదు. కానీ రాజకీయంగా ఆందోళనలకు పిలుపునిచ్చినందున అక్కడకు వెళ్లేందుకు అనుమతించలేదు. అయినప్పటికీ రాజ్‌ఘాట్‌కువెళ్లి నివాళి అర్పిస్తాం. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు కక్షసాధింపు చర్యగానే ఉందని మమతా బెనర్జీ అన్నారు. ఇక ఆమె అల్లుడు తృణమూల్‌నేత అభిషేక్ బెనర్జీకి ఇడి నోటీసులు పంపించడాన్ని దీదీ ఖండించారు. ఓ యువనాయకుడిని అణిచివేసేందుకు కేంద్రం ఈతరహా చర్యలకు దిగుతోందని దుయ్యబట్టారు. పశ్చిమబెంగాల్‌కు ఎన్‌ఆర్‌ఇజిఎ నిధులను మంజూరు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఢిల్లీలో ఆందోళన చేపట్టేందుకు టిఎంసి సిద్ధం అయింది. రాజ్‌ఘాట్‌తో సహా మూడుచోట్ల అక్టోబరు 2న ఆందోళనలు చేపట్టాలని యత్నిస్తోంది. ఇదిలా ఉంటే విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకుగాను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుబాయ్, స్పెయిన్‌లలో పర్యటిస్తున్నారు.

# ఆర్భాటంకోసం ప్రభుత్వ ధనం వృధా వ్యయం

## వెండి, బంగారుపాత్రల వినియోగంపై ఎన్సీపీ అధినేత శరద్‌పవార్




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** దేశ రాజధాని ఢిల్లీలో భారత్‌ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జీ20 శిఖరాగ్రసదస్సుకు వచ్చిన విదేశాధినేతల గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో వెండి బంగారుపూత పూసిన పాత్రలను వినియోగించడంపై ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. దక్షిణముంబయిలో పవార్ విలేకరులతోమాట్లాడుతూ భారత్‌కు వచ్చే ప్రపంచ అగ్రనేతలను గౌరవించాల్సిన అవసరం ఉంది అందుకునేను అంగీకరిస్తున్నాను. దేశానికి ఎంతోముఖ్యంకూడా అయితే గతంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నపుడు మనదేశంలో ఇలాంటి కార్యక్రమాలు జరిగాయి. కానీ వెండి, బంగారుపూత పూసిన పాత్రలను అతిథుల విందుకు ఉపయోగించినట్లు నేను ఎప్పుడూ వినలేదు. దేశాధినేతలతోప్రజాప్రయోజనాలకు సంబంధించి చర్చించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి ఆర్భాటాలవల్ల ముఖ్యమైన సమస్యలను పక్కదారిపట్టించినట్లే. కొంతమంది వ్యక్తుల స్థాయిని పెంచడానికి టువంటి కార్యక్రమాలను దుర్వినియోగంచేయడం తగదని పవార్ కేంద్రంపై విమర్శలు సంధించారు. అలాగే వెండి బంగారుపాత్రల వినియోగంపై ఇప్పటికే ఎక్స్ వేదికగా పలువురు ట్వీట్లుచేసారు. ఐశ్వర్యాన్నిప్రదర్శించడంకోసం ప్రజాధనాన్ని విపరీతంగా ఖర్చుచేయడం అర్థరహితం అంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. తాజాగా శరద్‌పవార్ దీనిపై విమర్శలుచేసారు. సాధారణంగా విదేశాల్లో జరిగే సమావేశాల్లో గ్లాస్, పింగాణీ పాత్రల్లో వడ్డిస్తారు. అయిత 'భారతీయ సంప్రదాయాలు, హుందాతనం ఉట్టిపడేలా ఈవిధంగా బంగారం వెండికోటింగ్‌తోపాత్రలు సిద్ధంచేసినట్లు విదేశాల్లో ఎక్కడా లేదన్నారు.

## హిందూ జాతీయవాదం అన్న పదమే తప్పు: పారిస్ వర్సిటీ విద్యార్థుల ఇష్టాగోష్టిలో రాహుల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లపై మరోసారి ఎఐసిసి మాజీ అధ్యక్షుడు ఎంపి రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. హిందూత్వంతో ఏమీచేయలేరని బిజెపి చేస్తున్న హిందూత్వవాదంవల్ల ఒరిగిందేమీలేదన్నారు. ఫ్రాన్స్‌పర్యటనలో ఆయన ఒక కార్యగోష్టిలో మాట్లాడుతూ తాను భగవద్గీత కూడా చదివానని, హిందూ ఉపనిషత్తులు కూడా చదివానని, అనేక హిందూ పుస్తకాలు కూడా చదివిన తనకు హిందూత్వంపట్ల ద్వేషం ఏమీలేదన్నారు. తాను చదివిన హిందూ పుస్తకాల్లో ఎక్కడా ప్రజలను ప్రేరేపించాలని, లేదా ప్రజలకు హానిచేయడంద్వారా నీకంటే తక్కువ చేసేందుకు హింసావాదం అవలంబించాలని ఏపుస్తకంలోనూ లేదని, అలాగే తనకు ఏ ఒక్క హిందూనేత కూడా ప్రబోధించలేదని రాహుల్ పేర్కొన్నారు. హిందూ జాతీయ వాది అన్న పదప్రయోగమే తప్పని వారంతా హిందూ జాతీయ వాదులు కాదని, హిందూతత్వంతో వారేమీ చేయలేరని గాంధీ పేర్కొన్నారు. పారిస్ సైన్స్ పిఒ యూనివర్సిటీలో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన రాహుల్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతల వాణిని కావాలనే అణగదొక్కుతున్నదని, తద్వారా మళ్లీ అధికారంలోకి రావాలని కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.

## ఉగ్రనియామకస్థావరం గుర్తింపు: ముగ్గురు ఉగ్రవాదుల అరెస్టు

**శ్రీనగర్, సెప్టెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదసంస్థల్లోకి యువత నియామకాలుచేస్తున్న ప్రక్రియను భద్రతా దళాలు గుర్తించి ఛేదించాయి. జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో అత్యంత గోప్యంగా ఉగ్రనియామకాలు జరుగుతుండటంతో భద్రతా దళాలు జరిపిన ముట్టడిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అనుమానాస్పదంగా తిరుగు తున్న వీరిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారినుంచి మూడు గ్రేనేడ్లు, 30 ఎకె రౌండ్ల బుల్లెట్లను కూడా స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. క్రీరీప్రాంతంలోని ఛక్ తప్పర్‌ప్రాంతంలో ఒక మొబైల్ చెక్‌పోస్టును కూడా నిర్వహిస్తున్నారు. అరెస్టుచేసిన ముగ్గురినీ లతీఫ్ అహ్మద్‌దర్, షౌకత్ అహ్మద్ లోనే, ఇష్రాత్ రసూల్‌లుగా గుర్తించారు. ఈ ముగ్గురు కూడా లష్కరే తాయిబా ముఠాకోసం పని చేస్తున్నట్లు అంగీకరించారని ఆర్మీ అధికారులు వెల్లడించారు. తదుపరి విచారణలో ముగ్గురు నిందితులు నలుగురు యువతను క్రీరీ ప్రాంతంలో ఉగ్రవాద సంస్థల్లోకి నియమిస్తు న్నట్లు చెప్పారన్నారు. ఈ నియామకాలకు ఈ ముగ్గురే మాస్టర్‌మైండ్‌లుగాపనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మిలిటెన్సీలో చురుకుగా ఉన్న ఉమర్‌లోనే, ఇతర విదేశీ ఉగ్రవాది ఉస్మాన్‌తో టచ్‌లోనే ఉన్నట్లు తెలిపారు.



# అయ్యప్ప దీక్ష తీసుకున్న కేరళ చర్చి ఫాదర్..



**తిరువనంతపురం, సెప్టెంబరు 11:** కేరళలో ఓ చర్చి ఫాదర్ అయ్యప్పస్వామి భక్తుడిగా మారారు. ఇందుకోసం ఆయన తన సేవకుడి లైసెన్స్‌ను కూడా వదులుకున్నారు. అంతేకాకుండా 41 రోజుల అయ్యప్ప దీక్ష తీసుకున్న ఆయన, త్వరలోనే అయ్యప్పను దర్శించుకోనున్నారు. తిరువనంతపురంలోని ఆంగ్లికాన్ చర్చ్ ఆఫ్ ఇండియా మతాధికారి అయిన రెవరెండ్ మనోజ్ ప్రస్తుతం అయ్యప్ప దీక్షలో ఉన్నారరు. ఈనెల 20న స్వామిని దర్శించుకోనున్నారు. విషయం తెలిసిన చర్చ్ అధికారులు ఇది తగదని, వివరణ ఇవ్వాలని మనోజ్‌ను ఆదేశిం చారు. దానికి ఆయన దీటుగా స్పందించారు. వివరణ ఇవ్వకుండా తన ఐడి కార్డు, ప్రీస్ట్‌హుడ్ తీసుకున్నప్పుడు ఇచ్చిన లైసెన్స్‌ను తిరిగి ఇచ్చేశారు. అంతేకా కుండా ఆంగ్లికన్ చర్చ్ ఆఫ్‌ఇండియా సిద్ధాంతాలు, నియమాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు అంగీకరించారు. దేవుడు ప్రతిఒక్కరినీ కులమత విశ్వాసాలతో సంబంధం లేకుండా ప్రేమించమన్నాడని, కాబట్టి మీరు చర్చిసిద్ధాంతాన్ని అనుసరిస్తారా? లేదంటే దేవుడి సిద్ధాంతాన్ని అనుసరించాలా? అనేది నిర్ణయించుకోవచ్చని పేర్కొన్నారు. తన దీక్షపై వస్తున్న విమర్శలకు మనోజ్ ఫేస్‌బుక్‌లో వీడియో ద్వారా స్పందించారు. మీరు ప్రేమించేది చర్చినా? దేవు డినా? అన్నది మీరు నిర్ణయించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రీస్ట్‌హుడ్ తీసుకోవ డానికి ముందు మనోజ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. అయ్యప్పస్వామి దీక్ష తీసుకున్న మనోజ్‌నల్లదుస్తులు ధరించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

వార్త, ఖమ్మం, మంగళవారం 12 సెప్టెంబరు 2023

# దేశమంతటికీ తెలంగాణ నమూనా.. రాష్ట్రానికేమో సిద్ధిపేట మోడల్



బి ఫార్మసీ కళాశాలను ప్రారంభిస్తున్న మంత్రులు సబితాఇంద్రారెడ్డి, హరీశ్‌రావు

## తొమ్మిదేళ్లలో వెయ్యి గురుకులాలు ఏర్పాటు

## విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

**సిద్దిపేట (చిన్నకోడూరు), ప్రభాతవార్త ప్రతినిధి :** దేశమంతా అభివృద్ధిలో తెలంగాణనే మోడల్‌గా నిలుస్తుంటే తెలంగాణకే సిద్దిపేట మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. చిన్న కోడూరు మండల పరిధిలోని రామంచలో సోమవారం అమె మంత్రి తన్నీరు హరీశ్‌రావుతో కలిసి రంగనాయక స్వామి బీ ఫార్మసీ కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడుతూ సిఎం కెసిఅర్ కేజీ టూ పీజీ ఉచిత విద్యాను అ ందించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. 9 యేండ్లలో వెయ్యి గురుకులాలు ఏర్పాటు చేసి దేశంలోనే ఎక్కడా లేని విధంగా నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. 9 యేండ్లలో 1450 గురుకుల జూనియర్ కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. త్వరలోనే సిఎం కెసిఅర్ మహిళా యూనివర్శిటీని ఏర్పాటు చేయబోతున్నారని. సిఎం కెసిఅర్ అడపిల్లల చదువుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మంత్రి హరీష్‌రావుకు ఉద్యమ సమయంలో ఏదైతే అరాటం, తపన ఉండేదో ఇప్పుడు కూడా అదే కమిట్మెంట్‌తో ఉన్నారని తెలిపారు. బీ ఫార్మసీ కాలేజీని ప్రారంభించుకోవడం వెనుక హరీష్‌రావు కృషి ఎంతో ఉందన్నారు.

**తిట్టడంలో పోటీ పడుతోన్న ప్రతిపక్షాలు: మంత్రి హరీశ్‌రావు**

అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపేందుకు బీఅర్ఎస్ ప్రభుత్వం పోటీ పడుతుంటే ప్రతిపక్షాలు మాత్రం తిట్టడంలో పోటీ పడుతున్నాయని రాష్ట్ర అర్థిక,అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 3 లక్షల ఐటీ ఉద్యోగాలుంటే నేడు 10 లక్షల ఐటీ ఉద్యోగాలకు తెలంగాణ నిలయంగా మారిందన్నారు. చంద్రబాబు ముఖ్యమ ంత్రిగా ఉన్న సమయంలో ఐటీ..ఐటీ అని అనేవారని నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఅర్ హయాంలో హైదారాబాద్ ఐటీతో పాటు వ్యవసాయ రంగంలో దూసుకుపోతుందన్నారు. పాపం చంద్రబాబు అరెస్టయినట్లు ఉన్నారు అ విషయంలో తాను ఏలాంటి వ్యాఖ్యాలు చేయనని మంత్రి తెలిపారు.

ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబిబిఎస్ సీట్లు ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. డాక్టర్ ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. సిద్దిపేట విద్యా లయాలకు నిలయంగా మారిందన్నారు. సిద్దిపేటలో బీ ఫార్మసీ కాలేజీని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ ఎంతో మందికి విద్యను, ఉపాధిని కల్పిస్తుందన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ తదితరులు మాట్లాడారు. ఎంపి కూర మాణిక్యరెడ్డి, నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రభశంకర్, రవీందర్‌రెడ్డి ప్రజాప్రతినిధులు సంతోషి, వెంకటలక్ష్మీ, పార్టీ శ్రేణులు రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.



కోకాపేట్‌లో సగరుల ఆత్మగౌరవ భవననిర్మాణ పనుల శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

# సబ్బండ వర్గాల సంక్షేమానికి సిఎం పెద్దపీట

## మంత్రి మహేందర్‌రెడ్డి

### కోకాపేట్‌లో సగరుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** తెలంగాణలోని సబ్బండ వర్గాల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేటగుట్టపై సగ రుల ఆత్మగౌరవ భవన నిర్మాణపనులకు 2 ఎకరాల స్థలంలో మంత్రులు మహేం దర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో అన్ని కుల సంఘాలకు సముచిత స్థానం ఇచ్చి, ఆత్మగౌరవ భవనాలు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. కుల వృత్తిదారుల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు సిఎం కెసిఆర్ అనేక సంస్కరణలు అమలు చేస్తున్నా రన్నారు. అర్హులైన సగరులందరికి 100 శాతం సబ్సిడీకింద అర్హులైన ప్రతీ ఒక్కరికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించబోతున్నామన్నారు. ప్రపంచంలో ఎక్కడా తెలంగాణలో వలే ఇంటింటికి నల్లాకనెక్షన్‌లు ఇచ్చి, మంచినీటిని సరఫరా చేయడం లేదన్నారు. మిషన్ భగీరథతో తెలంగాణలోని ప్రతీ మారుమూల గ్రామం, మండలం, మున్సిపల్, పట్టణాల్లో మంచినీరు అందుతుందని తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై భగీరథుని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, సగరులను బిసి–డి నుంచి బిసి– ఎ గ్రూపులోకి చేర్చా లని సిఎం కెసిఆర్‌ను కోరుతామని మంత్రులు హామీనిచ్చారు. రెండు ఎకరాల భూమితోపాటు భవ్యమైన భవనాన్ని నిర్మించుకునేందుకు రూ.2.కోట్ల నిధులు కూడా మంజూరుచేశారని, సరిపోనిఎడల మరిన్ని నిధులు ఇవ్వనున్నట్లు మంత్రులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, యాద య్య, సగర కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సాగర్, సీనియర్ నాయ కుడు మారుతీసాగర్, వందలాది మంది సగర కులస్థులు పాల్గొన్నారు.

# అసోంలో కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



సోమవారం అసోంలోని కామాఖ్య అమ్మవారి ఆలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 11:** అసోంలోని గువ హాటిలో ఉన్న కామా ఖ్య అమ్మవారిని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం దర్శించు కున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న కవితకు అర్చకులు ఘనస్వాగతం పలి కారు. కామాఖ్య ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... తెలం గాణ,దేశ ప్రజలు సుఖ సంతోషాలతో సు భిక్షంగా ఉండాలని ప్రార్థించానని తెలి పారు. బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తారని సిఎం కెసిఆర్‌ను మరోసారి భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని స్పష్టం చేశారు. నాలుగైదు సంవత్సరాల క్రితం ఒకసారి అమ్మవారిని దర్శించుకున్నానని,తాజాగా కామాఖ్య దేవిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మికతలో భారతదేశం విరజిల్లుతోందని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ప్రత్యేక ఉందని తెలిపారు. ఈశాన్య రాష్ట్రంలో ముఖ్యమైన అసోంలో ఉన్న కామాఖ్య దేవిని దర్శించుకునే భాగ్యం తనకు కలగడం సంతోషంగా ఉందని చెప్పారు.

## ఎన్నికల్లో డబ్బు పాత్రను తగ్గించేందుకు

# ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వినూత్న ప్రచారం

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్ని కల్లో డబ్బు ప్రభావాన్ని పూర్తిగా తగ్గించేందుకు, మద్యం సరఫరాను నివారిం చేందుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు వినూత్న కార్యక్రమం చేబట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఎన్నికల్లో డబ్బు పాత్ర వల్ల కలిగే అనర్థాలతో పాటు మద్యం అమ్మకాల వల్ల జరిగే దుష్పరిణామాల గురించి ఆ సంస్థ ఆడియోలతో పాటు కరపత్రాలను ముద్రించి ప్రజల్లో పంపిణీ చేయాలని నిర్ణయించింది. సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి ఈ మేరకు సోమవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు.

గతంలో ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఓటర్లకు భోజ నాలు, మద్యంతో సరిపెట్టేవారని, ప్రస్తుతం డబ్బుల పంపిణీ జరుగుతుందని, కొన్నిచోట్ల ఓటర్లు డబ్బులు ఇస్తేకానీ ఓట్లు వేయబోమని ప్ల కార్డులు ప్రదర్శించే వరకు పరిస్థితులు వచ్చాయని ఆయన ఆవేదన చెందారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరమని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఎన్నికల్లో డబ్బు పాత్రను, మద్యం సరఫరాను నివారించేందుకు, ప్రజల్లో చైతన్యం తేవాలని నిర్ణయించిందని ఆయన వెల్లడించారు.

ఇందులో భాగంగా మొ దటగా ఒక ఆడియో విడుదల చేశామని ఆయన తెలిపారు. దీంతో పాటు ఓటర్లరు జాగృతి చేసేందుకు కరపత్రాలు ముద్రించి వీటిని ప్రజలకు విస్తృతంగా పంపిణీ చే స్తామని, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. దీంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి తాము సూచనలు చేస్తామని, ఎన్నికల వేళ డబ్బుల పంపిణీపై నిఘా వుంచాలని కోరుతున్నామని, డబ్బులతో పట్టుబడ్డ అభ్యర్థులపై కేసులు నమోదు చేయాలని, ఇదే సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు మద్యం అమ్మకాలను నిషేధించాలని పద్మనాభ రెడ్డి కోరారు.

# అటవీ అమరవీరుల త్యాగాలను మరువలేం

- వారి కుటుంబాలకు అండగా ప్రభుత్వం
- ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** అటవీశాఖ అమరవీరుల త్యాగాలను ఎన్నడు మరువలేమని రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ పాతబస్తీ జూపార్కులో సోమవారం జరిగిన జాతీయ అమర వీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జూపార్కు స్మారక చిహ్నం వద్ద మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి,రాష్ట్ర అటవీశాఖ అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది అటవీ అమర వీరులకు పుష్పాలు ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మం త్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడటానికి ప్రాణాలర్పించి వీర మరణం పొందిన అటవీ శాఖ ఉద్యోగుల త్యాగాలు మరువలేనివని తెలిపారు.1984 నుంచి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో 22 మంది ప్రాణాలు కోల్పోవటం జరిగిందని,విధి నిర్వాహణలో అశువులు బాసిన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.రాష్ట్రంలో పని చేస్తున్న అటవీ శాఖ ఉద్యోగులు,సిబ్బందికి అన్ని రకాల సహాయకారాలు అందిస్తుందని,అటవీ సంపదను రక్షించటానికి ప్రాణాలను సైతం లెక్క చేయకుండ అహర్నిశలు కృషి చేస్తున్నందుకు అభినందిస్తున్నానని ,అటవీ శాఖ సంపద పరిరక్షణలో ప్రజలు కూడ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపు నిచ్చారు.భద్రాది– కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ రేంజ్ ఆధికారి శ్రీనివాస్‌రావు గత సంవత్సరం నవంబరు నెల 22వ తేదీన గుత్తి కోయల చేతిలో ప్రాణాలు కోల్పోయారని,ముఖ్యమంత్రి కేసిఆర్ శ్రీనివాస్‌రావు సతీమణి నాగలక్ష్మికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇచ్చి యాభై లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా,ఖమ్మం జిల్లాలో 500 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించటం జరిగిందని ఆయన తెలిపారు.అటవీ అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని ఆయన తెలియజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా లక్ష యాభై వేల గిరిజన కుటుంబాలకు 4.06 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు అందజేస్తున్నామని,పట్టాలతో పాటు రైతుబంధు,రైతుబీమా పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

**అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు**

2022–23 సంవత్సరంలో అటవీరక్షణలో భాగంగా అటవీ శాఖ అధికారులు 79,735 కేసులను నమోదు చేసి 43,56 కోట్ల రూపాయలను జరిమానా విధించారు.7.31 కోట్ల విలువ చేసే కలపను స్వాధీనం చేసుకున్నారు. 15,122 వాహనాలను జప్తు చేశారు.12,019 అటవీ భూ అక్రమణ కేసులు నమోదు చేశారు.

అటవీ ప్రాంతంలో చెట్లను నరికిన అగంతకులపై 26,408 కేసులు నమోదు చేసి 57.81 కోట్ల విలువ చేసే కలపను స్వాధీనం చేసుకున్నారు.రాష్ట్ర అటవీశాఖను బలోపేతం చేయటానికి గత సంవత్సరం 1393 ఫారెస్ట్ బీట్ అధికారులు,14 ఫారెస్ట్ రేంజ్ అధికారుల ఉదో ్యగాల నియామాలకు భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని, అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి 2,181 వాహనాలను సమకూర్చటం జరిగిందని ఆయన వెల్లడించారు. అడవుల రక్షణ, స్మగ్లింగ్‌ను అరికట్టడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ మార్గనిర్దేశం మేరకు అనేక సమగ్రమైన చర్యలు ప్రారంభించబడ్డాయన్నారు.

# కార్పొరేటర్లకు దోచిపెడుతున్న పిఎం మోడీ, సిఎం కెసిఆర్

## కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావు, కోదండరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ, తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భూస్వాములకు కార్పొరేటర్లకు దోచిపెడుతున్నారదని పేదలను పట్టించుకోవడంలేదని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు ఆరోపిం చారు. గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల భూమలను లాక్కొని వెంచర్లకు అమ్మెస్తున్నారని ఆరోపించారు. ఖానాపూర్, కోకపేటలో కాంగ్రెస్ పంచిన భూములను కెసిఅర్ బలవంతగా గుంజుకొని అమ్మినారని ఆరోపించారు. ఇందిరాగాంధీ హయాంలో ఇవి ఇచ్చారని అన్నారు. ధరణి ధనవంతులకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు.దళిత బంధు లబ్దిదారుల నుంచి 3లక్షల రూపాయలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. సోనియాగాంధీ సభ తరువాత 19,20 తేదిల్లో అన్ని పార్టీలను పిలుస్త దళితబంధు ఎవరికి ఇచ్చారో అడుగుతా అని ఆయన తెలిపారు. పేదోడికి అన్యాయం జరిగితే అక్కడ వుంటా అని అన్నారు. కోదండరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ శివారులో కెసిఆర్ బహుళజాతి సంస్థలకు రెండువేల ఎకరాల అసైన్డ్ భూమి ఇచ్చారని ఆరోపించారు. గజ్వేల్‌లో గుజరాత్ కంపెనీకి 1500 ఎకరాలు ఇచ్చారని దుయ్యబట్టారు. ఇప్పటివరకు మొత్తం 10వేల ఎకరాల అసైన్డ్‌లాండ్ వివిధ కంపెనీలకు ఇచ్చారని ఆరోపించారు. అసైన్డ్ భూములు రెవెన్యూ చట్టం ప్రకారం అమ్మడానికి వీలు లేదు. కాంగ్రెస్ పేదలకు పంచిపెట్టిన భూములతో కెసిఆర్ రియల్ వ్యాపారం చేస్తున్నారు

**జగన్‌కు చంద్రబాబుపై కక్ష సాధింపు తగదు: విహెచ్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కక్షసాధింపు కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడిని అరెస్టు చేశారని వి.హనుమంతరావు ఆవేదన చెందారు. కేంద్రహోం మంత్రి అమిత్‌షా, నరేంద్రమోది మొదలు పెట్టిన రాజకీయాన్ని జగన్ ఆచరణలో పెట్టారని ఆయన మండి పడ్డారు. జగన్ వచ్చాక రాజకీయాలు భ్రష్టు పట్టించారు. కాంగ్రెస్ హయాంలో ప్రతిపక్షనేతలను ఇబ్బంది పెట్టేవారము కాదని అన్నారు. హనుమంతరావు చంద్రబాబు అరెస్టును ఖండించారు.

# ప్రతిభను గుర్తించపోతే ప్రగతి శూన్యం

## శాంతా బయోటెక్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ కె.ఐ.వరప్రసాదరెడ్డి

## 22మంది ప్రముఖులకు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాల ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** సమాజంలో సరైన సేవకులకు సరైన గుర్తింపు ఎంతో అవసరమని, ప్రతిభావంతులను గుర్తించడం కోసం ఒక శాఖను ఏర్పాటుచేసి వెతికిపట్టుకొని సరైన అవార్డులతో సత్కరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మరుగున పడిన మాణిక్యాలను వెలికితీస్తే ఉజ్వలకాంతులను విరాజిల్లు తారని, ప్రతిభను గుర్తించకపోతే ప్రగతే ఉండదని శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు, పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి అన్నారు. నేడు ప్రతిభ, ప్రతిభావంతులకు పట్టం కట్టనందుకే అనేకానేక వ్యవస్థల్లో అస్థవ్యస్థత ఏర్పడి ప్రతిభకు స్థానం లేకుండాపోయి, ఆఖరికి అవార్డులు కొనుక్కునే దుస్థితికి వచ్చాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు ప్రతిభావంతులను పారదర్శకంగా ఎంపిక చేయడంలో కృషిని సమర్ధించక, ఎంతగానో పొగడకతప్పదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా వివిధరంగాల్లో విశేషమైన కృషిచేసిన ప్రముఖులకు కీర్తి పురస్కారాల ప్రదానోత్సవం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సోమవారం సాయంత్రం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తండెగ కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.వరప్రసాదరెడ్డి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జి రింగు రామమూర్తిలతో కలిసి ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 22మంది : డా. చెన్నమనేని హన్మంతరావు ఆధ్యాత్మిక; డా. వెలు దండ వెంకటేశ్వరావు ప్రాచీన; సంగెనేని రవీంద్ర సృజనాత్మక; ఎన్.గోపాలకృష్ణ కాల్పనిక; చేవూరు సుబ్బారావు అనువాద సాహిత్యం; డా. రూప్‌కుమార్ దబ్బీకార్ అనువాదం;




కీర్తి పురస్కార గ్రహీతలతో వరప్రసాదరెడ్డి, కిషన్‌రావు, రమేష్, రామమూర్తి తదితరులు

సంగనభట్ల చిన్నరామకిష్టయ్య బాలసాహిత్యం; చలసాని వసుమతి ఉత్తమ రచయిత్రి; కె.ప్రభాకర్ వచనకవిత; చెఱకు సత్యనారాయణరెడ్డి గేయకవిత; నందాపురం బిచ్చయ్య పద్యరచన; డా. శాస్త్రుల రఘుపతి పద్యరచన; కూర చిదంబరం కథ; చుండూరు సీత నవల; రాచమల్ల ఉపేందర్ హాస్యరచన; ఎన్.ఆర్.పృథ్వి వివిధప్రక్రియలు; వెంకు జనరంజన విజ్ఞానం; డా. గుంజి వెంకటరత్నం పరిశోధన; ప్రొ. అన్నంరాజు సుబ్బారావు సాహిత్య విమర్శ; వేముల వెంకటేశ్వర్లు సాంస్కృతిక సంస్థ నిర్వహణ; వల్లూరి రమేష్ అవధా నం; డా. షేక్‌హసీన జీవితచరిత్రలను శాలువా, జ్ఞా 4పికలతో ఘనంగా సత్క రించి ఒక్కొక్కరికి విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక కీర్తి పురస్కారంతోపాటు రూ. 5,116 నగదు బహుమతిని అందజేసి అభినందించారు. ముందుగా సభకు భట్టురమేష్ స్వాగతంపలుకగా రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# బిర్యాని తినడానికి వెళ్తే.. కొట్టి చంపేశారు

## పంజాగుట్ట మెరీడియన్ రెస్టారెంట్‌లో దారుణం

### ఎక్స్‌ట్రా పెరుగు అడిగినందుకు వినియోగదారుడిపై దాడి

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాధితుడి మృతి



లియాకత్ (ఫైల్)

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** నగరంలోని పంజాగుట్టలో దారుణం చోటు చేసుకుంది. ఎక్స్‌ట్రా పెరుగు ఓయువకుడి ప్రాణం తీసింది.హోటల్‌లో బిర్యానీ తినేందుకు వెళ్ళిన యువకుడు సిబ్బందిని ఎక్స్‌ట్రా పెరుగు అడగటంతో వివాదం మొదలైంది. ఆ తర్వాత హోటల్ సిబ్బంది దాడి చేయడంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు,. వివరాల్లోకి వెళ్తే ..పాతబస్తీ చాంద్రాయణగుట్టకు చెందిన లియాకత్ అనే యువకుడు పంజాగుట్ట మెరిడియన్ హోటల్‌లో ఆదివారం రాత్రి బిర్యాని తినేందుకు వెళ్ళాడు. బిర్యానీ అర్డర్ ఇవ్వగా..హోటల్ సిబ్బంది తెచ్చి ఇచ్చారు. ఆతర్వాత అతడు ఎక్స్‌ట్రా పెరుగు తీసుకురావాలని హోటల్‌సిబ్బందిని అడిగాడు.ఈక్రమంలో హోటల్ సిబ్బందికి, లియాకత్ మధ్య గొడవ మొదలైంది. దీంతో లియాకత్‌పై సిబ్బంది విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పంజాగుట్ట పోలీసులు హోటల్‌కు చేరుకున్నారు. లియాకత్‌తోపాటు మెరిడియన్ హోటల్ సిబ్బందిని స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతుండానే లియాకత్ ఉన్నట్లుండి స్పృహతప్పి పడిపోయాడు. వెంటనే స్థానికంగా ఉన్న డెక్కన్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మరణించాడు. దీంతో పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. విషయం తెలుసుకున్న మృతుడి బంధువులు డెక్కన్ హాస్పిటల్ దగ్గరికి చేరుకుని ఆందోళనకు దిగారు. దాడి జరిగిన వెంటనే అస్పత్రికి తీసుకెళ్లకుండా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడంతోనే లియాకత్ మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రెహమత్‌బేగ్ పోలీసులతో మాట్లాడి యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కేసు నమోదు చేసుకున్న పంజాగుట్ట పోలీసులు మెరిడియన్ హోటల్ సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# నీటి డ్రమ్ములో పడి కార్మికుడి మృతి



రాథోడ్ దశరథ్ (ఫైల్)

**జహీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** నీటి డ్రమ్ములో పడి కార్మికుడు మృతి చెందిన సంఘటన గోవింద్‌పూర్ గ్రామ శివారులోని హాట్సన్ ఐస్‌క్రీమ్ కర్మాగారంలో సోమ వారం చోటుచేసుకుంది. నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం మిర్జంపల్లి తండాకు చెందిన రాథోడ్‌దశరథ్ హాట్‌సన్ కర్మాగారంలో ప్లంబర్ పనులు చేస్తూ వాటర్ డ్రమ్ములు మెయింటేనెన్స్ చూసుకుంటూ ఉన్నాడన్నారు. సోమవారం ఉదయం పనిలో భాగంగా నీటి డ్రమ్ముల వద్ద మరమ్మత్తు పనులు చేస్తున్న తరుణంలో ప్రమాద వశాస్తు నీటి డ్రమ్ములో పడి మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకున్న రాథోడ్ దశరథ్, తండా వాసులు కర్మాగారం వద్దకు చేరుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న చిరాగ్‌పల్లి ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని డ్రమ్ములోని నుంచి శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసు పత్రికి తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరిం చారు. మృతుడి కుటుంబసభ్యులకు పరిహారం అందించేందుకు కర్మాగారం యాజమాన్యం సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.



కిషన్‌రెడ్డికి దరఖాస్తు ఫారాన్ని అందజేస్తున్న జీవిత రాజశేఖర్

# జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా నటి జీవితరాజశేఖర్

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక జూబ్లీహిల్స్ నియోజకవర్గం భాజపా అభ్యర్థిగా ప్రముఖ నటి జీవిత రాజశేఖర్ దరఖాస్తు చేయడంతో కొత్త చర్చ మొదలైంది. మొదటి నుంచి భారతీయ జనతా పార్టీలో పని చేస్తున్న జీవిత దరఖాస్తు దాఖలుకు చివరి రోజున ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయంలో దరఖాస్తు ఫారాన్ని సోమవారం అందజేశారు. ఇదిలావుండగా ఇప్పటివరకు ఎలాంటి పదవులను ఆశించకుండా పార్టీ ప్రతిష్ట కోసం చురుకైన పాత్ర పోషిస్తున్న జీవిత రాజశేఖర్ సినీ ఫీల్డ్‌లో అరంగ్రేటం చేసినప్పటి నుంచి ఈ ప్రాంతంలోనే నివాసం ఉంటున్నారు. కోవిడ్ పరియడ్‌లో కూడా ఇదే ప్రాంతంలో ఎన్నో సమాజిక సేవా కార్యక్రమాలు చేశారు. సినిమా ఫీల్డ్‌కు చెందిన కార్మికులు, ప్రముఖులు ఇక్కడే స్థిర నివాసం ఏర్పరుచుకుని ఉండటం కూడా జీవితనకు కలిసొచ్చే అంశంగా పలువురు భావిస్తున్నారు. ముక్కుసూటిగా తన అభిప్రాయాన్ని చెప్పే జీవిత ఏ విషయంలోనైనా సంశయపడకుండా దూసుకుపోయే మనస్తత్వం ఆమెది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా జీవితను నిలబెడితే అధికార పార్టీ భారత రాష్ట్ర సమితిని జూబ్లీహిల్స్‌లో ఎదుర్కొనే అవకాశం ఉన్నదని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ రెండుసార్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కొసమెరుపేమిటంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గంతో పాటు కూకట్‌పల్లి, ఖైరతాబాద్, సనత్‌నగర్, సికింద్రబాద్ నియోజకవర్గాలకు కూడా జీవిత రాజశేఖర్ దరఖాస్తు చేసుకోవడం విశేషం.

## గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడిన
# 10 మంది వైద్యవిద్యార్థుల సస్పెన్షన్

**హైదరాబాద్( సికిందరాబాద్), సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** గాంధీ మెడికల్ కాలేజీలో జూనియర్ వైద్య విద్యార్థులను ర్యాగింగ్ చేసిన సీనియర్ వైద్య విద్యార్థులను సస్పెండ్ చేశారు. ఒక సంవత్సరం పాటు కాలేజీ, హాస్టల్స్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. గాంధీ మెడికల్ కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఇటీవల జూనియర్లు, సీనియర్‌లతో పాటు వారి తల్లితండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అయితే నూతనంగా కాలేజీలో చేరిన వైద్య విద్యార్థులను రాత్రి సమయాల్లో హాస్టల్ రూమ్స్‌లో సీనియర్‌లు గత వారం రోజులుగా ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారు. వేదింపులు భరించలేక జూనియర్‌లు కళశాల యాంటీ ర్యాగింగ్ కమిటీతో పాటు ఢిల్లీలోని యూజీసీ యాంటీ ర్యాగింగ్ సెల్‌కు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. యూజీసీ యాంటీ ర్యాగింగ్ సెల్ నుంచి గాంధీ మెడికల్ కాలేజీ, డీఎంఈకి ఈమెయిల్ పంపించారు. దీంతో కళశాలలో ఉన్న యాంటీ ర్యాగింగ్ కమిటీ సోమవారం సమావేశమయ్యారు. అంతకుముందు అంతర్గత విచారణ చేప్టారు. జూనియర్‌లు తాము ర్యాగింగ్‌కు గురైన విధానాన్ని విచారిచడంతో పాటు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీంచాలని కోరుతూ ర్యాగింగ్ పాల్పడిన సీనియర్ల వివరాలను అందుకు సంబంధించిన ఆధారాలను అందించారు. రెండు బ్యాచ్‌లుగా ఏర్పడిన పదిమంది సీనియర్ వైద్య విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడినట్లు విచారణలో తేలడంతో వారిని కళాశాల, హాస్టల్ నుంచి ఏడాది పాటు సస్పెండ్ చేస్తూ డీఎంఈ రమేష్ రెడ్డి ఉత్తర్వులు జారి చేశారు. సస్పెండ్ చేసిన వైద్య విద్యార్థుల వివరాలు వెల్లడించేందుకు గాంధీ కళశాల అధికారులు నిరాకరించారు. గతేదాది కూడా గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడిన సుమారు 15 మంది విద్యార్థులను కొన్ని రోజులపాటు సస్పెండ్ చేసి మరోసారి ర్యాగింగ్ చేయమని విద్యార్థులు, వారి తల్లితండ్రులతో లిఃత పూర్వకంగా రాయించుకోవడం గమనార్హం.

**ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: డిఎంఇ రమేష్‌రెడ్డి**

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి హెచ్చరించారు. గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడిన 10 మంది సీనియర్‌లను ఏడాది పాటు సస్పెండ్ చేసినట్లు స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేశామని, వైద్య విద్యార్థులు, వారి తల్లితండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ర్యాగింగ్‌పై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ర్యాగింగ్ నిరోధక చట్టాలను మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.

# 15న బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 11:** ఈనెల 15న మధ్యాహ్నం ప్రగతి భవన్‌లో పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. ఈనెల 18వ తేదీ నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ వైఖరి, అనుసరించాల్సిన వ్యూహం చర్చించనున్నారు. సంబంధిత అంశాలపై చర్చించడానికి, పార్టీ రాజ్యసభ, లోక్‌సభ సభ్యులందరూ తప్పకుండా హాజరు కావాలని పార్టీ అధినేత సిఎం కెసిఆర్ కోరారు.

# నేటి నుండి భద్రాచలంలో ఆదివాసీల జాతీయ సదస్సు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో ఆదివాసీల జాతీయ సదస్సు జరగనుంది. గతంలో గుజరాత్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఆదివాసీల జాతీయ సదస్సు జరగ్గా ఈ సారి తెలంగాణలో నిర్వహించడం ఇదే తొలిసారి. ఆదివాసీ సమన్వయ మంచ్ భారత్ ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో భద్రాచలంలో జాతీయ సదస్సుకు ఇప్పటికే ఏర్పాటున్ల దాదాపు పూర్తి చేశారు. ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల నుండి 1,000 మంది ఆదివాసీ ప్రతినిధులు హాజరవుతారని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# బంగాళాఖాతంలో భూకంపం

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో భూకంపం సంభవించింది. సోమవారం తెల్లవారు జామున సంభవించిన కంపనం రిక్టర్ స్కేలుపై 4.4 తీవ్ర నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ నివేదించింది. రాత్రి 1.29 గంటలకు సంభవించిన ఈ భూకంపం భూమి ఉపరితలం నుండి 70 కిలో మీటర్ల లోతులో ఉందని వెల్లడించింది. భూకంపం యొక్క కేంద్రం ఉత్తర అక్షాంశం 9.75 డిగ్రీలు, రేఖాంశం 84.12 డిగ్రీల తూర్పున ఉంది. దీనికి కారణంగా సముద్రంలో అక్కడక్కడ భారీ అలలు సంభించినట్లు వివరించింది.

# గణేశ ఉత్సవాల వేళ బలవంత చందాలు చేయరాదు: సిటీ కొత్వాల్ ఆనంద్

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: గణేష్ ఉత్సవాల బలవంతంగా ఎవరైనా చందాలు వసూలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని సిటీ కొత్వాల్ ఆనంద్ హెచ్చరించారు. బొగ్గులకుంటలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎవరైనా ఇష్టపూర్వకంగా చందాలు ఇస్తే తీసుకోవాలని, బలవంతంగా వసూలు చేయరాదని హెచ్చరించారు. ఈ నెల 18వ తేదీన ఉత్సవాలు మొదలై 28, 29వ తేదీల్లో జరిగే నిమజ్జనంతో ముగుస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

# నా వాంగ్మూలం ఆధారంగా అరెస్ట్ చేశారనడం సరికాదు

## విశ్రాంత ఐఏఎస్ అధికారి రమేష్

## ఆయన స్టేట్‌మెంట్‌తో చంద్రాబాబుపై కేసులు పెట్టలేదు : సిఐడి స్పష్టీకరణ



**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో తన స్టేట్‌మెంట్ ఆధారంగా కేసులు పెట్టడం, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసినట్లు ప్రచారం జరగడం ఆశ్చర్యకరమని విశ్రాంత ఐఎఎస్ అధికారి పివి రమేష్ అన్నారు. గతంలో ఏపీ ప్రభుత్వంలో రమేష్ ఆర్థిక శాఖా ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కేసుపై గతంలో ఆయన సిఐడీకి లిఃతపూర్వక సమాధానాలను ఇచ్చారు. ఈ కేసులో ప్రస్తుతం చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసిన తరువాత తన పేరు ప్రస్తావనకు రావడంతో రమేష్ స్పంధించారు. ఈ కేసు పెట్టడానికి. అరెస్ట్‌లు జరగడానికి తాను ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ఈ వ్యవహారంలో అప్రూవర్‌గా మారినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన ఖండించారు. తనకు ఈ వ్యవహారంలో తెలిసినంత వరకు ఆర్థిక శాఖ ఎటువంటి తప్పు చేయలేదని ఆయన స్పష్టం చేశారు. తాను చెప్పిన అంశాలను సిఐడీ అధికారులు తమకు అనుకూలంగా మార్చుకున్నట్లు భావిస్తు న్నానని, ఇందులో సిఐడి తీరుపై అనుమానం కలుగుతోందని అన్నారు. నిధులు విడుదల చేసిన వారిలో కొందరి పేర్లు కేసులో లేవని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు అంశంలో ఆ సంస్థ ఎండీ, కార్యదర్శి పాత్ర కీలకంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. సిఎం హోదాలో ఉన్న వ్యక్తుల పరిధి చాలా ఎక్కువగా ఉంటుందని. కొన్ని వందల అంశాలను పర్యవేక్షిస్తుంటారని ఆయన వివరించారు. ఆయా శాఖలలో జరిగే వ్యవహారాలకు అధికారులే ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రతి బ్యాంకు అకౌంట్‌లో ఏం జరుగుతుందో ముఖ్యమంత్రికి తెలిసే అవకాశం ఉండదని, అధికారులపై వత్తిడి తీసుకువచ్చి నిధులు మంజూరు చేయించడం అన్నది జరగదని ఆయన అన్నారు. అప్పట్లో స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో తీసుకున్న కీలకమైన ఫైల్స్ పరిశీలిస్తే వివరాలు స్పష్టంగా తెలుస్తాయని ఆయన వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పై రాసిన నోట్ ఫైల్స్ ఏమయ్యాయయని, తప్పు చేసిన అధికారులను కాకుండా మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం సరికాదని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కాగా రమేష్ ప్రకటనపై సిఐడి అధికారులు స్పంధిస్తూ కేవలం ఆయన ఇచ్చిన కేవలం ఒక్క స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు దర్యాప్తు గాని, అరెస్ట్‌లు గాని జరగడం లేదని స్పష్టం చేశారు. దర్యాప్తు ప్రక్రియలో పీవీ రమేష్ స్టేట్‌మెంట్ ఒక భాగం మాత్రమేనని, ఈ కేసులో ఆరోపణలకు సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. అధికార దుర్వినియోగం సహా నిధుల మళ్లింపునకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. కేసు కోర్టు పరిధిలో ఉండగా పీవీ రమేష్ వ్యాఖ్యలు చేయడం అయోమయానికి గురిచేసే ప్రయత్నంగా కనిపిస్తోందని, ఇది దర్యాప్తు, విచారణలపై ప్రభావం చేయడమేనని పేర్కొన్నారు. ఈ కేసులో అనేక అంశాలు దర్యాప్తు పరిధిలో పరిశీలించడం జరిగిందని, రమేష్ భావిస్తున్నట్లు కేవలం ఒక్క స్టేట్‌మెంట్‌పై ఆధారపడి పేలవంగా కేసును పెట్టలేదని వారు స్పష్టం చేశారు.

# పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని ఊహించలేం

## అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్ సందేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 11:** అడవులు, పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని మనం ఊహించలేమని, అందుకే తెలంగాణ ఏర్పాటైన తొలినాళ్లలోనే సమతుల్య పర్యావరణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నారు. ఇప్పుడు దశాబ్ది తెలంగాణలో ఆ సంకల్పం ఫలితాలు చూస్తున్నామని వివరించారు.

సోమవారంనాడు అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆయన సందేశాన్ని ప్రకటన రూపంలో ఇచ్చారు. అడవుల పునరుద్దరణ, పచ్చదనం పెంపు కోసం ప్రభుత్వం సంకల్పించిన తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి అన్ని వర్గాల మద్దతు లభించటంతో ఇవాళ మనం అద్భుతమైన ఫలితాలను చూస్తున్నామన్నారు. హైదరాబాద్ లాంటి కాంక్రీట్ కీకారణ్యంలో కూడా ఊహించనంత పచ్చదనం పెరగడంతో అంతర్జాతీయ ఉద్యానవన ఉత్పత్తిదారుల సంఘం అందించే వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు-2022 హైదరాబాద్‌కు దక్కిందన్నారు. అభివృద్ధి ఎంత సాధించినా, సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా ప్రకృతి పరిరక్షణ మన ప్రాథమిక ధ్యేయం పర్యావరణ పరంగా తగిన రక్షణ చర్యలు చేపట్టని ఫలితమే గ్లోబల్ వార్మింగ్ రూపంలో చూస్తున్నామన్నారు. అందుకే మనతో పాటు, భవిష్యత్ తరాలు కఊడా ఈ పుడమిపై జీవించే హక్కును కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ దిశగా అటవీశాఖ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమన్నారు. హరిత తెలంగాణ కోసం మన లక్షిత పచ్చదనం 33శాతం సాధించేదాకా కలిసి కట్టుగా పనిచేద్దామన్నారు. ఇదే సమయంలో అటవీ రక్షణ కోసం కార్యదీక్షతో పనిచేసిన అధికారులు, సిబ్బంది 22 మంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారు. వారి అంకితభావం మనందరికీ స్ఫూర్తి దాయకం, అడవుల రక్షణ కోసం ఆత్మార్పణం చేసిన అమరులకు హృదయ పూర్వక శ్రద్ధాంజలి ప్రకటించారు. వీరి ఆశయాలు సజీవంగా ఉండాలంటే ప్రభుత్వం అమలు చేస్తున్న జంగల్ బచావో-జంగల్ బడావో నినాదాన్ని చిత్తశుద్ధితో మనం అమలు చేయాలని కోరారు. సమాజంలోని ప్రతీ ఒక్కరూ ఆ దిశగా ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు.

# గిరిజనులకు కొత్త వెలుగు

## 6 నుంచి 10 శాతానికి రిజర్వేషన్ పెంపు

## తాండాలను పంచాయతీలుగా మార్చాం

## జడ్చర్ల గిరిజన సదస్సులో మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** గిరిజనజాతి అభివృద్ధి, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం ఆమె ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్, కలెక్టర్ రవికుమార్‌తో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం పెద్దాయపల్లి వద్ద రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బంజారా భవన్‌కు శంకుస్థాపన, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గిరిజన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి, వనమోనిగడ్డ రోడ్డు వరకు రూ.2 కోట్లతో నిర్మించనున్న బిటి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్చర్ల మండల కేంద్రం సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన గిరిజన సదస్సులో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధిలో భాగంగా వారికి ఆత్మగౌరవాన్ని కల్పించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి హైదరాబాద్‌లో 50 కోట్ల రూపాయలతో కొమరం భీమ్ ఆదివాసి భవనం నిర్మించడం జరిగిందని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 56 నియోజకర్గాలలో ఒక్కోటి రూ.2 కోట్ల వ్యయంతో రూ.100 కోట్లతో గిరిజన భవనం నిర్మిస్తున్నామని తెలిపారు. గిరిజనులకు సమాజలో గుర్తింపు ఇచ్చేందుకు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్, వేదికపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపి మన్నె, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్

రాష్ట్రంలోని 3146 గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడం జరిగిందని 600 కోట్ల రూపాయలతో వాటికి సొంత భవనాలను మంజూరు చేసిన ఘనత తమదని అన్నారు.

ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలు గిరిజనుల గురించి పట్టించుకోలేదని, అంతేకాక కనీసం సేవాలాల్ మహరాజు గుడిని కట్టలేదని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి జిల్లాలో గిరిజన భవన్‌లు నిర్మించడమే కాకుండా, గిరిజనులకు అండగా ఉంటామని తెలిపారు. 16న రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా ప్రతి తండాలోని గిరిజన బిడ్డలు, రైతు బిడ్డలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై అక్కడినుండి జలాలను తీసుకుని వచ్చి వారి తండాలలో పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# 19లోగా ఓటరు నమోదు, అభ్యంతరాలు, సవరణలకు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** రెండవ ప్రత్యేక సమ్మరి రివిజన్ 2023 కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు, అభ్యంతరాలు, సవరణకు ఈనెల 19వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ముసాయిదా జాబితా విడుదల అయిన నేపథ్యంలో ఓటరు జాబితాలో ముందుగా మీ పేరు ఉందో లేదో ఈసిఐ వెబ్‌సైట్‌లో, ఓటరు హెల్ప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సరిచూసుకోవాలన్నారు. ఫారం.6 ద్వారా అక్టోబరు 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు, ఇప్పటి వరకు ఓటరు జాబితాలో పేరు లేనివారు, ఫారం.6 బి ఓటరు జాబితాలో ఆధార్ అనుసంధానం, అప్‌డేట్, ఫారం 7 ముసాయిదా ఓటరు జాబితా పేరు తొలగింపు, అభ్యంతరాలు, ఫారం.8 ద్వారా ముసాయిదా ఓటరు జాబితాలో పేరులో తప్పులు, ఇంటినెంబరు తప్పుగా ఉన్నప్పుడు, అడ్రస్ మార్పు, సక్రమంగా లేని ఫోటోలు తదితర వాటి మార్పులుచేసుకోవాలన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ సబబు కాదు: బిజెపి ఎంపి లక్ష్మణ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 11:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తప్పుబట్టారు. ఈ మేరకు సోమవారంనాడు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు అరెస్ట్ తీరును బిజెపి తప్పుపడుతోందని, ఎలాంటి వివరణ అడగకుండా చంద్రబాబును అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్ట్ సబబు కాదని, ఎఫ్ఐఆర్‌లో పేరు చేర్చకుండా అరెస్ట్ చేయడం సరికాదని చెప్పారు. మరోవైపు తెలంగాణలో నవంబర్ లేదా డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మార్చి లేదా ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని, అయితే జమిలి ఎన్నికలు జరిపేందుకు సన్నాహాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎప్పుడు కార్యరూపం దాల్చుతాయో మాజీ రాష్ట్రపతి నివేదిక వచ్చాక స్పష్టత వస్తుందని, పార్లమెంట్‌లో బిల్లు పెట్టి అందరి అభిప్రాయాల్ని తీసుకున్న తర్వాతే నిర్ణయం ఉంటుందన్నారు.

# విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

## ● సిపిఐ జాతీయ కార్యదర్శులు నారాయణ, అజీజ్‌పాషా

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శులు నారాయణ, అజీజ్‌పాషా డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలలో భాగంగా ట్యాంక్‌బండ్‌పై వేలాది మందితో ఎర్ర కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం పెట్టిన ఎంఐఎం పార్టీకి కేసీఆర్ లొంగిపోయారని విమర్శించారు. భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సెప్టెంబర్ 11న కమ్యూనిస్ట్ పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిం దని గుర్తుచేశారు. కమ్యూనిస్టులకు భయపడి, అప్పటి నిజాం భారతదేశంలో తెలంగాణను విలీనం చేశారని,



ఎర్ర కవాతులో పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యదర్శులు నారాయణ, అజీజ్‌పాషా

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏమాత్రం పాత్ర లేని బీజేపీ చెట్లుపేరు చెప్పి కాయలు అమ్ముకునేరీతిలో సభలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కేవలం ఎర్రజెండాకు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహం నుండి మగ్దూం మెయినుద్దీన్ వరకు సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎర్రకవాతులో దారి పొడవునా మహిళలు కోలాటం ఆడుతూ, పాటలు పాడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇ.ఎస్.బోసు, ఇ.టి. నరసింహ, పి.ప్రేమ్, బి.వెంకటేశం, ఛాయాదేవి, కమతం యాదగిరి, స్టాలిన్, కే.ధర్మేంద్ర, నిర్లేకంటి శ్రీకాంత్, కాంపెల్లి శ్రీనివాస్, ఎం.డి.ఓమర్‌ఖాన్, ఆర్.శంకర్, చక్రిబాయి, జెర్రిపోతుల కుమార్, అమీనా, ఎస్.కే.లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ లీకై అగ్నిప్రమాదం

## ఒకరి మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** గ్యాస్ లీక్ కావడంతో మంటలు అంటుకుని భార్య, భర్తలతో పాటు ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలైన సంఘటన ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాంధీ నగర్ బస్తీలో నివాసం ఉండే రమేష్ ఉదయం లేవగానే వంట గదిలో గ్యాస్ లీకైన విషయం గమనించకుండానే టీ కోసమని స్టవ్ ఆన్ చేయడంతో ఒక్కసారిగా మంటలు వచ్చి కుటుంబ సభ్యులకు అంటుకున్నాయి. అరుపులు విన్న పొరుగునే ఉన్న రమేష్ సోదరుడు 108కి సమాచారం ఇచ్చి చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రమేష్ (40) మృతి చెందగా ఆయన భార్య శ్రీలత (36), కుమారుడు హర్ష వర్ధన్ (13), కూతురు సీత (6) చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా చికిత్స పొందుతున్న రమేష భార్య, కుమారుడు హర్షవర్ధన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్‌పై అవిశ్వాస నోటీసు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్‌పై రెండోసారి అవిశ్వాసం ప్రకటించారు. దీనికి సంబంధించి తొమ్మిది మంది డైరక్టర్లు చైర్మన్ నారాయణపై అవిశ్వాసం ప్రకటిస్తూ ఇటీవల సహకార అధికారికి నోటీస్ అందచేశారు. తమను సంప్రదించకుండా చైర్మన్ సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ అవిశ్వాసం నుండ గట్టెక్కేందుకు గాను చైర్మన్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో స్వయంగా ఒక మంత్రి రంగంలోకి దిగినట్లు సమాచారం. కాగా గత ఏడాది జూన్ 10వ తేదీన అర్బన్ బ్యాంక్ చైర్మన్ నారాయణపై ఆరుగురు డైరక్టర్లు అవిశ్వాస నోటీసులు అందచేశారు. దీనికి సంబంధించి జూలై 4వ తేదీన బలపరీక్షకు తేదీ ఖరారు చేయగా అవిశ్వాసం పెట్టిన డైరక్టర్లు గైర్హాజరయ్యారు. దీంతో అవిశ్వాసం వీగిపోయినట్లు జిల్లా సహకరా శాఖ అధికారి ప్రకటించారు.

# పిసిసి మాజీ చీఫ్ డి.శ్రీనివాస్ తీవ్రఅస్వస్థత

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ సోమవారం తీవ్ర అస్వస్థకు గురైనారు. గత కొద్దిరోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. సోమవారం కోమా లోకి వెళ్ళడంతో ఆయనను బంజారా హిల్స్‌లోని సిటిన్యూరో ఆసుపత్రిలో చేర్పించినట్లు ఆయన అభిమానులు తెలిపారు. 2004లో డి.శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు పోగా విజయదుందిబి మ్రోగించింది. 2009లో ఆయన నిజామాబాద్ ఎమ్మెల్యేగా ఓటమి పాలైనారు. అనంతరం ఆయన 2014 తరువాత బిఆర్ఎస్‌లో చేరినారు. రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనారు. కెసిఆర్‌తో విభేదించి 2022 వరకు రాజకీయంగా స్తబ్దంగా వున్నారు. ఇటీవలే కాంగ్రెస్‌లో ఆయన చేరినారు. అయితే ఆయన కుమారుడు అరవింద్ బిజెపి పార్టీ నుంచి నిజామాబాద్‌ఎంపిగా వుండటంతో ఆయన కాంగ్రెస్‌లో చేరలేదని మరుసటి రోజునే ప్రకటించారు. ఆయన పెద్దకుమారుడు సంజయ్ కాంగ్రెస్‌లో చేరారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై ఐక్యపోరాటాలు

## రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్


**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** బిజెపి మతోన్మాద, బడా సంపన్నులకు అనుకూలంగా ఉంటూ పేద ప్రజల వ్యతిరేక విధానాలకు, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వ అవినీతి, ఆర్థిక దోపిడీ, రాచరిక పాలనకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు, లౌకిక ,ప్రజాస్వామిక సంస్థలతో కలిసి ఐక్యంగా పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతికి వ్యతిరేకంగా ఉమ్మడి కార్యాచరణను విడుదల చేశారు. రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో చైర్మన్‌గా జస్టిస్ చంద్రకుమార్, సమన్వయకర్తగా నైనాల గోవర్ధన్, కోకన్వీనర్లుగా ప్రతి పార్టీ నుంచి ఒకరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ చంద్రకుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా అదానీ అంబానీ లాంటి కొద్దిమంది పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని వీరి ఆస్తులు అంతులేనంతగా ,పెరిగితే పేద ప్రజల కనీసజీవన విధానం దుర్భరమైన పరస్థితికి వస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణలో ఒక ఆధునిక రాచరిక పాలనను నెలకొలిపి ప్రజల హక్కులను ఉక్కుపాదంతో అణిచివేస్తుందని కావున అన్నిపార్టీలు, సంఘాలు ఐక్యంగా ఉండి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో ఆప్ పోటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** అవినీతికి తావులేకుండా పౌరులకు ఉచిత విద్య, విద్యుత్, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, ఇతర సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వ నిధులను ఉపయోగిస్తామని హామీ ఇస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారాన్ని నిర్వహించి వచ్చే ఎన్నికల్లో ఖాతీ తెరుస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆప్ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు రూపొందించడానికి ఈ నెల 24న హైదరాబాద్‌లో ఆప్ వాలంటీర్ల రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. సోమవారం ఆప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్లు, జిల్లా ఇంఛార్జిలు, మండల కన్వీనర్లు పాల్గొంటారని తెలిపారు.

**సినీనటి హేమ జిల్లోజు ఆప్ చేరిక**

టాలీవుడ్ సినీ నటి హేమ జిల్లోజు ఆమ్ ఆద్మీ పార్టీలో డాక్టర్ దిడ్డి సుధాకర్ సమక్షంలో చేరారు. సుధాకర్ ఆమెకు ఆప్ టోపి అందజేసి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## ఆగస్టు 15న పుష్ప2 ...

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం పుష్ప దిరైజ్..ఎంతటి సంచలన విజయం సాధించిందోతెలిసిందే.. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. అల్లు అర్జున్‌కెరీర్‌లోనేఅతిపెదనద హిట్‌గా నిలిచింది.. తనకు జాతీయ అవార్డు తెచ్చిపెట్టింది కూడ. దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న పుష్ప2 ద రూల్ చిత్రంపై భారీ అంచనాలుఏర్పడ్డాయి... ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. యూనిట్ సోమవారం గుడ్ న్యూస్ చెప్పింది.. పుష్ప2 చిత్రం 2024 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.. వరల్డ్‌వైడ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే వేర్ ఇన్ పుష్ప వీడియో సినిమాపై అంచనాలు పెంచేసింది.




## నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్' లో 'నైషధ'గా సంయుక్త

టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగానటిస్తున్న తాజా చిత్రం డెవిల్.. ఈ మూవీలో ఆయనకు జోడీగా సంయుక్తనటిస్తోంది.. సోమవారం ఆమెపుట్టిన రోజు సందర్భంగా ఆమె పోషించిన పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.. కొబ్బరికాయ, పువ్వులు అన్నింటినీ తీసుకుని గుడిలో పూజకు వెళుతున్న అమ్మాయిగా మంచి లుక్‌లో ఆకట్టుకుంటోంఇ.. పాన్ ఈచిత్రం తెలుగు, కన్నడ, తమిళ, హిందీ, భాషల్లో విడుదలకానుంది.దేవాన్ష్ నామా సమర్పకుడిగా ఉన్నారు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా ఈసినిమాను రూపొందిస్తున్నారు

## శ్రీలంక షెడ్యూల్ స్టార్ట్

విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి.. హిట్ వర్స్ ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం కీలక షూటింగ్ షెడ్యూల్‌ను శ్రీలంకలో ప్రారంభించారు. ఇందులో టీమ్‌ముఖ్యమైన టాకీ భాగాన్ని ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌లతో పాటు ఒక



పాట కోసం కొన్ని మాంటేజ్‌లును చిత్రీకరిస్తున్నారు. వెంకటేష్‌తో పాటు సినిమాలోని నటీనటులు షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ప్రమోషన్స్‌లోభాగంగా వెంకటేష్,నవాజుద్దీన్ సిద్ధిఖీ , ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా , సారా, జయప్రకాష్ క్యారెక్టర్ పోస్టర్లను గతంలోనే విడుదల చేశారు.. ఈసినిమా కథ పూర్తిగా 8 పాత్రల చుట్టూనే తిరుగుతుంటుంది.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీ సైంధవ్‌అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న విడుదల కానుంది.

## పాలిక్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రం

టాలెంటెడ్ దర్శకుడు పాలిక్ ..తాజాగా తన దర్శకత్వంలో బిఎస్ఆర్‌కె క్రియేషన్స్, రావుల రమేష్ క్రియేషన్స్ , పాలిక్ స్టూడియోస్ సంయుక్తంగా ప్రొడక్షన్ నెం2 చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బోగి సుధాకర్, రావుల రమేష్ నిర్మాతలు. ఈచిత్రం సోమవారం ఫిలింనగర్‌లో దైవసన్నిధానంలో పూజా



కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ముఖ్యఅతిథులుగా నిర్మాత దామోదర్‌ప్రసాద్ తొలిసన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. తెలుగు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. తుమ్మలపల్లి రామసత్యనారాయణ స్క్రిప్టును అందించారు.. గూడ రామకృష్ణ గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత మాట్లాడుతూ, అక్టోబర్ నెలలో రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు.. మంచి పీరియాడికల్ మూవీ అన్నారు.. మిత్రుడు సుధాకర్‌గారితో కలిసి నిర్మిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో మరో నిర్మాత భోగి సుధాకర్, తోటపల్లి సాయినాథ్, సినిమాటోగ్రాఫర్ వెంకట్, గబ్బర్‌సింగ్ బ్యాచ్, హీరోయిన్ అనుశ్రీ మాట్లాడారు.

## 'చాంగురే బంగారు రాజా' ను ఎంజాయ్ చేస్తారు

మాస్ మహారాజా రవితేజ ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్ వర్క్స మరో కాన్సెప్ట్ బేస్డ్ చిత్రం చాంగురే బంగారు రాజాతో రాబోతోంది.. సతీష్ వర్మ దర్శకత్వంవహిస్తున్నారు.. ఫ్రైమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తున్నారు. రత్నం హీరోగా నటిస్తున్నారు.. గోల్డీ నిస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది. రవిబాబు, సత్య ప్రధాన తారాగణం.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. సెప్టెంబర్ 15న విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ, టైటిల్ బాగా నచ్చింద న్నారు.. సతీష్ కథ చెప్పగానే పాత వంశీగారు గుర్తుకొచ్చాం న్నారు. కార్యక్రమంలో హరీష్ శంకర్, శ్రీవిష్ణు,కార్తీక్ రత్నం, వివేక్ కూచిబొట్ల,అనుదీప్, ఎస్కేయన్, సందీప్‌రాజ్, శరత్ మరార్, వెంకటేష్ మహా, సినిమా దర్శకుడు సతీష్‌వర్మ, గోల్డీ నిస్సీ తదితరులుమాట్లాడారు.



## సూపర్‌స్టార్‌చే 'జిగర్ తండా డబుల్ ఎక్స్' టీజర్

దర్శక, నిర్మాత కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై కార్తికేయన్ నిర్మించిన చిత్రం జిగర్ తండా డబుల్ ఎక్స్. రాఘవ లారెన్స్,సూర్య ఎస్‌జె ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు..సోమవారం ఈసినిమా టీజర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు విడుదల చేశారు.





తెలుగు టీజర్‌ను మహేష్ విడుదల చేయగా, తమిళ టీజర్‌ను ధనుష్, కన్నడ టీజర్‌ను రక్షిత్‌శెట్టి, మలయాళ టీజర్‌ను దుల్కర్‌సల్మాన్ విడుదల చేశారు. చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. దీపావళికి ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది..నిర్మాత మాట్లాడుతూ, భారీఎత్తున నిర్మించామన్నారు.. దీపావళికి విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ తదితరులు మాట్లాడారు.

## పెదకాపు-1 విజయం సాధించాలి: వివి వినాయక్

శ్రీకాంత్ అడ్డాల తన తాజా చిత్రం పెదకాపు 1 ప్రధాన పాత్రలో విరాట్ కర్ణ ప్రధానపాత్రలో నటిస్తున్నారు.. సాధారణయూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌కాదని తెలిపారు. న్యూఏజ్ పొలిటికల్ స్టోరీ



అన్నారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ , నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ ట్రైలర్ లాంచ్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్‌రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు.

## అందరికీ నచ్చేలా ఉంటుంది:

విశాల్ హీరోగా, రీతూవర్మ హీరోయిన్‌గా నటించినచిత్రం మార్క్ అంటోనీ.. పాన్‌ఇండియా మూవీగా రూపొందుతోంది.. మినీస్టూడియో బ్యానర్‌పై అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో వినోద్‌కుమార్ నిర్మించారు.. ఈచిత్రంలోమరో పాపులర్ నటుడు ఎస్‌జె సూర్య కీరోల్‌లో నటిస్తున్నారు.. విశాల్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయంచేస్తున్నారు.. తెలుగు నటుడు సునీల్, తమిళ దర్శకుడు సెల్వ



రాఘవన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 15న రిలీజ్‌కాబోతోంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నితిన్ మాట్లాడూత, టీజర్ బాగుందన్నారు. సినిమా కచ్చితంగా హిట్ అవుతుందన్నారు.. అధిక్ అద్భుతంగా తీశారన్నారు. సూర్యగారు నటుడిగా, దర్శకుడు నాకు చాలా ఇష్టం అన్నారు ఆయన నటించిన సినిమాలన్నీ హిట్ అవ్వాలని అనుకుంటానని అన్నారు... ఈ మూవీతో ఆయన మరో స్థాయికి వెళ్లాలన్నారు. సెప్టెంబర్ 15న రాబతోందని అన్నారు. కార్యక్రమంలో హీరో విశాల్, అధిక్ రవిచంద్రన్, సునీల్, ఎస్‌జెసూర్య, బెక్కెం వేణుగోపాల్ మాట్లాడారు.



మిస్‌శెట్టి-మిస్టర్ పోలిశెట్టి సక్సెస్‌మీట్ మేకర్స్

## 'మంత్ ఆఫ్ మధు'లో నిజాన్ని నిర్భయంగా చెప్పాం

డిఫరెంట్ చిత్రాలతో బిజీగా ఉన్న నవీన్ చంద్ర, మంచి సినిమాల ఎంపికలో పేరొందిన స్వాతిరెడ్డి, మంత్ ఆఫ్ మధులో కలిసి నటిస్తున్నారు.. భానుమతి అండ్ రామకృష్ణ చిత్రాన్ని అందించిన దర్శకుడు శ్రీకాంత్ నాగోతి ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. యశ్వంత్ ములుకుట్ల క్రిషవ్‌ప్రొడక్షన్స్ హ్యాండ్ పెక్ట్‌స్టోరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.. సుమంత్ దామ సహనిర్మాత.. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుందన్నారు..నవీన్‌చంద్ర, స్వాతిల ఇంటెన్స్ పెర్ఫామెన్స్ హైలెట్‌గా ఉంటుందన్నారు. టీజర్, సాంగ్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. కాగా విడుదల తేదీని మేకర్స్ విడుదలచేశారు.. అక్టోబర్ 6న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుందని తెలిపారు.. స్వాతిరెడ్డి మాట్లాడుతూ, మాకు తెలిసిన నిజాన్ని నిర్భయంగా ఈచిత్రంలోచెప్పామని అందరినీ నచ్చుతుందన్నారు. దర్శకుడే ఈ కథను రాశారన్నారు..ఇదిఫిమేల్ సెంట్రిక్ సినిమా కాదని, అలాగే



బాధ పడేసినిమా కూడ కాదన్నారు. ధైర్యం ఇచ్చే సినిమా అన్నారు అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్ నాగోని, యశ్వంత్ మాట్లాడారు.

# అందంగా మెరవలాంటే జాగ్రత్తలు



'అకేషన్ ఏదైనా సరే.. అందంగా మెరిసిపోవాలి. నలుగురిలోనూ ప్రత్యేకంగా కనిపించాలి.. ఇలా కోరుకోవడం సహజమే. అయితే అందుకు తగిన జాగ్రత్తలు కూడా పాటించాలి. అప్పుడే మనం కోరుకునే అపురూప లావణ్యం సొంతమవుతుందం టున్నారు నిపుణులు.

**ప్రశాంతమైన నిద్ర...**

అందంగా కనిపించేందుకు బయటి నుంచి మనం ఎన్ని పూతలు వేసుకున్నా.. అది తాత్కాలికమే అవుతుంది. లోలోపలి నుంచి మెరుపు సొంతమైనప్పుడే చర్మం ప్రకాశ వంతంగా కనిపిస్తుంది. సుఖ నిద్ర ఇలాంటి శాశ్వతమైన అందాన్ని అందిస్తుందంటు న్నారు నిపుణులు. రోజువారీ పనుల



కారణంగా అలసిన చర్మం, కళ్లు.. తిరిగి విశ్రాంతి పొంది, సాధారణ స్థితికి చేరుకునేది ప్రశాంతమైన నిద్రతోనే.. కాబట్టి రోజూ రాత్రిళ్లు ఎనిమిది గంటలపాటు ఎలాంటి అంతరాయం లేకుండా నిద్ర పోయేలా చూసుకోవడం మంచిది.

**మీకంటూ కాస్త సమయం...**

చాలామంది మహిళలకు ఇటు ఇంటి పనులు, అటు ఆఫీసు బాధ్యతల రీత్యా రోజులో తమకంటూ కాస్త సమయం కేటాయించుకోవడా నికే వీలు పడట్లేదని చెప్పాలి. కానీ ఎలాగైనా ఇందుకు వీలు కుదుర్చు కోమంటున్నారు నిపుణులు. ఈ సమయంలో సౌందర్య పరమైన జాగ్రత్తలు పాటించ డం. మీరు ఎదుర్కొనే చర్మ సమస్యలపై దృష్టి పెట్టి నిపుణుల సలహాలతో వాటిని పరిష్కరించు కోవడం వంటివి చేయడం ద్వారా స్వీయ ప్రేమ పెరుగుతుంది. రోజువారీ ఎదురయ్యే ఒత్తిళ్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. తద్వారా అందమే కాదు. ఆరోగ్యమూ ఇనుమడిస్తుంది.



**వాటిని తరచూ మార్చండి..**

అందంగా మెరిసిపోయే క్రమంలో బెడ్‌షీట్స్, పిల్లో కవర్స్‌ని తరచూ మార్చడం కూడా ముఖ్యమేనంటున్నారు నిపుణులు. లేదంటే వాటిపై ఉండే బ్యాక్టీరియా, చెమట, మృతకణాలు.. తిరిగి చర్మం పైకి చేరి అందాన్ని దెబ్బతీస్తుంటాయి. అందుకే ప్రతి నాలుగు రోజులకోసారి లేదంటే వారానికోసారి బెడ్‌షీట్స్, పిల్లల్లో కవర్స్‌ని మార్చుకోవడం ఉత్తమమన్నది నిపుణుల సూచన.

**సహజ'మే ఉత్తమం!** ఏవైనా ప్రత్యేక సందర్భాలు, తప్పని పరిస్థితుల్లో మాత్రమే మేకప్ ఉపయోగిస్తూ.. సాధారణ సమయాల్లో సాధ్యమైనంత మేరకు మేకప్ లేకుండా ఉండడమే ఉత్తమం అంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల చర్మరంధ్రాలు తెరుచుకొని చర్మం ఆరోగ్యంగా మారుతుంది. అంతేకాదు. సౌందర్య సంరక్షణకు బయట దొరికే ఉత్పత్తులు కాకుండా, సాధ్యమైనంతవరకు ఇలాంటి చిట్కాల్నే ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి.

**.. ఇవి కూడా...**

- ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగడం,
- పోషకాహారం తీసుకోవడం.
- హెయిర్ స్టైలింగ్‌లో భాగంగా బ్లోయర్ డ్రయర్.. వేడిని ఉత్పత్తి చేసే పరికరాలు వాడకపోవడం.
- మేకప్ ఉత్పత్తుల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జాగ్రత్తపడడం.
- చర్మతత్వానికి అనుగుణంగా మేకప్ ఉత్పత్తులను ఎంపిక చేసుకోవడం.
- మేకప్ బ్రష్‌లను తరచూ శుభ్రం చేయడం.
- సన్‌స్క్రీన్ లోషన్ రోజై ఉపయోగించడం.
- ఫేస్‌వైప్స్‌ని తక్కువగా వినియోగించడం.
- చర్మంపై పేరుకొనే మృతకణాలను ఎక్స్ ఫోలియేషన్ పద్ధతి ద్వారా ఎప్పటికప్పుడు తొలగించుకోవడం.
- క్లెన్సింగ్ టోనింగ్-మాయిశ్చరైజింగ్ ప్రక్రియ ద్వారా నిత్యం చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించు కోవడం.. వంటివన్నీ కూడా ముఖ్యమే. ❑

# ఆమె ప్రతిభ, నైపుణ్యాలు విశ్వవ్యాప్తమయ్యాయి..



**పట్టుమని పది కూడా పూర్తిచేయని ఓ మహిళకు.. ప్రతిష్టాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రసంగించే అవకాశం వస్తుందని ఊహించగలమా? మనమే కాదు.. తనకీ అవకాశం వస్తుందని కలలో కూడా అనుకోలేదంటోంది రాజస్థాన్‌కు చెందిన రుమాదేవి. పేదరికాన్ని, వివక్షను జయించి.. తనకున్న హ్యాండ్ ఎంబ్రాయిడరీ నైపుణ్యాలతో సొంతంగా అవకాశాల్ని సృష్టించుకున్న ఆమె. తన చుట్టూ ఉన్న వేలాది మహిళలకు సొంతంగా ఎదిగేందుకు చేయూత నిస్తోంది. ఇలా ఆమె ప్రతిభ, నైపుణ్యాలు రాష్ట్రం దేశమే కాదు. ఖండాలు దాటి విశ్వవ్యాప్త మయ్యాయి. నేటి ఫ్యాషన్ ప్రపంచంలో ఆప్లిక్ ఎంబ్రాయిడరీతో తనదైన గుర్తింపును సొంతం చేసుకున్న రుమా స్ఫూర్తి ప్రయాణం ఎంతోమంది మహిళలకు ఆదర్శం.**

రాజస్థాన్ బార్మర్ జిల్లాలోని రవాట్సర్ గ్రామంలో పుట్టి పెరిగింది రుమా. థార్ ఎడారికి అనుకొని ఉన్న ఆ ఊరు ఇసుక దిబ్బలపైన గుడారాలు వేసుకున్నట్లుగా కనిపిస్తుంది. నాలుగేళ్ల వయసులో తల్లిని పోగొట్టుకున్న ఆమెకు. తండ్రి రెండో పెళ్లి చేసుకోవడంతో ఆయన ప్రేమా కరువైంది. నాన్న ఉండి కూడా తన మామయ్య దగ్గర అనాథగా పెరగాల్సి వచ్చింది రుమా.

**డబ్బుల్లేక బడి మానేసి...** మేనత్త, మేనమామల దగ్గర పెరిగినా.. రుమాకు కష్టాలు తప్పలేదు. చదువుకోవాలని ఉన్నా ఆర్థిక పరిస్థితులు సహకరించక ఎనిమిదో తరగతిలోనే బడి మానే యాల్సి వచ్చిందామె. స్కూల్ మానేశాక అత్తయ్యకు ఇంటి పనుల్లో సహాయపడేదాన్ని మాది ఎడారి ప్రాంతం కావడంతో నీటి ఇక్కట్లు ఎక్కువగా ఉండేవి. దీంతో ఎద్దుల బండిపై పది కిలోమీటర్లు వెళ్లి.. నీళ్లు తీసుకొచ్చేదాన్ని మాఇంటికే కాదు. ఇరుగు పొరుగు ఇళ్లకూ నీళ్లు తీసుకొచ్చి. కొంత డబ్బు తీసు కునేదాన్ని. ఇలా వచ్చిన సొమ్ము ఇంటి అవసరాలకు ఉప యోగపడేది. ఇక పనులన్నీ పూర్తయ్యాక దొరికిన ఖాళీ సమయంలో నానమ్మ దగ్గర కుట్లు పని, ఎంబ్రాయిడరీ నేర్చుకునేదాన్ని. అలా చిన్న వయసు నుంచే నాకుఎంబ్రాయిడరీపై మక్కువ పెరిగింది. పదిహేడేళ్ల వయసులో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన నాకు. అత్తింట్లోనైనా కష్టాలు తప్పుతాయనుకున్నా. కానీ మరిన్ని సవాళ్లు స్వాగతం పలికాయి అంటు చెప్పుకొచ్చి రుమా.

**బయటకి వెళ్లద్దనేవారు...** పెళ్లైన అమ్మాయి ఇంటికే పరిమితమవ్వాలి. ఇదీ రుమా అత్తింట్లో పరిస్థితి! అయినా సర్దుకుపోయి కొన్నేళ్లు గడిపింది. అంతలోనే సంతానం కలగడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కానీ ఆ సంతోషం గంటల్లోనే ఆవిరవుతుందని ఊహించలేదంటోందామె. చిన్నప్పుడే అమ్మను పోగొట్టుకున్నా.. అమ్మనయ్యాక నేను కోల్పోయిన అనుభూతుల్ని నా బిడ్డకు అందించాలనుకున్నా. ఈ సారి నా బిడ్డనాకు దూరమైంది. పలు సమస్యలతో పుట్టిన 48 గంటల్లోనే బిడ్డ చనిపోయింది.

**.సభ్యురాలి నుంచి ప్రెసిడెంట్‌గా!**

తనకొచ్చిన హ్యాండ్ ఎంబ్రాయిడరీ నైపుణ్యాల్ని తన బృందంలోని తోటి మహిళలకు నేర్పించిన రుమా.. మొదట్లో ఈ కళతో హ్యాండ్‌బ్యాగ్‌లు, దుపట్టాలు రూపొందించేది. అనతికాలంలోనే వీరి ప్రతిభ రాష్ట్రవ్యాప్తమైంది. ఫలితంగానే అక్కడి గ్రామీణ వికాస్ ఏవమ్ చేత్నా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ సభ్యురాలిగా చేరే అవకాశం ఆనువరించింది. ఎన్జీవో సహకారంతో మరింతమంది మహిళలకుహ్యాండ్ ఎంబ్రాయిడరీ నేర్పించగలిగాను మా ఉత్పత్తుల సంఖ్యనూంతకంతకూ పెంచుకుంటూ పోయాం. నా నైపుణ్యాలకు తోడు సమాజాభివృద్ధిలో నా చొరను గుర్తించిన ఈ సంస్థ రెండేళ్లలోనే నాకు అధ్యక్షురాలిగా పదివిని అప్పగించింది. ఆపై వివిధ రాష్ట్రాల్లో నిర్వహించే ఎగ్జిబిషన్లలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నాం. ఈ క్రమంలోనే ఢిల్లీలోని రఫీ మార్గ్‌లో జరిగిన ఎగ్జిబిషన్‌లో మాకు తొలిసారి అవకాశం దక్కింది. అవకాశం దక్కినందుకు ఓ వైపు సంతోషంగా ఉన్నా.. ఇంట్లో వాళ్లు అంత దూరం పంపుతారా? లేదా అన్న భయం, ఒంటరిగా వెళ్లగలమా? అక్కడి వాళ్లతో మా ఉత్పత్తుల గురించి చక్కగా వివరించగలుగుతామా? అన్న సందిగ్ధం మరో వైపు! ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఆ ఎగ్జిబిషన్‌లో మా ఉత్తప్తుల్ని ప్రదర్శించాం. ఇక ఆపై వెనుతిరిగి చూసే అవకాశం రాలేదు అంటోంది రుమా.

**వేలాది మంది వెన్నుతడుతూ...** ప్రతి ప్రదర్శనకూ తన ఆదాయాన్ని పెంచుకుంటూ, ప్రతిభను విస్తరించుకుంటూ పోయిన రుమా ఎన్నో అడ్డంకుల్ని ప్రతికూల పరిస్థితుల్ని దాటుకొని.. ఎంతోమంది మహిళల్ని ఈ కళలో ప్రోత్సహిస్తోంది. అలా పది మందితో మొదలైన ఈ ఎంబ్రాయిడరీ ప్రయాణంలో ఇప్పుడు 30 వేల మందికిపైగా మహిళలు భాగమయ్యారు.

ఇక్కడి చాలా గ్రామాల్లో మహిళల్ని బయటికి పంపించరు.



అలాంటి వారికి ఇంట్లో కూర్చొనే హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేసే వెసులుబాటు కల్పిస్తున్నాం. ప్రస్తుతం మా ఎన్జీవో ద్వారా దేశవ్యాప్తంగా 80కి పైగా గ్రామాల్లో.. 30వేల మందికి పైగా మహిళలకు ఈ హస్తకళా నైపుణ్యాల్ని నేర్పించి. వారికి స్వయం ఉపాధి చూపించగలిగాం. ప్రస్తుతం మా వద్ద ఆప్లిక్ ఎంబ్రాయిడరీ, ఎంబ్రాయిడరీ, ప్యాచ్‌వర్క్, మిర్రర్ వర్క్, అజ్రఖ్, కాంతా.. వంటి డిజైనింగ్ నైపుణ్యాలతో దుస్తులు, హ్యాండ్‌బాగ్స్, బెడ్‌షీట్స్/కుషన్ కవర్లు.. వంటివెన్నో రూపొందిస్తున్నాం. ఇక 2016లో రాజస్థాన్ హెరిటేజ్ వీక్‌లో పాల్గొనే అవకాశం వచ్చింది. నేను పాల్గొన్న తొలి ఫ్యాషన్ షో అది. ఇందులో మా ఉత్పత్తులకు వీక్షకులు, డిజైనర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. అంతేకాదు. ఆపై వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన పలు ఫ్యాషన్ షోల నుంచీ పిలుపు అందుకున్నాం. మరోవైపు.. సింగపూర్, శ్రీలంక, థాయ్‌ల్యాండ్, అమెరికా, యుకెల్లోనూ పలు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశాం. అంటున్న రుమా.. భ్రూణ హత్యలు-ఆత్మహత్యల నివారణ, మహిళలపై ఉన్న వివక్ష.. వంటి అంశా ల్లోనూ మహిళల్ని చైతన్యవంతుల్ని చేయడానికి ప్రత్యేక సెమినార్లు నిర్వహిస్తోంది.

**ప్రతిభకు గుర్తింపు....** కష్టాలకు ఎదురొడ్డి తాను ఎదగడమే కాదు. తోటి మహిళల్నీ స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తోన్న రుమా ప్రతిభకు, సేవకు గుర్తింపుగా.. 2018లో 'నారీ శక్తి పురస్కారం' 2019లో డిజైనర్ ఆఫ్ ది ఇయర్.. వంటి అవార్డులు వరించాయి. మరోవైపు అదే ఏడాది కౌన్ బనేగా కరోడ్‌పతిలో భాగంగా కరమ్‌వీర్ అనే ప్రత్యేక ఎపిసోడ్‌లో పాల్గొనేందుకు ఆహ్వానం అందుకున్న రుమా.. ఆ వేదికగా అమితాబ్, సోనాక్షి సిన్హా చేతుల మీదుగా కరమ్‌వీర్ అవార్డునూ అందుకుంది. అంతేకాదు. ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సదస్సుకు హాజరై అక్కడి విద్యార్థుల సమక్షంలో స్ఫూర్తిదాయక ప్రసంగం చేసిందామె. నాకొచ్చిన ఈ గుర్తింపు అవార్డులు నా ఒక్కదాని కృషి ఫలితం కాదు. దీని వెనుక 30 వేల మంది అక్కచెల్లెళ్ల కృషి దాగుంది. ఎప్పటికైనా నేను నమ్మే సిద్ధాంతం ఒకటే. మహిళలే మహిళల్ని ముందుకు నడిపించగలరు అని అంటూ తన నిరాడంబరతను చాటుకుంటోంది రుమా. ❑

# ఫ్రిజ్ శుభ్రతలో ఈ తప్పలొద్దు..

ఫ్రిజ్‌ను శుభ్రంగా ఉంచుకోవటం చాలా ముఖ్యం. లేదంటే అందు లోని పదార్థాలు పాడై బ్యాక్టీరియాకు ఆవాసంగా మారి, అనారోగ్యాలు కలుగుతాయి. అలా కాకూడదంటే ఈ పద్ధతులు పాటించండి.

- ఫ్రిజ్‌ను శుభ్రం చేసేటప్పుడు అందులోని కూరగాయలు, పండ్లు, పదార్థాల పాత్రలన్నింటినీ బయటకు తీశాకే తుడ వండి. లేదంటే పాడైన పదార్థాల తాలూకు బ్యాక్టీరియాని పూర్తిగా తొలగించ లేం. తక్కిన పదార్థాలూ పాడయ్యే ప్రమాదం ఉంది.
- రిఫ్రిజిరేటర్‌ని తుడిచాక కొన్ని గంటల పాటు దాన్ని తెరిచి ఉంచాలి. పూర్తిగా ఆరాకే అందులో వస్తువులు పెట్టాలి. గిన్నెలపై మూతలు పెట్టడం మర్చిపోవద్దు. ఇలా చేయ డం వల్ల పదార్థాల వాసనలు ఒకదాని నుంచి మరొకదానికి వ్యాపించ కుండా ఉంటాయి.



- రెండు చెంచాల చొప్పున బేకింగ్ సోడా, వెనిగర్ లను కప్పు నీళ్లల్లో కలిపి స్ప్రే బాటిల్ లో వేసి లోపల చల్లండి. ఆపై పొడిగా ఉండే మైక్రో ఫైబర్ క్లాత్‌తో తుడిస్తే.. అందులోని తేమను పీల్చుకుంటుంది. ఇలా చేస్తే ఆరడానికి ఎక్కువ సమయం పట్టదు. త్వరగా శుభ్రపడుతుంది.
- ఫ్రిజ్ మూలల్లో ఉన్న మురికిని తొలగించడానికి.. బేకింగ్ సోడాలో కాసిని గోరువెచ్చని నీళ్ల కలిపి పేస్ట్‌లా చేయాలి. ఇందులో పాత బ్రష్‌ని అద్ది రుద్ది తుడిస్తే చాలు. ఇలా చేస్తే దుర్వాసన సమస్య కూడా ఎదురుకాదు. ❑

# బరువు తగ్గించే అపరాజిత టీ



అపరాజిత పూలు.. వీటినే శంఖం పూవ్వులు అంటారు. పీ ఫ్లవర్ టీ అని కూడా అంటారు. దీనిని ఆయుర్వేదంలో విరివిగా వాడుతుంటారు. వీటితో టీ కాచుకుని తాగడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయట. వాటిని మనం ఓసారి చూసేద్దామా..

- ❖ ఇది జీవక్రియను మెరుగుపరచ డంలో సాయపడుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.
- ❖ రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించ డంలో సాయ పడుతుంది. మధుమేహం ఉన్నవారికి, వచ్చే అవకాశం ఉన్న వారికీ ప్రయోజనకరంగా ఉంటుంది.
- ❖ దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ని నిరోధిస్తాయి. ఒత్తిడిని కూడా తగ్గిస్తాయి.
- ❖ వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గిస్తాయి. ఈ టీని తాగడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ❑

# వర్షాకాలంలో ఆస్తమా సమస్యా?

వర్షకాలంలో చాలామందిని వేధించే సమస్య ఆస్తమా. వాతావరణంలో మార్పులతో శ్వాసకోశ వ్యాధులు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉబ్బసం అటాక్ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మారుతున్న సీజన్‌లో ఆస్తమా రోగులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు చెబుతారు. లక్షణాలను సకాలంలో గుర్తిస్తే ఆస్తమాను నివారించుకోవచ్చు.



**ఇలా చేస్తే దగ్గు, జలుబు ఈజీగా తగ్గుతుంది...**

చిటికెడు పసుపును నీళ్లలో వేసి మరిగించి ఆ ఆవిరిని రోజుకి పదిసార్లు పట్టాలి. పాలు, మిరియాలు పొడి పసుపు కలిపి మరిగించి రాత్రి పడుకునే ముందు తాగి, ముక్కు ముఖానికి విక్స్ వేపరబ్ పట్టించి దుప్పటి తలమీద వరకు కప్పుకుని పడుకుంటే ఉదయం లేవగానే ఎంతో రిలీఫ్‌గా ఉంటుంది. ఆకుల రసం తేనెతో కలిపి తీసుకుంటే జలుబూ గొంతు నొప్పి దగ్గు త్వరగా తగ్గుతాయి.

**జలుబు లేకపోయినా పొడి దగ్గు.. ఎందుకు?....**

శరీరంలో నీరు సరిపోక ఒంట్లో వేడి చేసినప్పుడు ఇలా దగ్గు వస్తుంది. ఇలా వచ్చే దగ్గు వెంటనే తగ్గదు. కానీ ఉప్పు నీళ్ల గొంతుదాకా పుక్కిలించడం, మిరియాల కషాయం, లేదా వెచ్చటి తెనె, నిమ్మరసం కలిపిన నీరు లాంటివి కొంత ఉపశమనాన్ని కలిగించవచ్చు. ఇక దాహం వేసినప్పుడల్లా అశ్రద్ధ చేయకుండా శరీరానికి సరిపడా నీళ్లు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**ఉబ్బసం వ్యాధిని అదుపులో పెట్టుకోవడం ఎలా... ?**

కొన్ని రకాల పండ్లు, కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఉబ్బసం వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు. విటమిన్ సి, ఈ, బెటాకెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, మెగ్నీషియం, సెలీనియం, ఒమేగా 2 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే ఆహారాలను తీసుకోవడం ద్వారా ఉబ్బసం వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు. కోడిగుడ్లు, పాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. వీటితో పాటు పాలకూర వంటి ఆకుకూరలను రోజువారి ఆహారంలో చేర్చుకోవాలి. ❑

**చెలి చిట్కా**

గోధుమ పిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగి పాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# చదివే అలవాటు చేయాలంటే..

**స్కూల్ నుంచి రాగానే ఆడుకోవడానికి వెళ్లే పిల్లలు హోంవర్క్ చేయడానికి మాత్రం ఆసక్తి చూపించరు. ఇలాంటి చిన్నారులు.. రోజూ తమంతట తాముగా చదువుకొనేలా చేయాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.**

కొందరు చిన్నారులు ఎవరి సాయం లేకుండా హోంవర్క్ పూర్తి చేస్తారు. మరికొందరు మాత్రం పుస్తకాలు తెరవడానికే ఇష్టపడరు. ఇంకొందరు తల్లిదండ్రుల బలవంతంతో మొక్కుబడిగా ఆ పని చేస్తారు. అయితే, పిల్లలు హోంవర్క్, చేస్తూ వల్లించే విధానం, పాఠ్యాంశాలు చదవడమనేది పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా చేస్తుంది. వారి మేధో అభివృద్ధికి కావలసిన నైపుణ్యాలను అందిస్తుంది. రోజూ చదవడమనే అలవాటు పిల్లల్లో ఏకాగ్రతను పెంచుతుంది. మెదడు చురుగ్గా ఆలోచించేలా. కొత్త విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాసనూ, భాషా సామర్థ్యాలను పెంచుతుంది.

**ఆ వాతావరణం...** పిల్లలు చదువుకోవడనికి తగిన వాతావరణాన్ని ఇంట్లో కల్పించాలి. హోంవర్క్ చేసుకునేందుకు వీలుగా గదిలో ఓ మూల వారికోసం ఓ టేబుల్, బుక్ ర్యాక్ ఏర్పాటు చేయండి. ఇందులో వారికిష్టమైన బొమ్మలు, స్టోరీ బుక్స్‌తో పాటు పాఠ్య పుస్తకాలనూ ఉంచండి. అలాగే ఆట, చదువు అంటూ ప్రతిదానికీ కొంత సమయాన్ని కేటాయించుకోవడం నేర్పాలి. ఇష్టమైన కథ చదివాక హోంవర్క్ పూర్తి చేయించండి. లేదా పాఠ్యాంశాలు చదివిన తర్వాత స్నేహితులతో కలిసి కథలు చెప్పుకొందామని ఒప్పించండి. ఇవన్నీ వారిలో చదువుపై ఆసక్తిని పెంచేవే.



**నిర్ణీత సమయంలో.** అలాగే పిల్లలకు రోజూ నిర్ణీత సమయంలో చదువుకొనే అలవాటు చేయాలి. వారితో కలిసి పెద్దవాళ్లు ఉంటూ, పాఠాలను విడమర్చి పెద్దగా పైకి చదువుతూ చెబుతుంటే పిల్లలకు ఆసక్తి పెరుగుతుంది. సైన్స్, లెక్కలను దైనందిన జీవితంలో ఎదురయ్యేవాటికి ఉదాహరణలు జత చేసి చెబితే వారికి ఆ సబ్జెక్ట్‌పై మరింత శ్రద్ధ పెరుగుతుంది. చదివిన ప్రతి విషయం వారి మెదడుకు హత్తుకుపోతుంది. అలా జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఆసక్తి కనబరచని సబ్జెక్టులేంటో తెలుసుకొని వాటిని సరళంగా మార్చి చదువుకోవడమెలాగో నేర్పితే చాలు. రోజూ చదవడమనే అలవాటు వారికి క్రమశిక్షణగా మారుతుంది. ❑

# కృష్ణుడు మోక్ష ప్రదాత



**పరబ్రహ్మ, పరమేశ్వర, శ్రీమహా** విష్ణువుల పూర్ణావతారం శ్రీకృష్ణుడు. ఆయన పరమయోగీశ్వ రుడు. అంతర్యామి. అందుకే గోపికలు పనులన్నీ వదిలి కృష్ణుని ఆశ్రయించడం, కృష్ణుడి రూపమాధుర్యంతో పాటు వేణు గానామృతాన్ని భగవద్గీతలో చూస్తాం. 'శోకగ్రస్తులైన కలియుగ ప్రజలు పరబ్రహ్మ దగ్గరకు వెళ్లే శక్తి లేదు. కరుణామయుడైన భగవంతుడే దివి నుంచి భువికి దిగివచ్చి యమునాతీర బృందావనంలో మురళీగానంతో పిలుస్తున్నాడు. ఆ వేణుగోపాలుడే పరబ్రహ్మ స్వరూపం అని భాగవతం పేర్కొంది. శాంతి, దాస్య, సఖ్య, వాత్సల్యం, మాధుర్య రసాల మేలు కలయిక అయిన భాగవత కథలు విన్నవారికి మేలు కలుగు తుంది. విశుద్ధ ప్రేమను కృష్ణుడికి సమర్పిస్తే దుఃఖాలు తొలగి ఆనందప్రాప్తి, సంతృప్తీ కలుగుతాయి. కృష్ణుడు మోక్షప్రదాత. పసికందుగా ఉన్న తనకు విషపూరిత చనుబాలనిచ్చి తనను చంపబోయిన పూతనకు కూడా మోక్షం ప్రసాదించాడు. కృష్ణుడి చేతిలో హతులైన శిశుపాల, బకాసుర, ధేనుకాసుర తృణావర్త, శకటాసుర తదితరులందరూ మోక్షం పొందారు. భీష్మాచార్యుడు తాను చనిపోవాలనుకున్న రోజున విష్ణు సహస్ర నామావళి పారాయణ చేసి మోక్షం పొందాడు. కృష్ణుడి స్నేహారాధన కారణంగా రుక్మిణి, అర్జునుడు, విదురుడు, అక్రూరుడు కుచేలుడు, ఉద్ధవుడు తదితరులతో పాటు గోపగోపికలు, నందుడు, యశోదలు మోక్షం పొంది జీవన్ముక్తులయ్యారు. ఆయన సర్వాంతర్యామి. అన్నింటా వ్యాపించి ఉన్నాడు. అన్నీ ఆయనలో ఇమిడి ఉన్నాయి. రాధావల్లభుడు శాంతికాముకుడు. ధర్మంవైపే మొగ్గు చూపాడు. కానీ ధర్మ రక్షణార్థం యుద్ధానికి మెనుకాడలేదు. కృష్ణుడి మాటలు చేతలు సార్వ కాలికాలు, సార్వదేశికాలు. వాటిలో ప్రపంచ కల్యాణమార్గం నిర్దేశితమైంది. శ్రీకృష్ణుణ్ణి అనుసరించేవారు సుఖశాంతుల తో జీవిస్తారనడంలో అతిశయం లేదు. తనను ఆశ్రయించిన వారికి ఆనందాన్ని ప్రసాదిస్తాడు కృష్ణపరమాత్ముడు. ❑



ఆధ్యాత్మికం

# కోహ్లీ, రాహుల్ సెంచరీలు

### పాక్‌కు భారీ టార్గెట్‌పెట్టిన టాపార్డర్

**కొలంబో:** ఆసియాకప్ 2023లో సూపర్‌ఫోర్‌మ్యాచ్ రెండోరోజు ఆసక్తికరంగా సాగింది. పాకిస్థాన్ బౌలర్లకు భారత్ బ్యాటర్లుచుక్కలుచూపించారు. విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్‌సెంచరీలతో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌కు 357 పరుగుల భారీ లక్ష్యంనిర్దేశించారు. దాయాది బౌలర్లు తేలిపోగా భారత టాపార్డర్ చెలరేగిపోయింది. టాప్‌ఫోర్ భారత బ్యాటర్లు 50కిపైగా పరుగులుచేయడం విశేషం. కమ్‌బ్యాక్‌లో కెఎల్‌రాహుల్ చెలరేగిపోయాడు. పాక్‌బౌలర్లను చీల్చి చెండాడాడు. మరో ఎండ్‌లో విరాట్‌కోహ్లీకూడా ఏమాత్రతం తగ్గలేదు. ఇద్దరూసెంచరీలుచేసి భారత అభిమానులకు అంతులేని మజా అందించారు. ఓపెనర్లు రోహిత్ గిల్ కూడా అర్ధసెంచరీలతో రాణించారు. సూపర్‌ఫోర్ స్టేజ్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా భారీ స్కోరుసాధించింద.ి నిర్ణీత 50 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 356 పరుగులుచేసింది. పాకిస్థాన్ బౌలర్లందరూ ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నారు. షాదాబ్, షాహీన్‌ఆఫ్రిదీ చెరోవికెట్‌తీసారు. మరోవైపు భారత్‌లో టాప్ ఫోర్ బ్యాటర్లు 50కిపైగా పరుగులుచేసారు. కోహ్లీ 122 పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లు, మూడు సిక్స్‌లు కూడా రాబట్టాడు. కెఎల్‌రాహుల్ 11 పరుగులుచేసాడు. 12 ఫోర్లు, రెండు సిక్స్‌లు ఆతని ఖాతాలోపడ్డాయి. శుభ్‌మన్‌గిల్ 58, రోహిత్‌శర్మ 56 పరుగులుచేసారు. రెండోరోజు 24.1 ఓవర్లలో 147/2 ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ మ్యాచ్‌లో రాహుల్, కోహ్లీలు దూకుడు పెంచారు. కోహ్లీ వన్డేక్రికెట్‌లో వేగంగా 13 వేల పరుగులుచేసిన ఆటగాడిగా నిలిచాడు. వెంటనే వన్డేల్లో తన 47వ సెంచరీకూడాచేసాడు. రిజర్వుడేరోజున కూడా వర్షం రావడంతో మ్యాచ్‌పై అనుమానాలు వచ్చాయి. గ్రౌండ్ సిబ్బంది సిద్ధంచేసిన తర్వాత సాయంత్రం 4.40 గంటలకు ఎలాంటి ఓవర్ల కోతలేకుండానే ప్రారంభించారు.




# రన్‌మెషీన్ కోహ్లీ రికార్డుల మోత!

### అంతర్జాతీయంగా 77 సెంచరీలు, వన్డేల్లో 47సెంచరీలు..

**కొలంబో:** అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్‌కోహ్లీప్రస్తానం అందరు క్రికెటర్లలాగే ఒడిదొడుకులమధ్య సాగింది. కెరీర్ ఆరంభంలో సాధారణ ఆటగాడిగా కనిపించిన కోహ్లీ తన ఫిట్‌నెస్ స్థాయిని పెంచుకుని అద్భుతాలుచేస్తున్నాడు. మూడేళ్లపాటు సెంచరీ ఊసే లేకుండా అనర్హులతో కూడా మాటలు పడ్డాడు. కెప్టెన్సీ కోల్పోవడం, అనవసర వివాదాలు తలెత్తాయి. కోహ్లీ ధైర్యంగా ముందుకుసాగాడు. మూడేళ్లపాటు వెంటాడిన బ్యాడ్‌టైమ్‌కు బ్యాట్‌తోనే సమాధానం చెప్పాడు. 2022 ఆసియాకప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీతోకోహ్లీ తిరిగి తన ఫామ్ చూపించాడు. అంతర్జాతీయ టి20ల్లో మొదటి శతకం ఇక్కడినుంచి వెనుదిరిగి చూడలేదు. వరుస సెంచరీలతో మోతమోగించాడుఏ. ఆఫ్ఘనిస్థాన్‌తోసెంచరీ తర్వాత అదే ఏడాది బంగ్లాదేశ్‌పై వన్డేలోసెంచరీ, స్వదేశంలో శ్రీలంకపై వన్డేల్లో రెండు సెంచరీలు, తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆసీస్‌పై టెస్ట్ శతకం, విండీస్‌పర్యటనలో మరో టెస్ట్ శతకం ఇపుడు తాజాగా పాక్‌పై ఆసియాకప్‌లో రికార్డుశతకం సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 77వ శతకం సాధించాడు. అత్యంత వేగంగా 13వేల పరుగులు పూర్తిచేసాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 47 సెంచరీలుచేసిన క్రికెటర్‌గాను, కొలంబోలో వరుసగా నాలురగోసెంచరీచేసిన క్రికెటర్‌గా రికార్డులు మోతమోగించాడు.




## ఫిఫా చీఫ్‌కు ముద్దు తెచ్చిన గండం

### చీఫ్ పదవికి రాజీనామా

**మాడ్రిడ్:** స్పెయిన్ ఫుట్‌బాల్‌ఫెడరేషన్ చీఫ్ చూపించిన అత్యుత్సాహం ఆయన పదవికి ఎసరుపెట్టింది. తనదేశం ఫిఫా మహిళల ప్రపంచకప్ టైటిల్ తొలిసారి గెలిచిందన్న ఉత్సాహంలో మహిళాక్రీడాకారిణిని ముద్దాడి చివరకు రాజీనామాచేయాల్సి వచ్చింది. ఆగస్టునెలలో సిడ్నీలో జరిగిన ఫైనల్‌లో 1-0తో ఇంగ్లండ్‌ను ఓడించి స్పెయిన్ ఫిఫా మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను తొలిసారి అందుకుంది. జట్టుసభ్యులకు మెడల్స్ అందిస్తూ స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య చీఫ్ లూయిస్ రుబియాలెస్ క్రీడాకారిణులతో అనుచితంగా ప్రవర్తించారు. స్టార్ ప్లేయర్ అయిన జెన్నిఫర్ హెర్మోసోను ముద్దాడాడు. ఇతర క్రీడాకారిణుల చెంపలు కూడా ముద్దుపెట్టుకున్నాడు. ఈ చిత్రాలు వైరల్ కావడంతో ప్రపంచ వ్యాప్తంగా తీవ్రనిరసన ఎదురయింది. ఈ ముద్దు వివాదంతో చీఫ్‌పై ఫిఫా సస్పెన్షన్ వేటువేసింది. దీనితో రుబియాలెస్ తన రాజీనామానుప్రకటించారు. ఫిఫా విధించిన సస్పెన్షన్‌కేసు, నాపై నమోదయిన కేసులు కారణంగా ఈ పదవిలోకి తాను తిరిగి రాలేనని స్పష్టం అవుతోంది అంటూ తన రాజీనామాలేఖలో వెల్లడించారు. ఆయన 2018లో సమాఖ్య చీఫ్‌గా బాధ్యతలుచేపట్టారు. ఈ పదవితోపాటు యూనియన్ ఆఫ్ యూరోపియన్‌ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్ష బాధ్యతలనుంచి కూడా రుబియాలెస్ తప్పుకున్నాడు.

## చెత్తషాట్ వల్లనే రోహిత్ ఔట్



### మాజీ లెజెండ్ గౌతమ్ గంభీర్

**కొలంబో:** పాకిస్థాన్‌తోజరుగుతున్న ఆసియాకప్ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ అద్భుతంగా ఆడేందుకు ప్రయత్నించినా పాక్‌వైస్ కెప్టెన్ షాదాబ్ ఖాన్ బౌలింగ్‌లో ర్యాలీ తీసినా తర్వాత ఆతడి బౌలింగ్‌లోనేషాట్‌ను మిస్‌జడ్జిచేసి పెవిలియన్‌చేరాడు. టీమిండియా మాజీ లెజెండ్ గౌతం గంభీర్ ఆటతీరుపై అసంతృప్తి వ్యక్తంచేసాడు. ఇలా సరిగా జడ్జిచేయని షాట్ ఆడి ఎలా ఔట్ అవుతావ్ అంటూ చురకలువేసాడు. రోహిత్ ఈమ్యాచ్‌లో 49 బంతుల్లో 56 పరుగులుచేసి ఆకట్టుకున్నాడు. ఆతనితోపాటు గిల్‌కూడా అర్ధసెంచరీచేయడంతో వర్షం వల్ల ఆట ఆగేసమయానికి భారత జట్టు 24.1 ఓవర్లలో 147/2 స్కోరుచేసింది. గంభీర్ మాట్లాడుతూ రోహిత్ ఇలా ఔట్ అయినందుకు చాలా చికాకు పడుతూ ఉంటాడు. ఆతడు ఔట్ అయింది ఇక పరమచెత్తషాట్ ఆడి. ఆటౌమ్‌లో పాక్ చాలా వెనుకబడి ఉంది. అలాంటిసమయంలో అలా చెత్తషాఇట్ ఆడటం తన తప్పు అని రోహిత్‌కు కూడా తెలుసు. ఇలా ఔట్ అవడం వల్ల పాకిస్తాన్ మళ్లీ గేమ్‌లోకి దూసుకొచ్చిందని గంభీర్ వ్యాఖ్యానించాడు. భారత్ సులువుగా 370-375 పరుగులుచేసేలా కనిపించింది. ఆ సమయంలో రోహిత్ చెత్తషాట్ ఆడి ఔట్ అయ్యాడు.

## తండ్రి అయిన బుమ్రాకు ఆఫ్రిదీ గిఫ్ట్!

**కొలంబో:** టీమిండియా స్టర్ జస్‌ప్రీత్‌బుమ్రా ఇటీవల తండ్రి అయిన సంగతి తెలిసిందే. ఈ సమాచారం అందుకున్న పాకిస్థాన్‌స్టార్‌పేసర్ షాహీన్ ఆఫ్రిది ఆతడికి కంగ్రాట్స్ చెపుతూ ఒక గిఫ్ట్‌ఇచ్చాడు. బుమ్రాతో ఆప్యాయంగా మాట్లాడుతూ మీకు చాలా శుభాకాంక్షలు, దేవుడు మిమ్మల్ని ఎప్పుడూ సంతోషంగా క్షేమంగా చూడాల.ి నయా బుమ్రానున తయారుచెయ్ గుడ్‌లక్ అంటూ విషెస్ చెప్పాడు. బదులుగా బుమ్రా ఆఫ్రిదీకి థ్యాంక్స్ చెప్పాడు. ఇందుకు సంబంధించిన విడియోను పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. ఈవీడియో ఇపుడు వైరల్ అవుతోంది. బుమ్రా భార్య సంజన గణేశన్ ఈనెల 4న మగబిడ్డకు జన్మనిచ్చింది. తమ పిల్లాడికి అంగద్ జస్‌ప్రీత్‌బుమ్రా అని బుమ్రా పేరుపెట్టాడు. సోషల్‌మీడియాలోసైతం ఈ వివరాలు వెల్లడించాడు. 2021 మార్చి 15న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ప్రసవం సమయంలో తనభార్య దగ్గర ఉండేందుకు బుమ్రా పాక్‌తో లీగ్‌దశ మ్యాచ్ అనంతరం ఇండియాకు తిరిగివచ్చేసాడు. ఆతర్వాత సూపర్‌ఫోర్ మ్యాచ్‌లకు జట్టులో చేరాడు.

## యుఎస్ ఓపెన్ విజేత జకోవిచ్!


**న్యూయార్క్:** సెర్బియా టెన్నిస్‌స్టార్ నోవాక్ జకోవిచ్ రికార్డు సాధించాడు. పురుషులసింగిల్స్‌లో అత్యధిక టైటిల్స్ గెలిచిన స్టార్ మరోరికార్డుబ్రేక్‌చేసాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్స్ నెగ్గిన క్రీడాకారిణిగా ఉన్న మార్గరెట్‌కోర్టు(24)రికార్డును సమంచేసి కొత్త రికార్డు సాధించాడు. యుఎస్ ఓపెన్ 2023లో టైటిల్ విజేతగా నిలిచాడు. న్యూయార్క్‌లోని ఆర్థర్ ఆషే స్టేడియంలోజరిగిన యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో రష్యా ఆటగాడు మెద్వెదేవ్‌ను చిత్తుచేసాడు. 2021లో ఇదే టోర్నమెంట్‌లో జకోను ఓడించి చరిత్ర సృష్టించాడు మెద్వెదేవ్. ఈసారి కూడా వీరిద్దరే ఫైనల్ చేరడంతో పోరు హోరాహోరీ ఉంటుందని భావించారు. కానీ ఈసారి మాత్రం జకోవిచ్ ధాటికి మెద్వెదేవ్ తేలిపోయాడు. వరుస సెట్లలో 6-3, 7-6, 6-3 తేడాతో మూడోసీడ్ డానియెల్ మెద్వదేవ్‌ను ఓడించాడు. ఈపోరులో రెండో సెట్‌లో మెద్వెదేవ్‌నుంచి జకోవిచ్‌కు ప్రతిఘటన వచ్చింది. తొలిసెట్‌ను 3-6తో ఓడిన మెద్వెదేవ్ రెండోసెట్‌లోఅనూహ్యంగా రాణించాడు. దీనితోస్కోరు ఓ దశలో 6-6తో సమం అయింది. ఈసమయంలో తన అనుభవం వినియోగించిన జకోవిచ్ పుంజుకుని 7-6తో సెట్‌ను గెలిచాడు. మూడో సెట్‌లోనూ తొలిసెట్‌వలే ఆధిక్యం చూపించాడు. దీనితో 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సొంతంచేసుకున్నాడు. జకోకి ఇది నాలుగో యుఎస్ ఓపెన్‌టైటిల్‌కావడం గమనార్హం. యుఎస్ ఓపెన్ 2023 టైటిల్ గెలవడం ద్వారా జకోవిచ్‌కు రూ.25కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. మొత్తంగా 3.17 గంటలపాటు మ్యాచ్‌సాగింది. ఈ ఏడాది జకోవిచ్‌కు ఇది మూడోగ్రాండ్ స్లామ్. ఆస్ట్రేలియా, ఫ్రెంచ్‌ఓపెన్,యుఎస్ ఓపెన్ నెగ్గిన జకో వింబుల్డన్‌లో మాత్రం అల్కరాజ్ చేతిలో ఓటమి పాలయ్యాడు. ఈ టోర్నీకి ముందు టెన్నిస్‌లో అత్యధికగ్రాండ్ స్లామ్స్ గెలిచిన ప్లేయర్ల జాబితాలో నొవాక్ జకోవిచ్ 23 టైటిళ్లతో అమెరికా




దిగ్గజం సెరెనా విలియమ్స్‌తో సమానంగా ఉన్నాడు. యుఎస్ టైటిల్ నెగ్గడంతో ఇపుడు సెరెనాను అధిగమించాడు. ప్రస్తుతం మార్గరెట్‌కోర్టుపేరిట ఉన్న 24 టైటిళ్ల రికార్డును సమంచేసాడు. మరో టైటిల్ నెగ్గితే జకో టెన్నిస్‌లో 25 టైటిళ్లతో ఈ రికార్డుసాధించిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటివరకూ జకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్ పది, ఫ్రెంచ్‌ఓపెన్ మూడు, వింబుల్డన్ ఏడు,యుఎస్ ఓపెన్ నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించాడు.

## నిఫ్టీ @ 20,000

**ముంబై, సెప్టెంబరు 11:** జి20 సూపర్ సక్సెస్ కావడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. ప్రధాని మోడీ సమక్షంలో జరిగిన కొన్ని కీలక నిర్ణయాలు, ప్రకటనలతో అనేకరంగాలకు చెందిన షేర్లు రాకెట్ వేగంతో దూసుకెళ్లాయి. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచి నిఫ్టీ కొత్త జీవితకాల గరిష్టాలకు చేరుకుంది. అందరూ ఊహించినట్లుగానే 20వేల పాయింట్ల మార్కును నిఫ్టీ సునాయాసంగా అధిగమించింది. ఇంట్రాడేలో అత్యధికంగా 20,008.10 పాయింట్ల మార్క్‌కు చేరి యేడాది గరిష్టాన్ని నమోదు చేసింది. క్రూడాయిల్ ధరల పెరుగుదల, డాలర్ ఇండెక్స్ పెరుగుదల, యుఎస్ పది సంవత్సరాల బాండ్లపై రాబడుల పెరుగుదల, ఎఫ్ఐఐల నిరంతర విక్రయాలు ఉన్నప్పటికీ, నిఫ్టీ రికార్డుస్థాయిలకు చేరుకుంది. మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 528 పాయింట్ల లాభంతో 67,127 పాయింట్లకి చేరుకోగా, మరో కీలక సూచి నిఫ్టీ 180 పాయింట్ల మేర లాభంతో ట్రేడింగ్ ముగించింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 477 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 469 పాయింట్ల లాభంతో 19,996 పాయింట్ల వద్ద సోమవారం ముగించింది. అదానీ గ్రూప్ కంపెనీలు భారీగా లాభపడడంతో పాటు రైల్వే స్టాక్స్, బయో ఫ్యూయల్ కంపెనీల షేర్లు ర్యాలీకి దోహదపడ్డాయి. ఎన్ఎస్ఇలో అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, యాక్సిస్‌బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, పవర్ గ్రిడ్ కార్పోరేషన్, మారుతి సుజుకి, యుపిఎల్, హిండాల్కో, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హీరోమోటోకార్ప్, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్, టాటా స్టీల్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా కన్జూమర్, ఎన్‌టిపిసి, టిసిఎస్ కంపెనీలు లాభాలతో ముగించాయి. కోల్‌ఇండియా, బజాజ్ ఫైనాన్స్ ఒఎన్‌జిసి, ఎల్‌అండ్‌టి వంటి కంపెనీలు నష్టాల్లో ముగిసాయి.



## ఉద్యోగులకు కృత్రిమమేధ గండం!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో ఉపాధి రంగంపై పెద్ద ప్రభావమే పడనుంది. ఏఐ టూల్స్ ఎంత ముఖ్యమో క్రమంగా తెలిసివస్తోంది. రోజువారీ జీవితంలో ఏఐ వినియోగం భవిష్యత్తులో మరింతగా పెరగనుంది. చాట్‌జిపిటి టూల్ ఎంత సంచలనాలు సృష్టిస్తుందో చూస్తూనే ఉన్నాం. మరి ఏఐ మానవుల ఉద్యోగాలను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తుందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉద్యోగ మార్కెట్‌పై ఏఐ ప్రభావం చూపిస్తుందంటూ ఇప్పటికే ఎంతో మంది తమ అభిప్రాయాలను వెల్లడించారు. కానీ ఉద్యోగులు తమ బాధ్యతలను మెరుగ్గా నిర్వహించడంలో ఏఐ సహాయకారిగా ఉంటుందని కొందరు నిపుణులు పేర్కొన్నారు. మానవుల ఉద్యోగాలను ఏఐ పూర్తి స్థాయిలో భర్తీ చేయలేదన్న అభిప్రాయం వ్యక్తమైంది. దీనిపై క్రెడ్ సిఇఒ కునాల్ షా తన అభిప్రాయాన్ని మీడియాతో పంచుకున్నారు. ఏఐ వల్ల 90శాతం ఉద్యోగాలకు ముప్పు ఉన్నట్లు షా పేర్కొన్నారు. 'ఏఐ వల్ల రిస్క్ ఉన్నప్పటికైతే మనం అర్థం చేసుకోలేకపోతున్నాం. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారిలో 90శాతం మందికి పదేళ్ల తర్వాత ఆ ఉద్యోగాలు ఉండకపోవచ్చు' అని కునాల్ షా వివరించారు. ఏఐ నైపుణ్యాలను నేర్చుకుని, ఏఐని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకున్న వారికి ఉద్యోగాలు ఎక్కడికీ పోవన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. నైపుణ్యాలు పెంచుకోవడమే అసలైన సవాలు అని, ప్రత్యేకమైన ఆసక్తి ఉంటే తప్ప ప్రతి ఒక్కరి ఉద్యోగానికి ముప్పు ఉన్నట్టేనని షా పేర్కొన్నారు. చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఏఐ సిఇఒ శామ్ అల్ట్ మ్యాన్ కూడా లోగడ ఏఐ గురించి మాట్లాడుతూ, మానవాళికి ఇది మంచి చేస్తుందని, వారికి ఇది అనుబంధంగా ఉంటుందన్నారు. అంతేకానీ వారి ఉద్యోగాలను ఇది భర్తీ చేయలేదన్నారు.



## వాణిజ్యం

### నత్తనడకన ట్రాక్టర్ సేల్స్!

**ముంబై, సెప్టెంబరు 11:** దేశీయంగా ట్రాక్టర్ అమ్మకాలు ఈ యేడాదిలోనే అత్యల్పంగా నమోదయ్యాయి. నెలవారీగా కూడా క్షీణించాయి. అయితే గతేడాదితో పోలిస్తే విక్రయాలు స్వల్పంగా పెరిగాయి. ఎగుమతులు మెరుగుపడగా, మొత్తం ట్రాక్టర్ల తయారీ 11 నెలల గరిష్టానికి చేరుకుంది. తాజా ట్రాక్టర్ అండ్ మెకనైజేషన్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం, గత నెలలో మొత్తం 53,259 యూనిట్ల అమ్మకాలు జరగ్గా, 2022 ఆగస్టులో 52,691 ట్రాక్టర్ల అమ్మకాలు నమోదయ్యాయి. ముఖ్యంగా దేశంలో రుతుపవనాల ప్రభావంతోనే ట్రాక్టర్ అమ్మకాల డిమాండ్‌పై ప్రభావం ఉందని అసోయేషన్ తెలిపింది. నెలవారీగా చూస్తే 2023 జులైలో 58,582 యూనిట్ల ట్రాక్టర్ల అమ్మకాలతో పోలిస్తే 9శాతం తగ్గాయి. దిగ్గజ మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాల్లో 3శాతం వృద్ధిని, ఎస్కార్ట్స్ కుబోటా అమ్మకాలు 2శాతం పడిపోయాయి.



### బార్క్లేస్‌లో ఉద్యోగాల కోత..

**వాషింగ్టన్, సెప్టెంబరు 11:** కొంతమేర భారత్‌లో పరిస్థితిఅదుపులో ఉన్నప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటోంది. ఇటీవల అమెరికాకు చెందిన పలు బ్యాంకులు సంక్షోభంలోకి కూరుకుపోయాయి. తాజాగా బ్రిటీష్ బ్యాంకింగ్ దిగ్గజం ఖర్చులు తగ్గించుకునే పనిలో పడింది. అంతర్జాతీయంగా అలుముకున్న ఆర్థిక అనిశ్చితి కారణంగా పలు దిగ్గజ సంస్థలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు సిబ్బందిని తొలగించరేందుకు వెనకాడడం లేదు. ప్రముఖ బ్రిటీష్ బ్యాంకింగ్, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ బార్క్లేస్ ప్రస్తుతం ఉద్యోగాల కోతకు దిగింది. ఒక నివేదిక ప్రకారం 100 మంది ఉద్యోగులను తొలగించేందుకు బార్క్లేస్ రెడీఅయింది. ట్రేడింగ్ విభాగంలో క్లయింట్ ఫేసింగ్ సిబ్బందితో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొందరు డీల్ మేకర్లను తగ్గించుకోవాలనిభావిస్తోంది. బ్యాంకు తన వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 5శాతం అంటే 400 మందికి ఉద్వాసనపలకాలని యోచిస్తోంది. 'క్లయింట్స్ అవసరాల నిర్వహణ సామర్థ్యాన్ని నిర్ధారించుకోవడానికి మా కార్యకలాపాలను క్రమంగా సమీక్షిస్తాము. వదంతులను నమ్మొద్దు' అని బార్క్లేస్ ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ తన రెండవం రౌండ్ లేఆఫ్స్‌లో భాగంగా దాదాపు 3వేల మంది ఉద్యోగులను తొలగించింది.

## ఇకపై కారులోంచే ఫ్యూయల్ చెల్లింపులు

**ముంబై, సెప్టెంబరు 11:** డిజిటల్ చెల్లింపుల పుణ్యమా అని నిత్య జీవితంలో మనం జరిపే కొనుగోళ్ల విషయంలో చాలా మార్పులొచ్చాయి. ఒకప్పుడే చేతిలో డబ్బులు లేకపోతే ఏ పనీ జరగని పరిస్థితి. ఇప్పుడు జస్ట్ కార్డుంటే చాలా స్వైప్/ట్యాప్ చేసి పేమెంట్ చేసేయొచ్చు. ఒకవేళ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే ఆ కార్డు అవసరమూ లేదు. ఈ రెండూ లేకపోయినా మీ కారు నుంచే పెట్రోల్ బంకుల్లో ఇకపై చెల్లింపులు చేయొచ్చు. ఫాస్టాగ్ రీఛార్జి కూడా చేసుకోవచ్చు. అమెజాన్, మాస్టర్ కార్డు మద్దతు ఉన్న టోన్‌ట్యాగ్ అనే సంస్థ తాజాగా 'పే బై కార్' అనే కొత్త డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ఆవిష్కరించింది. యుపిఐ సపోర్ట్‌తో ఇది పనిచేస్తుంది. అంటే స్మార్ట్‌ఫోన్ గానీ, కార్డుగానీ అవసరం లేకుండా కేవలం కారు ఇన్ఫోటైన్‌మెంట్ నుంచే చెల్లింపులు చేయొచ్చు. ఇటీవల ఎంజీ హెక్టార్, భారత్ పెట్రోలియంతో కలిసి ఈ చెల్లింపుల వ్యవస్థను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. పెట్రోల్ బంక్‌కు వెళ్లినప్పుడు మీ కారులోని ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఫ్యూయల్ డిస్‌పెన్సర్ నంబర్‌ను డిస్‌ప్లే చేస్తుంది. పెట్రోల్ బంక్‌కు రాగానే మీకు అనౌన్స్‌మెంట్ వినిపిస్తుంది. అటు పెట్రోల్ బంక్ సిబ్బందినీ అలర్ట్ చేస్తుంది. ఆ తర్వాత ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ద్వారా మీకు ఎంత ఫ్యూయల్ కావాలో ఎంటర్ చేస్తే సరిపోతుంది. ఈ సదుపాయంతో 'ఫాస్టాగ్' రీఛార్జి కూడా చేసుకోవచ్చు. చెల్లింపుల అనంతరం మీ అకౌంట్‌లో బ్యాలెన్స్ ఎంతుందో ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. ఇటీవల గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఎన్‌పిసిఐతో కలిసి యుపిఐలో కన్వర్జేషనల్ పేమెంట్‌ల సిస్టమ్‌ను టోన్ ట్యాగ్ ఆవిష్కరించింది.



## రత్నవీర్, రిషభ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లకు లాభాలు!

**ముంబై, సెప్టెంబరు 11:** రత్నవీర్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ లిమిటెడ్ షేర్లు సోమవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.98తో పోలిస్తే 31శాతం లాభంతో షేర్లు ట్రేడింగ్‌ను ఆరంభించాయి. బిఎస్ఇలో 30.61 శాతం ప్రీమియంతో రూ.128 వద్ద, ఎన్ఎస్ఇలో 25.71 శాతం లాభంతో రూ.1213.20 వద్ద నమోదయ్యాయి. గత వారం ముగిసిన ఈ ఐపిఒలో 93.96 రెట్ల షేర్లకు ఆర్డర్ లభించింది. 1.38 కోట్ల తాజా షేర్లను, 30.40 లక్షల షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద విక్రయానికి అందుబాటులో ఉంచారు. ఎనర్జీ ఎఫిషియెన్సీ సొల్యూషన్స్ కంపెనీ రిషబ్ ఇన్‌స్ట్రుమెంట్స్ షేర్లు కూడా సోమవారమే స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. రూ.441 ఇష్యూ ధరతో పోలిస్తే 4శాతం లాభంతో ట్రేడింగ్ ప్రారంభించాయి. బిఎస్ఇలో 4.30 శాతం లాభంతో రూ.460 వద్ద, ఎన్ఎస్ఇలో 6.49 శాతం ప్రీమియంతో 469.65 రూపాయల వద్ద ట్రేడింగ్ ప్రారంభించాయి. ఐపిఒలో 31.65 రెట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్ లభించింది. రూ.95 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 94.3 లక్షల కొత్త షేర్లను ఐపిఒలో ఉంచారు.




## 5% పెరిగిన ఉక్కు ఉత్పత్తి!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఈ యేడాది జనవరి-జూన్ మధ్యకాలంలో దేశీయంగా ఉక్కు ఉత్పత్తి మెరుగ్గా నమోదైంది. వినియోగ సామర్థ్యం పెరగడం, కీలకమైన దేశీయ స్టీల్ కంపెనీలు సామర్థ్యాన్ని పెంచడం వంటి పరిణామాలతో దేశీయంగా ఉత్పత్తి ఊపందుకుంది. స్టీల్‌మింట్ ప్రకారం, సమీక్షించిన కాలంతో 6.61 కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి జరిగింది. ఇది గతేడాది కంటే 5శాతం ఎక్కువ. 2022 ప్రథమార్థంలో 6.3 కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి నమోదైంది. ప్రస్తుత సానుకూల పరిణామాల మధ్య ఈ యేడాది ద్వితీయార్థంలోనూ ఈ ధోరణి కొనసాగే అవకాశం ఉంది. దేశీయంగా వినియోగం కూడా గతేడాది కంటే 11 శాతం పెరిగింది. 2022లో దేశీయ అవసరాలకు 5.3 కోట్ల టన్నుల ఉక్కు వినియోగం జరగ్గా, 2023 మొదటి అర్ధ భాగంలో 5.8 కోట్ల టన్నుల ఉక్కు వినియోగం జరిగింది. సమీక్షించిన కాలంలో ఉక్కు ఎగుమతులు మాత్రం 30శాతం తిన్నాయి. చైనా ఎగుమతులు భారీగా పెంచడమే దీనికి కారణం. 2022 ప్రథమార్థంలో 67 లక్షల టన్నుల ఉక్కును ఎగుమతి చేయగా, ఈ యేడాది అదే సమయంలో 47.4 లక్షల టన్నుల ఉక్కు ఎగుమతులు నమోదయ్యాయి. చైనా నుంచి చౌకగా ఉక్కు లభించడం, సాంప్రదాయ దిగుమతి మార్కెట్లో డిమాండ్ నెమ్మదించడం వల్లనే మన దేశం నుంచి ఉక్కు ఎగుమతులు తగ్గాయని స్టీల్ మింట్ పేర్కొంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.